

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA Regd. H/VJ No. 49 విజయవాడ — సోమవారం — 3-2-86 — సంపుటం : 72 — సంచిక : 300 — పుటలు : 8 — వెల : 70 పైసలు — +++



పెద్దల చిత్రాలే పిన్నల కష్టం!

4 నుండి 13 సంవత్సరాలవరకు వయస్సుగల స్కూల్ పిల్లలు ప్రతి రోజూ 3 గంటల 15 నిముషాల వరకు టి.వి.ని చూస్తూ గడుపుతారని ఇటీవల ఒక సర్వేలో వెల్లడయింది. 60 లక్షలమంది వయసు తక్కువ టి.వి. వీక్షకులకు "పెద్దలకార్యక్రమాలంటేనే ఎక్కువఇష్టమని విచారంతో పేర్కొనబడింది.

ద్రావకం వాసన బాధ్యత బ్రిటన్‌దే!

స్వీడన్‌లో గం 96000 జలాశయాలలో 20000 జలాశయాలలో గం అన్నిరకాల జీవులను చంపివేసిన ద్రావకం వాసనకు బాధ్యత యు.కె.దే నని వియన్నా పత్రికలు వ్రాశాయి.

సాక్ష్యం లేక 19 ఏళ్ళ శిక్ష తర్వాత విడుదల

అమెరికా నల్ల జాతీయుడైన రూబెన్‌కార్టర్ అనే బాక్సింగ్ పీడకు 19 ఏళ్ళు శిక్ష అనుభవించిన తర్వాత సాక్ష్యం లేదని విడుదల చేయబడ్డాడు.

1966జూన్‌నాటి మాట. పాటర్‌సన్ నగరం ముగ్గురు శ్వేతజాతీయులు కాల్చి చంపబడ్డారు. అప్పట్లో పౌర హక్కుల ఉద్యమం జోరుగా సాగుతోంది. హత్యలుజరిగిన సమయంలో ఈ బాక్సింగ్ పీడకు ఆ ఊళ్ళో ఉన్నాడు. ఆయనకు నల్లజాతి వారి పాపమూతిపడుడు. అందువల్ల శ్వేతజాతి వాడులు తప్పుడు సాక్ష్యంతో కేసులో ఇరికించారు. ఆయనకు, జాన్‌ఆర్టిస్ అనే మరొకరికి 3 జీవిత శిక్షలు పడ్డాయి.

[illegible] కేసు గట్టిగా వచ్చింది. ఆ సమయంలో పరిస్థితి బాగా ఉద్రిక్తంగా ఉంది. అప్పుడే పౌర హక్కుల ఉద్యమ నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ హత్య చేయబడ్డాడు. దేశమంతా పర్వ వివక్షత వ్యతిరేక ప్రదర్శనలు సాగుతున్నాయి వీరిపై శిక్షలు అమలు చేయబడ్డాయి. 1981లో ఆర్టిస్‌మాత్రం ప్రొబేషన్ మీద విడుదల చేయబడ్డాడు.

మరి నాలుగేళ్ళు జరిగాయి, కేసు మళ్ళీ న్యాయమూర్తి లిసా లోకిన్ వద్దకు వచ్చింది. ఆయన ఉదారుడని ప్రతీతి. 20 ఏళ్ళ నాటి ఆ శిక్ష తిరుగ బోదబడింది. చివరకు కార్టర్ విడుదల చేయబడ్డాడు. కాని పాపం అతడివ్వడు అందుడు.

అయినా స్థానిక అటార్నీ అపీలు మళ్ళా చేసింది. కార్టరుకుమళ్ళీ శిక్ష పడవచ్చునని విస్తోంది.

కాథలిక్కుల ఉపనిషత్ మంత్రాలు

త్రిచూరు, ఫిబ్రవరి 2 : ఫిబ్రవరి 7వ పోప్ జాన్ పాల్-2 రాక పంద్రర్భంగా త్రిచూరులోని కాథలిక్కుల ఉపనిషద్‌లోని కొన్ని మంత్రాలను పఠిస్తారు.

అన్న కాథలిక్ గృహాలలోను అలపించే ఈ ప్రార్థన మంత్రాలు ఇందు నిమిత్తం ప్రత్యేకించి ఏర్పాటు చేశారని త్రిచూరు కేంద్ర సంఘం అధ్యక్షుడు దివన్ దాబోసెవ్ కుంచుకులం చెప్పారు.

విచ్ఛిన్న కుటుంబాలు: నేరాల పెరుగుదల

బొంబాయి, ఫిబ్రవరి 2 : విచ్ఛిన్న కుటుంబాలవల్ల నేరాలు పెద్ద పెట్టున పెరిగిపోతున్నాయని ప్రసిద్ధ నేరశాస్త్ర నిపుణుడొకరంటున్నారు.

అలాంటి కుటుంబాలలో ఉద్రిక్తతల సంగతి అటుంచగా, ఆ కుటుంబంలోని పిల్లలు తల్లిదండ్రుల ఆలనా పాలనా సరిగాలేక, వారు రాదారిపట్టి నేరస్థుల ప్రపంచంలోకి పడిపోవడం ఎక్కువగుతున్నదని డాక్టర్ బి.ఆర్. లోని ఆస్ట్రేలియన్ క్రిమినాలజీ సంస్థ ప్రధాన క్రిమినాలజిస్టు డా॥ సత్యం కుమువర్జీ అన్నారు.

ప్రమాదకరంగా విడాకుల సంఖ్య, వివాహేతర తల్లుల సంఖ్య పెరిగిపోతున్నందువల్ల అర్థ కుటుంబాలకు చెందిన పిల్లలు పెంపకానికి ప్రత్యేక ప్రయత్నాలు జరుగవలసి ఉందని అయన అన్నాడు. పాఠశాలలు వంతవ [illegible]

రామ్‌స్వరూప్ కేసు పైబహిరంగ విచారణ: ఎన్.టి.ఆర్. సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : రామ్‌స్వరూప్ కేసు బహిరంగంగా విచారణ జరిపించి వాస్తవాలను దేశ ప్రజలందరు తెలుసుకునే అవకాశం కల్పించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రధానమంత్రిని డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారం దేశద్రోహానికి సంబంధించింది గనుక ఈ నేరానికి రాజీనామాలు తప్పవని రాజీనామాల వల్ల సమస్య పరిష్కారం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి ముఖ్యమంత్రి నిన్న వ్రాసిన ఒక లేఖలో రామ్‌స్వరూప్ కేసులను బహిరంగంగా విచారణ చేయించి అమాయకులను తప్పు అమాయకత్వాన్ని రుజువు చేసుకొనేందుకు నేరస్థులను శిక్షించేందుకు అవకాశం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రి కోరారు.

శ్రీ ఎన్టీరామారావు ఆదివారం ఇర్కుపత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కేసువిషయం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్ర వైదాన్ దృష్టికి తీసుకువెళ్ళారని అయన ప్రస్తావించబడిందని అయితే శ్రీ ఉపేంద్ర తాను అదేశం ఇవ్వలేదని అన్నాడు అని అయన చెప్పాడు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా తాను కొన్ని విషయాలు చెప్పదలచుకుంటూ శ్రీ ఎన్. టి. ఆర్ దేశభక్తి విషయంలో తాము గాని, తమపార్టీగాని దేశంలో ఎవరికీ తీసిపోయేది లేదని దేశంలో ఎవరికీ తీసిపోయేది లేదని దారితీయులం అతర్వాతే రాష్ట్రానికి చెందిన వారమని పార్లమెంటులో తమ పార్టీ నాయకునిపై ఇటువంటి ఆరోపణలు రావడం పట్ల బాధను వ్యక్తం చేశారు.

దేశద్రోహ నేరానికి తమ పార్టీవారు గాని, తమ ఆత్మబంధువులు గాని ఎవరు వాల్గొనినా పార్టీ ఉపేక్ష చూపం బహిరంగంగా పార్టీ పరంగా క్రమశిక్షణా చర్య తీసుకోవడం జరుగుతుందని శ్రీ ఎన్. టి. ఆర్. అన్నారు.

శ్రీ రామ్‌స్వరూప్ కేసు విషయంలో శ్రీ ఉపేంద్రతోపాటు మరికొందరు పేర్లు కూడా బయటికి వచ్చాయని దేశానికి ద్రోహం చేయడమంటే 70 కోట్ల ప్రజలకు ద్రోహం చేసినట్లేనని, ఒక వ్యక్తి కోసం పార్టీ ప్రతిష్టలను లక్ష్యం కాదనే స్థితిలో తానని శ్రీ ఎన్. టి. ఆర్. అంటూ నిజా నిజాలు వెల్లడయ్యేందుకు ఈ కేసును ఒక న్యాయమూర్తిచే నాల్గు గోడల మధ్య విచారించకుండా బహిరంగంగా విచారణ జరుపాలని అలాంటి విచారణ జరిపించాల్సిన బాధ్యత ప్రధాన మంత్రికి కలదని శ్రీ ఎన్. టి. ఆర్. అన్నారు.

శ్రీ ఉపేంద్రను రాజీనామా చేయమని కోరుతారా ? అని ఒకవిలేఖరి ముఖ్యమంత్రిని అడగ్గా ఎందుకు రాజీనామా చేయాలి ?" రాజీనామాలు దేశద్రోహానికి చెల్లుతాయా ? నేరంనిరూపించి సరైన శిక్ష పట్టపరంగా తీసుకోవాలేగాని రాజీనామాల వల్ల సమస్య పరిష్కారం కాదు "కరంబిరుడుపు" మాత్రంగా రాజీనామాలతో సరిపెట్టి దుండాసునుకుంటే సరిపోదువాస్తవాలను ప్రజలువినాలనికోరుకుంటున్నాను. నిజాలను తెలుసుకోవాలని నాకు కూడా ఆతృతగా వుంది అని సమాధానమిచ్చాడు.

ముఖ్యమంత్రి ప్రధానికి వ్రాసిన లేఖలో రామ్‌స్వరూప్ కేసులో అనేక మంది రాజకీయ నాయకులను, ఇతరులకు సంబంధం వుందని ఆరోపిస్తూ వచ్చిన పత్రికా వార్తలపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాడు.

కోర్టు ముందు బాబులు చేసిన జాయింట్ పిటిషన్‌లో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్ర పేరు పేర్కొనడం పట్ల ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు.

అనేక సంవత్సరాలు ప్రజా సంక్షేమానికి అంకితమైన వ్యక్తులపై ఆరోపణలు వస్తే వారిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని అందువల్ల ఈ కేసు బహిరంగ విచారణ జరుపడం మంచిదని అయన ప్రధాన మంత్రిని కోరారు.

దేశసమైక్యత, సమగ్రత, పరిరక్షణలో తాను తమ పార్టీ ఎవ్వరికీ తీసిపోదని జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎటువంటి చర్యనైనా తాము అంతిస్తామని శ్రీ ఎన్టీఆర్ ప్రధానికివ్రాసిన లేఖలో స్పష్టం చేశారు.

ఢిల్లీ విమానాశ్రయంలో పోప్‌పాల్‌కు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ స్వాగతం చెబుతున్న దృశ్యం.

టిబెట్‌పై దలైలామాతో పోప్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : తమ రెండవ రోజున నేడు భారతయాత్రలో పోప్‌జాన్ పాల్-2 టిబెట్టు ఆధ్యాత్మిక నాయకుడైన దలైలామాతో చర్చలు జరిపారు.

వారిద్దరు మతవిషయములను, టిబెట్టులోని పరిస్థితిని గురించి చర్చించారు.

టిబెట్టును సందర్శించ బందానే నేను మీ ద్వారా టిబెట్టును, టిబెట్టు ప్రజలను సందర్శించినవాణ్ణయినాను అని పోప్ 20 నిముషాల చర్చల అనంతరము దలైలామాతో అన్నాడు.

"కొత్తఎడారకు కన్ను తెరవిడి" అనేపేరుతో తాము వ్రాసిన తాజా గ్రంథాన్ని దలైలామా పోప్‌కు బహూకరించారు.

ఘంటారావాలతో స్వాగతం

రాంచి, ఫిబ్రవరి 2 : పోప్‌జాన్‌పాల్ రేపు ఇటలికి బయలుదేరే సమయంలో చర్చిలు, మిషన్ భవనాలలో ఘంటారావాలతోను, కాథలిక్ నివాసంలపై పోపు పతాకాలతోను స్వాగతం అభిస్తుంది.

ప్రపంచమును హత్యలకు దేవుని విలువు అనే విషయముపై పోప్ బోధ చేస్తారు. 4 లక్షల మంది పోప్‌ను కాథలిక్‌లు హాజరయే బహిరంగ మీటింగ్‌ను పోప్ నిర్వహిస్తారు.

స్వాగతనృత్యంలో పోప్‌కు చేతులు కడగడం, ఆయనకు దండలేసి, గిరిజన తలపాగాను అలంకరించడం ఇటటి ఒక స్వాగత విశేషం. [illegible] ఆర్చి బిషప్ ప్రభుయస్ తెర్కెట్టా పోప్‌కు అదివాసి యువతులు నొకదాన్ని బహూకరిస్తారు.

వసంత ప్రకటనపై చనుమోలు ఆగ్రహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 2 : కృష్ణా జిల్లా మెట్టప్రాంతాలకు సాగర్‌జలాలు అందించే పథకం, రోడ్ల నిర్మాణ పథకాలు, విజయవాడ ధర్మల్‌కేంద్రం మళ్ళింపు పథకాల విషయమై వాస్తవాన్ని వక్రీకరించి హోంమంత్రి శ్రీ వసంతనాగేశ్వరరావు ప్రచారం చేస్తున్నారని తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికిగాక ప్రభుత్వంపైన, తనపైన అసత్య ప్రచారం చేస్తున్నారని మండుమంత్రి తారక సత్యనారాయణ శ్రీ చనుమోలు వెంకటరావుపేర విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.

ఇటీవలజి.కొండూరు గ్రామంలో జరిగిన సమావేశంలో శ్రీ వసంత చేసిన ప్రసంగంపై శ్రీ చనుమోలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ పథకాలవిషయంలో గతంలో జరిగిన దేమిటో ప్రజలకు ముఖ్యంగా అధికారులను తెలుసునని అన్నారు.

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా, తాను రోడ్లు భవనాల మంత్రిగా ఉన్నప్పుడే జిల్లా మెట్ట ప్రాంతాలలో రెండవ పంట క్రింద 2.4లక్షల ఎకరాల ప్రాంతం సాగర్ క్రింద స్థిరీకరింపబడిందని, ఎడమ కాలువ కోసం ప్రపంచ బ్యాంకు సుమారు రు. 100 కోట్ల సహాయం చేసిందని, అలాగే పైప్రాంతంలో నీరు ఇంకిపోవడం అధికం కావడంతో దిగువ ప్రాంతాలకు నీరందనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు సూచనపైన పైభాగంలో లయినింగ్ మొదట చేయాలని, క్రింది భాగంలో పనులను దాన్తిం తన నిధులతో కొనసాగించాలని అప్పట్లో ఒప్పందానికి రావడం జరిగిందని అయన చెప్పారు. అయితే గత ప్రభుత్వం క్రింది ప్రాంతాలకు నీరు అందించే పథకాలను వాటిదా వేసిందని వక్రీకరించిచెప్పడం అన్యాయం అని అయన అన్నారు.

థర్మల్‌కేంద్రం విస్తరణ జలాలను సాగరు నుంచే పథకం పేరెత్తితే చాలు అనపేరే గుర్తుకు వస్తుందని, గత ప్రభుత్వం చిరకాలంలో ఈ పథకంపై పరిశీలన జరపవలసిందని, ప్రాథమిక పనుల కోసం రు 15లక్షలు మంజూరు చేసానని మాదు మనాలు మాత్రమే తాను ఇచ్చి గేవన్ మంత్రిగా ఉన్నానని, ఇంతలో ఎన్నికలు వచ్చాయని అయన పేర్కొన్నాడు.

భారతజట్టు విజయసారథులు కపిల్‌దేవ్, చేతన్‌శర్మ, బిన్నీ.

భారత ఫైనల్స్‌కు చేరిక

లాహోర్, ఫిబ్రవరి 2 : బెన్సన్, హెడ్జెస్ పరిమితి ఓవర్ల క్రికెట్‌పోటీలో నేడు భారతజట్టు న్యూజిలాండ్‌ను 22 పరుగుల నేతలో ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

ఫిబ్రవరి 5న జరిగే ఆస్ట్రేలియాతో మధ్య ఫైనల్స్‌పోటీ ప్రారంభమవుతుంది ఫైనల్స్‌పోటీలు 5న జరుగుతాయి. 9వ తేదీ అవసరమైతే 11వ తేదీ జరుగుతాయి.

[illegible] 43 ఓవర్లలో [illegible] పరుగులకు 207 [illegible]

న్యూజిలాండ్ జట్టులో [illegible] 10 ఓవర్లు [illegible] పరుగులకు 2[illegible] [illegible] బ్యాట్స్‌మన్ [illegible] పోరాడినప్పటికీ [illegible]

[illegible] 64 [illegible] 4 [illegible] [illegible] పరుగులకు [illegible] భారత జట్టు [illegible] చేశారు.

[illegible] బ్యాటింగ్ చేసి [illegible] చేస్తున్నారు. స్కోరు :

భారత్ : గవాస్కర్ 1, శ్రీకాంత్ 22, అమర్‌నాథ్ 24, కపిల్‌దేవ్ 39, లక్ష్మణ్ 3, రవిశాస్త్రి 23, కపిల్ 2, [illegible] 38, బిన్నీ 24, దులకర్ణి 9, మోర్ (నాటౌట్) ఎదురుపరుగులు 16మొత్తం 95.202-వికెట్లు వద్దనం 1-1, 2-62, 3-66, 4-64, 5-119, 6-127, 7-127, 8-180, 9-199: బౌలింగ్, పాల్డ్ 10-6-17-2.

[illegible] 9-0-43-1.

[illegible] 9-0-54-3.

[illegible] 10-0-46-2.

[illegible] 10-2-36-1.

[illegible]

రాజధాని అభివృద్ధికి బృహత్పథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : జంటనగరాలలో సర్వతోముఖాభివృద్ధికి సుమారు రు.17కోట్ల పైచిలుకు ఖర్చు కాగల పథకాలను చేపడతామని కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశంపార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీనం చేసింది.

జంటనగరాలకు కృష్ణా, లేదా గోదావరినుండి నీరు తరలించి మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి వెయ్యి కోట్ల రూపాయలు, ముడుగు సమస్య శాశ్వత పరిష్కారానికి రు. 75 కోట్ల పథకాన్ని- రోడ్లు విస్తరణ ప్లేఓవర్లు, వంతెనలు, ఫ్లైఓవర్ బిలాండ్‌ల వాటికోసం రు. 200 కోట్ల ప్రణాళికను- పాతబస్తీలను పునర్నిర్మాణ చేసేందుకు రు 250 కోట్లు, నగరాన్ని విద్యుద్దీపితం చేసేందుకు వందకోట్ల రూపాయల పథకాలను రూపొందిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పేర్కొన్నది.

ఫిబ్రవరి 15న జరగే పౌర సంస్థల ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు తమ పార్టీ ప్రణాళికను అదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశానికి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గూడా హాజరయ్యారు.

శ్రీ రామారావు పత్రికలవారితో మాట్లాడుతూ కేంద్రంలో ఇప్పటికీ బ్రిటిష్ నిరంకుశ విధానాలే కొనసాగడం కేవలం దేశం చేసుకొన్న దౌర్భాగ్యమని విమర్శిస్తూ ఈ దేశానికి ఇక నిష్కృతి లేదన్నారు.

నిన్నగాక మొన్న రాజకీయాలలోకి ప్రవేశించినవాడు ప్రభుత్వ భూములను కబ్జాచేసే నేడు కోటికి పడగలెత్తాడని, యిదువంటి వారు బందారాలను బయట పెట్టేందుకు న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్ ఆధ్వర్యంలో "భూఆక్రమణ ట్రిబ్యునల్"ను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం బిల్లును చేసి కేంద్రానికి పంపితే మూడేళ్ళు గడిచినా దానికి కేంద్రం ఆమోదం తెలుపలేదని శ్రీ రామారావు అన్నారు. అన్యాయాలను తుడిచిపెట్టే ఆక్రమాలను బయట పెట్టేందుకు కేంద్రం అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని అయన అన్నారు.

రైలు ప్రమాదంలో నలుగురి మృతి

రామనంతపురం, ఫిబ్రవరి 2 : రామేశ్వరం-నుంతపం స్టేషన్ల మధ్య నిరిగే రైళ్ళు మీదుగా పోయిన సంఘటనలో నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. వారిలో ఒకరు శ్రీలంక శరణార్థి కూడా వున్నారు.

[illegible] నలుగురిలో ఇద్దరు [illegible] చేసేటప్పుడు [illegible] మధ్యవుండే కప్లింగ్‌పైన కూర్చొని ప్రయాణం చేస్తున్నట్లు పేర్కొనబడింది.

జైల్‌బరో ఆందోళన

జైపూర్, ఫిబ్రవరి 2 : పైలట్ల కోర్కెల గురించి నిర్ణయ పట్టువల్లబోయినందుకు ఫిబ్రవరి 11 నుంచి రాజస్థాన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా "జైల్‌బరో" ఆందోళన కొనసాగించటం జరుగుతుంది. జా. ఇ. పా. లో 5 దళాలు, జనతా, యూ మూడు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు నిన్న తమ సంఘీభావాన్ని ప్రకటించాయి.

టోకుధరల సూచికలో తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : జనవరి 18తో అంతమైన వారంలో అన్ని సరకులకు సంబంధించి అధికార టోకుధరల సూచి అంతకు ముందువారంతో పోలిస్తే తగ్గుదలను నమోదు చేసింది.

అంతకు ముందు వారంలో 356.9 వుండగా జనవరి 18లో అంతమైన వారంలో 356.7కు సూచించింది. అంటే 0.1 శాతం తగ్గుదలను నమోదు చేసింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 42 వారాలలోను టోకుధరల సూచి పెరుగుదల 3 శాతం వుంది. గత సంవత్సరం ఇదే కాలంలో అది 5.8 శాతం నమోదు చేసింది.

ఉత్తర శ్రీలంకలో కర్ఫ్యూ

కొలంబో, ఫిబ్రవరి 2 : వైనిక పటాలంపై 500 తమిళ తీవ్రవాదులు దాడి జరిపిన సమయాన శ్రీలంకలోని ఉత్తర రాష్ట్రంలో కర్లినోచ్చి ప్రాంతంలో 9 గంటల కర్ఫ్యూ విధించారు.

కలైడోస్కోప్

కొత్త విద్యావిధానం మీద [illegible]

భండారీ శ్రీలంక పర్యటన వాయిదా

చెన్నై, ఫిబ్రవరి 2 : పరిస్థితుల అనుకూలతలవల్ల లేదుకాని వెళ్ళవలసిన శ్రీలంక ప్రయాణం వాయిదావేయడమైనదని భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ రమేష్ భండారీ నేడు పేర్కొన్నారు.

న్యూఢిల్లీ నుంచి విమానంలో యిక్కడకువచ్చిన శ్రీ భండారీ విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఈలం జాతీయ విమోచన ప్రజల వారు [illegible] తమిళ దర్శ సంఘటనలపై [illegible] తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. జి. రామచంద్రన్‌తో [illegible] చెప్పారు.

తేదీ ఢిల్లీ తిరిగి వెళ్ళేముందు తమిళనాడు గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. ఖురానాతో కూడా మాట్లాడుతున్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పంపిన [illegible] శ్రీ భండారీ వచ్చారు.

[illegible] వెళ్ళడానికి ముందు శ్రీలంక [illegible] కొన్ని ప్రతిపాదనలు [illegible] శ్రీ భండారీ చెప్పారు.

శ్రీలంక [illegible] రాజకీయ పరిస్థితి [illegible] తమిళ తీవ్రవాదులతో [illegible] పరిస్థితి [illegible] శ్రీ భండారీ [illegible] తమిళ [illegible] తమిళ [illegible] తమిళ [illegible] శ్రీలంక [illegible] తమిళ తీవ్రవాదులు [illegible] వారు [illegible] పోలీసులు [illegible] 50 మంది తమిళులను పైకి తీసుకువెళ్ళినట్లు వారు పేర్కొన్నారు.

15 మంది సైనికుల మరణం

చెన్నై, ఫిబ్రవరి 2: శ్రీలంకలోని కరువోర్చి తల్లి పట్టణం (గ్రామంలో తమిళ తీవ్రవాదులు సైనిక విమాన వాహనాలను, బుల్‌డోజర్లను ఎదుర్కొన్న ఘటనలో 15 మంది సైనికులు మరణించారని, పలువురు గాయపడ్డారని తమిళ ఈలం విముక్తి టైగర్స్ వారు పేర్కొన్నారు.

దాడిని ఎదుర్కొనడానికి తీవ్రవాదులు రాకెట్‌లను మరియు పాలను ఉపయోగించారు. సైనికులు అయుధ దాడి హెలికాప్టర్లను దాడి చేశారు.

[illegible] అమాయకులు [illegible] 50 మంది తమిళులను సైన్యం తీసుకువెళ్ళినట్లు వారు పేర్కొన్నారు.

నోటిఫైడ్ ఏరియా కార్యాలయము, కొత్తగూడెం
టెండరు నోటీసు

E1/174/85-86 dt 24—1—1986

ఈ దిగువ నుదహరింపబడిన పనులకు నోటిఫైడ్ ఏరియా కార్యాలయములో రిజిష్టరు చేయబడిన కాంట్రాక్టరులచే సీలు వేసిన టెండర్లు తేది 14-2-1986 సాయంత్రం గం 3-00లకు మున్సిపల్ కమీషనరు గారిచే స్వీకరించబడును అట్టి టెండర్లు అదేరోజు గం 4-00 లకు మున్సిపల్ కమీషనరుగారిచే హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును టెండరు షెడ్యూలు ఖరీదు తేది 10-2-86 వరకు చెల్లించి టెండరు షెడ్యూలు తేది 12-2-86 రోజున తీసుకొనవలెను. ఇతర వివరములు ఈ కార్యాలయపు వేళలలో తెలుసుకొనవచ్చును

1 ఒక మొరుము రోడ్డు అర్ సి సి పైపు కల్వర్టులో రూ 91.860/- విలువ గలది
2. ఒక కాలువ రూ 15.000/- విలువ గలది
3 ఒక మెటల్ రోడ్డు రూ 15,000/- విలువ గలది.

[సం.] బి. హెచ్. కుమార్ బాబు,
మున్సిపల్ కమీషనర్.
యన్ ఏ సి, కొత్తగూడెం

జిల్లా సెలక్షన్ కమిటీ [జిల్లా పరిషత్]
తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ.

ఆర్. సి నం 4/16118/84, తేది 29-1-1986

సవరణ ప్రకటన

తేది 5-10-1985 గల "ఆంధ్రపత్రిక" దిన పత్రిక యందు తూర్పు గోదావరి జిల్లా పరిషత్ క్రింద జిల్లాలోని వివిధ పంచాయితీ సమితుల క్రింద మరియు జిల్లా విద్యాశాఖాధికారి కంట్రోలు నందుగల ఖాళీగావున్న ఉపాధ్యాయుల ఉద్యోగములు నింపుటకు దరఖాస్తులు కోరబడెను. కాని ప్రభుత్వము వారు దర్శిలయిచ్చిన ఉత్తర్వుల ప్రకారము జిల్లావిద్యాశాఖాధికారివారి కంట్రోలునందుగల ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి వారు ప్రత్యేక పరీక్షపెట్టి అభ్యర్థులను ఎంపిక చేయుదురు కావున జిల్లా విద్యాశాఖాధికారివారి కంట్రోలు నందుగల ఉపాధ్యాయుల ఖాళీలకు పోటీ చేయు అభ్యర్థులు తేది 2-3-86 న (ఆదివారము) కాకినాడలో జరుగుచున్న వ్రాతపరీక్షలకు హాజరు కానక్కర లేదు తూర్పుగోదావరి జిల్లాపరిషత్తు, జిల్లాలోని వివిధ పంచాయితీసమితుల యందుగల ఉపాధ్యాయ ఖాళీలకు పోటీచేయువారు మాత్రమే 2-3-86 న జరుగనున్న వ్రాత పరీక్షకు హాజరు కావలయును.

మరియు ట్రైనింగు పొంది క్వాలిఫైడు అభ్యర్థులు హెచ్చుసంఖ్యలో దరఖాస్తులు పంపినందున ట్రైనింగు పూర్తిచేయని మరియు క్వాలిఫైడుకాని అభ్యర్థులు తేది 2-3-86 న కాకినాడలో జరుగనున్న వ్రాత పరీక్షకు అనుమతించబడరు.

[సం.] జొన్నాడ ఆంజనేయులు, ఎం.ఏ., బి.ఎల్.
జిల్లా విద్యాధికారి,
కాకినాడ
తేది 29-1-86 } జిల్లా పరిషత్, తూర్పు గోదావరి, కాకినాడ.
జిల్లా కలక్టరుగారి తరపున

భూసేకరణ ప్రకటన

1923వ సంవత్సరపు (38)వనెంబరు చట్టము మరియు 1976వ సంవత్సరపు(22)వ నెంబరు ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894 వ సంవత్సరపు నెం (1) భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1) క్రింద జారీచేయబడిన ప్రకటన

ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలము యొక్క పిండిప్రోలు శివారు పాపాయిగూడెం గ్రామములోని ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగ నిమిత్తం అనగా దళిత వర్గములవారికి యిండ్ల స్థలముల కొరకై అవసరమని ఖమ్మం జిల్లా కలెక్టరుగారు భావించి నందున 1923 వ సంవత్సరపు (38) వ భూసేకరణ చట్టముద్వారా మరియు 1976 సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా మార్పు చేయబడిన 1894 సంవత్సరపు నెం (1) భూసేకరణ చట్టము సెక్షను 4 (1) అనుసరించి ఇందుకు సంబంధించిన వారందరికి తెలియగలందులకు ప్రకటించనైనది మరియు ఖమ్మం జిల్లా కలెక్టరుగారు మండల రెవిన్యూ అధికారి తిరుమలాయపాలెం మండలము గారిని వారి సిబ్బందిని మరియు పనివారిని ఈచట్టముయొక్క సెక్షను 4(2) క్రింద అధికారములను ఉపయోగించుకొనుటకు యిందు మూలముగా అధికారములు ఇచ్చినారు

ఈ చట్టము యొక్క సెక్షను 5-ఎ క్రింద కలెక్టరు విధులు నిర్వర్తించుటకు గాను పదవ చట్టము సెక్షను 3 (సి) క్రింద మండల రెవిన్యూ అధికారి తిరుమలాయపాలెం గారిని ఖమ్మం జిల్లా కలెక్టరుగారు నియమించినారు

షెడ్యూలు

జిల్లా ఖమ్మం
మండలం . తిరుమలాయపాలెం
గ్రామము . పిండిప్రోలు శివారు పాపాయిగూడెం

భూమియొక్క వివరము మాగాణి/మెట్ట	సర్వే నెంబరు సబ్ డివిజన్ నెంబరు	పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు	సుమారు విస్తీర్ణము
1	2	3	4
మెట్ట/పట్టా	107		ఎ కుం
		నామా చిన నర్సయ్య	
		నామా పెద్ద అప్పయ్య	
		నామా శీతయ్య	
		నామా నర్సయ్య	
		నామా అప్పయ్య	
		పట్టాదార్లు	
		బాజు తారామయ్య	0-11
		నామా పుల్లయ్య	0-05
		ఒక మామిడిచెట్టు	
		నామా నర్సయ్య	0-05
		నామా అప్పయ్య	0-06
		ఒక చింతచెట్టు	
		నామా పుల్లయ్య	0-05
		ఒక చింతచెట్టు	
		నామా వెంకటరామయ్య	
		వగ నర్సయ్య	0-06
		ఒక చింతచెట్టు	
		నామా సత్యం	0-11
		నామా వెంకటప్పయ్య	
		వగ గోపయ్య	0-11
		(అనుభవదారు)	
		మొత్తము య	1-20

(సం) ఆర్. హెచ్. ఖ్వాజా,
ఖమ్మం జిల్లా కలెక్టరు.

నిరాయుధీకరణపై పోప్ చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 పోప్ జాన్ పాల్ నిన్నటి ప్రధాన నాయకులను కలుసుకుని శాంతి, నిరాయుధీకరణ లక్ష్యంతోపాటు సమస్యలపై చర్చలు జరిపారు

పోప్ ఇండియాలో పదిరోజుల పాటు జరిపే కార్యక్రమం నిన్నటి కార్యక్రమాలతో ప్రారంభమైంది రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీలను కలుసుకుని సంభాషణలు జరిపారు.

భారతదేశం ప్రాచీనమైనదని, సంపద్విలసితమైనదని, ఆధ్యాత్మికత, మత రంగాలలో సమున్నతమైన సాంప్రదాయాలను కలిగినట్టిదని భారత నాయకులతో జరిపిన చర్చలలో పోప్ చెప్పినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు

నైతికంగాను, రాజకీయంగాను భారత్‌కు ఎంతో ప్రాధాన్యం కలదని ఆయన చెప్పినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

శాంతి ధర్మం అణ్వస్త్ర నిరాయుధీకరణలపై పోప్ చేస్తున్న కృషిని ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్ అభినందించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ గారి సోనియాగాంధీలతో పోప్ 30 నిముషాల పాటు సమావేశం జరిపారు వీరు శాంతి, నిరాయుధీకరణ సమస్యలపై ప్రధానంగా చర్చించారు

భారత నాయకులతో పోప్ జరిపిన సమావేశాలు ఎంతో సుహృద్భావ, స్నేహపూర్వకంగావున్నవని, మహాత్మా గాంధీ ప్రవచించిన సత్యాహింసల సూత్రాలు తనకు ఎంతగానో నచ్చినవని పోప్ చెప్పారని పేర్కొనబడింది

మహాత్మాగాంధి సమాధి వద్ద నుంచే తాను శాంతి, సుహృద్భావ యాత్రను ప్రారంభించానని పోప్, రాజ్ ఘాట్‌వద్ద తనను కలుసుకున్న క్రైస్తవ మతాధికారులతో పాల్గొంటూ చెప్పారు

ఆ తరువాత జరిగిన బిషప్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ మత శాఖలు ఐక్యతతో మసిగలగాలని ఉద్బోధించారు

కేరళలో ఆనందోత్సాహాలు

కొచ్చిన్ ఫిబ్రవరి 2 పోప్ జాన్ పాల్ నిన్న కొచ్చి దేశానికి వచ్చిన సందర్భంగా కేరళలోగల అన్ని కేథలిక్ చర్చిలలో గంటలు మ్రోగించారు కేథలిక్‌లు తమ ఇళ్ళమీద పామ్ ఆకులు ఎగురవేసి, బాణసంచాలు కాల్చారు

పెక్కు చోట్ల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు పోప్ భారత్ పర్యటన ముగిసేవరకు ఈ ప్రార్థన సమావేశాలు కొనసాగుతాయి

ఈ నెల 7 వ తేదీ నుంచి పోప్ కేరళలో పర్యటిస్తారు.

రాంచిలో 35 మంది అరెస్టు

రాంచి, ఫిబ్రవరి 2 పట్టణంలో నిషేధాజ్ఞలు ధిక్కరించి మౌన ప్రదర్శన జరపడానికి యత్నించిన 35 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ పి, రాజీవ్‌కుమార్ చెప్పారు

పోప్ జాన్ పాల్ పర్యటనకు వ్యతిరేకంగా నేడు మౌన ప్రదర్శనకు పూనుకున్నారు

పోప్ ఫిబ్రవరి 3 న ఇక్కడకు వస్తున్నారు.

ద.ఆఫ్రికాలో 2 రైళ్లు ఢీ : 39 మంది మృతి

డర్బన్, ఫిబ్రవరి 2 దక్షిణాఫ్రికా రేవు నగరమైన డర్బన్‌కు సమీపంలో నిన్నరాత్రి రెండు ప్యాసింజర్ రైళ్ళు ఢీకొన్న సంఘటనలో 39 మంది మరణించారని, మరో 70 మంది గాయపడ్డారని పోలీసులు చెప్పారు

ఒక స్టేషన్‌లోకి వస్తూ ముందున్న రైలుతో, వెనుక నుంచి వచ్చిన రైలు ఢీకొనగా ఈ దుర్ఘటన జరిగింది

కాకినాడలో బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

కాకినాడ ఫిబ్రవరి 2 అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు కాకినాడలో సుమారు 500 మంది బ్యాంకు ఉద్యోగులు బ్యాడ్జీలు ధరించి ప్రదర్శన నిర్వహించారు ఉద్యోగ భద్రతపైన, కార్మిక సంఘాలపైన ప్రభుత్వ యాజమాన్యాలు జరుపుతున్న దాడులకు వాడ నిరసన తెలియజేశారు ప్రదర్శన అనంతరం ఉద్యోగులు సమావేశమై ఉద్యోగ భద్రతపైన జరుపుతున్న దాడులను ఉపసంహరించుకోవలసిందిగా ఒక తీర్మానంలో డిమాండు చేశారు ఆఫీసర్లు సర్వీసు నిబంధనలకు సంబంధించిన 19, 20 క్లాజులను తొలగించాలని కూడా ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు

స్థానిక స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె వెంకటేశ్వరరావు ప్రదర్శనకు నాయకత్వం వహించారు (క)

భీమవరంలో పందుల బెడద

భీమవరం ఫిబ్రవరి 2 భీమవరంలో పందులబెడద ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు ఇక్కడి చేపల మార్కెట్ రోడ్డులో ఒక 5 సంవత్సరాల బాలుడిని పంది గాయపరిచడంతో ఆ పిల్లవాడ్ని మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు పొడుగున వున్నవారు ఆ పందిని చంపివేశారు ఎందుల బెడద నివారణకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు (క)

కొలంబో, ఫిబ్రవరి 2 శ్రీలంక ఉత్తరరాష్ట్రంలో భద్రతాదళాలు జరిపిన దాడులలో 29 మంది తమిళ గెరిల్లాలు మరణించారని లంక పురత్ వార్తాసంస్థ నేడు తెలియజేసింది

వాడవాడలా రిపబ్లిక్ దినోత్సవాలు

ఒంగోలులో

ఒంగోలు రిపబ్లిక్ దినోత్సవంనాడు జిల్లా కలెక్టర్ శ్రీ ఏ వి సంపత్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పోలీస్ వందనాన్ని స్వీకరించారు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చప్పిడి వెంగయ్య, శాసనసభ్యులు శ్రీ పాసుగుపాటి కోటేశ్వరరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు శ్రీ అద్దెపల్లి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అంగిలకుర్తి జాలయ్య తదితర అధికార, అనధికార పక్షులు పాల్గొన్నారు

కలెక్టరు జిల్లా అభివృద్ధి కృషి వివరించారు (క)

నరసాపురంలో

నరసాపురం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద సబ్‌కలెక్టరు శ్రీ ఎస్ పి సింగ్ జండా ప్రతిష్ట చేశారు మున్సిపల్ కార్యాలయంపై చైర్మన్ శ్రీ మండ సత్యనారాయణమూర్తి జండా ఆవిష్కరించారు శ్రీ తివారి ప్రసాద్, శ్రీ ఎస్ నాగభూషణంలు ప్రసంగించారు.

బొబ్బిలిలో

బొబ్బిలి ఇక్కడి సంస్థానం ఉన్నత పాఠశాలలో డిప్ విద్యాశాఖాధికారి శ్రీ ఎం సత్యనారాయణమూర్తి పతాకాన్ని ఆవిష్కరించారు సభకి శ్రీ రావు వెంకటజగన్నాథస్వామి అధ్యక్షతవహించారు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి వి జి రామచంద్రరావు స్వాగతం పలికారు శ్రీ ఎన్ వి జి కృష్ణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పిన్నెంటి అప్పలస్వామి, విద్యార్థిని విద్యార్థులు ఎన్ వి, ఆర్, సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

పోలీస్ స్టేషన్‌లో శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పతాకాన్ని ఆవిష్కరించారు.

యలమంచిలిలో

యలమంచిలి స్థానిక సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షులు శ్రీ పి సత్యనారాయణరాజు పతాకావిష్కరణ చేశారు మండలాభివృద్ధి అధికారి శ్రీ కె వి రమణ బాలకు శతకాలు అందజేశారు సంక్షేమ వసతి గృహంలో అసిస్టెంటు సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ ఎం ఎస్ ఎన్ రాజు దుస్తులు పంపిణీ చేశారు

ట్రెస్ క్లబ్‌లో జరిగిన సభకి న్యాయవాది శ్రీ అబ్బాళ్ళ వెంకటరావు అధ్యక్షత వహించారు శ్రీ కె వి. రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

స్థానిక స్టేట్ బ్యాంకువారు లలిత సంగీత కార్యక్రమం, నాటిక ప్రదర్శించారు (క)

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం - స్థానిక శేష మహల్ సెంటర్‌లో శాసనసభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు స్వాతంత్ర్య సమరయోధులు డా. వరీస్‌ను ఆయన సన్మానించారు పట్టణ శెడే నాయకులు శ్రీకర్రి సీతారామయ్య, శ్రీఆకాశం నరసింహమూర్తి, శ్రీ వెంకటరత్నం, శ్రీ పరిమి గిరిరావు, శ్రీమతి మాదవరపు దాజీ ప్రభృతులు పాల్గొన్నారు (క)

తిరుమలలో

తిరుమల - కాంగ్రెస్‌నాయకులు శ్రీవి ఆర్ నాగయ్య జాతీయజండా ఆవిష్కరించారు గాంధి యువసేవాసంఘం తరపున శ్రీ నాగయ్య మిఠాయి, పెన్నులు, నోట్‌పుస్తకాలు పిల్లలకి అందజేశారు బాలాజీనగర్‌లో పై సంఘం సభ ఏర్పాటు చేశారు

శ్రీయుతులు అకుల సుబ్రహ్మణ్యం, నాగయ్య, డా॥ దామోదరం, కె దాము, పి ఎల్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు పిల్లల కళాప్రదర్శన జరిగింది (క)

బరంపురంలో

బరంపురం సిటీ హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు శ్రీ డి కన్నబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు విద్యార్థులు కొందరు ప్రసంగించారు ఎట్టణంలో పటాసోట్ల ఉత్సాహంగా రిపబ్లిక్ దినోత్సవం జరుపుకున్నారు (క)

భద్రాచలంలో

భద్రాచలం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీ బి వి ఆచార్య, పంచాయితీ కార్యాలయంలో శ్రీ సరిచేటి పాండురంగారావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ హనుమా రెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ జంపన వనవరాజు భాగ్యలక్ష్మి బి టి బి లో శ్రీ బి సత్యనారాయణ జాతీయ జండాలు నావిష్కరించారు (క)

తణుకులో

తణుకు తాలూకా స్వాతంత్ర్య సమరయోధుల రిపబ్లిక్‌దినోత్సవ సభకు సంఘ అధ్యక్షులు శ్రీ టి కె తిలక్ అధ్యక్షత వహించారు శ్రీ యిలపకుర్తి నారాయణమూర్తి, శ్రీ యివటూరి వీరభద్రరావు ప్రసంగించారు. (క)

శ్రీకాళహస్తిలో

శ్రీకాళహస్తి రిపబ్లిక్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ వి ఆర్ గోపీప్రసాద్ అధ్యక్షతను సభజరిగింది ముఖ్యఅతిథిగా శ్రీ కె భక్తవత్సలయ్య పాల్గొన్నారు కార్యదర్శి శ్రీ వి నాగయ్య స్వాగతం పలికారు శ్రీమతి పోటీలలో విజేతలకు డా॥ వాసంతి బహుమతు లందజేశారు సింపొని ఆర్కెస్ట్రాలలిత సంగీత విభావరి జరిగింది

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన జరిగిన రిపబ్లిక్ దినోత్సవసభకి ఎస్. బి. శ్రీ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. శ్రీ రామకృష్ణయ్య క్రీడలలో విజేతలకి బహుమతి లందజేశారు

జిల్లా పరిషత్ హైస్కూలులో శాసనసభ్యులు శ్రీ మునిరామయ్య పతాకావిష్కరణచేశారు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం రంగినాథం అధ్యక్షత వహించారు, ఎన్ వి సి విద్యార్థినీ విద్యార్థులు వందనం సమర్పించారు. శ్రీ రామకృష్ణులు వందన సమర్పణ చేశారు.

గణపవరంలో

గణపవరం, మండల కార్యాలయంలో ఎం ఆర్ జి శ్రీ రామారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు నిర్వాహకులు పాల్గొన్నారు. సమితి అవరణలో మండల అభివృద్ధి అధికారిశ్రీవి వెంకట్రావుబట్టల వర్కర్ సంఘంవద్ద సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ నారాయణ చలపయ్య జాతీయ పతాకలను ఆవిష్కరించారు

నిడమర్రు మండల కార్యాలయంవద్ద ఎం.ఆర్ ఓ శ్రీ కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు (క)

జంగారెడ్డిగూడెంలో

జంగారెడ్డిగూడెం మండలకార్యాలయంలో ఎం ఆర్ ఓ శ్రీ శివరామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ప్రిన్సిపాల్ శ్రీ హరిరాజు, శ్రీ పెద్దాడ రామచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు

టి.ఎస్ టి యు వి పొగాకు కార్మికులు చేస్తున్న రిలేనిరాహారదీక్షను బోడ్డు సూపరింటెండెంటు శ్రీ యు వెంకట్రావు దీక్షలో పాల్గొన్న కార్మికులకు విమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు (క)

నిడదవోలులో

నిడదవోలు నెట్టిపేట లేనుకపణా కేంద్రంవద్ద సమితిగూడెం పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ సాలె వెంకటరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు బి. డి ఓ శ్రీ ఎం సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా ఆంధ్రా బ్యాంకు శాఖాధికారి శ్రీ కె. లక్ష్మణరావు పాల్గొన్నారు (క)

కొత్తపేటలో

కొత్తపేట వానపల్లి గ్రామంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు జరిపిన రిపబ్లిక్ దినోత్సవ సభకి సర్పంచ్ శ్రీ రామం అధ్యక్షత వహించారు నాదపాలెం పాఠశాలలో సర్పంచ్ శ్రీ మట్టా వెంకన్న పతాకావిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వక్కలంక కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు

కొత్తపేట జ్ఞానజ్యోతి బాలవిహార్‌లో సభకి ప్రిన్సిపాల్ శ్రీ కేశవావతారం అధ్యక్షత వహించారు మేనేజరు శ్రీ గిడుగు గణేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు వైస్ ప్రిన్సిపాల్ కుమారి బొప్పెర్ల పద్మ వందనసమర్పణచేశారు (క)

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 2 ఇక్కడ మండల రెవిన్యూ కార్యాలయం వద్ద యం ఆర్ ఓ శ్రీ టి. వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు సమితి కార్యాలయం వద్ద సమితి అధ్యక్షులు శ్రీ ఎ యస్. జాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు పంచాయితీ కార్యాలయం వద్ద శ్రీ కె సుధాని పతాక ఆవిష్కరణ చేసారు ఆ సందర్భంగా బి డి వో శ్రీ కె మోహనరావు మాట్లాడారు బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి యస్ గణపతి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. జంగారెడ్డిగూడెం మండల కార్యాలయం వద్ద యం ఆర్ వో, శ్రీ కె నరసింహమూర్తి, పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచి శ్రీ గోపాల్ జాతీయ పతాకాలు ఆవిష్కరించారు బుట్టాయిగూడెం యం ఆర్ ఓ సమితి కార్యాలయాల వద్ద పతాక ఆవిష్కరణలు జరిగాయి. అప్పికాయలపాడు సర్పంచి శ్రీ యనమదల పిర్రాజు, గోపాలపురంలో మాజీ సర్పంచి శ్రీ గోపిన సత్యనారాయణ పతాకాలు ఆవిష్కరించారు కన్నాపురంలో రెసిడెంట్ స్కూలు వద్ద ప్రిన్సిపాల్ శ్రీ ఎ వెంకటస్వామి, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తాలూకా మెడికల్ అధికారి పతాకాలు ఆవిష్కరించారు కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఒక విద్యార్థి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ శ్రీ పురుషోత్తం మాట్లాడారు (క)

దళితవర్గాల సముద్ధరణ ఆవశ్యకత: గవర్నర్

విజయనగరం, ఫిబ్రవరి 2 దళిత వర్గాలకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చి, వారిని ఆర్థికంగా, సామాజికముగా సముద్ధరించకపోతే దేశ ప్రగతి సాధ్యంకాదని గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్ జోషి చెప్పారు. ఇక్కడకు 7 కి. మీ దూరంలోని జొన్నవలసలో నేత్ర, కుటుంబ నియంత్రణ చికిత్స శిబిరంను గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు విజయనగరం కంటోన్మెంట్ లైన్స్ క్లబ్ వారు పూసపాటి మాధవవర్మ సంస్మరణార్థం ఈ శిబిరం ఏర్పాటు చేశారు

పేద ప్రజలకు వైద్య సదుపాయాలు సమకూర్చవలసిన అవశ్యకతను గవర్నర్ వివరించారు ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలు సమకూర్చే సౌకర్యాలను వినియోగించుకోవలసిందిగాఆమె కోరారు,

షెడ్యూల్డుకులాలు, తెగలు, బలహీన వర్గాలవారికి 30 లక్షల మేరకు ఆర్థిక ప్రయోజనాలను గవర్నర్ అందచేశారు.

గ్రామీణ పశుసంవర్ధక విభాగానికి గవర్నర్ శంకుస్థాపన చేశారు

లక్ష ముప్పైవేల రూపాయల వ్యయంతో నిర్మించిన సహకార గోదాముకు ప్రారంభోత్సవం జరిపారు వాణిజ్యశాఖ మంత్రి శ్రీ షి అశోక గజపతిరాజు ఈ సందర్భంగా ప్రసంగించారు.

ఎడు, ఎనిమిది, తొమ్మిది పంచవర్ష ప్రణాళికలు పరిగా అమలు పరచకపోతే ఈ శక్తాధి అంతానికి దారిద్ర్యనిర్మూలన సాధ్యం కాదన్నారు

మాన్పవ్ కార్యదర్శి శ్రీ పలంరాజు ప్రసంగించారు

లైన్సుక్లబ్ అధ్యక్షుడు శ్రీ సి టి కుమార్ స్వాగతం చెప్పారు

శ్రీ బి మల్లికార్జునరావు వందన సమర్పణ చేశారు

జిల్లా కలెక్టరు (శ్రీ వి. శ్యామ్‌రావు, జాయింటు కలెక్టరు (శ్రీ ఎస్. పట్టన్న, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మతి బహుగుణ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు (క)

వేములూరు గ్రామంలో గ్రామీణ క్రాంతిపథం

కొవ్వూరు, ఫిబ్రవరి 2 కొవ్వూరు నియోజకవర్గంలోని కొవ్వూరు, నిడదవోలు మండలాలలో గ్రామీణ క్రాంతి పథం పథకం క్రింద 64 పనులు చేపట్టబడినవని, యిందుకై 16 లక్షల 30 వేల రూపాయల ఖర్చు అంచనా వేయబడిందని వేములూరు గ్రామంలో 40 వేలతో చేపట్టబడిన రెండు పనులను ప్రారంభిస్తూ శాసన సభ్యులు శ్రీ పి. వి కృష్ణారావు అన్నారు.

ఈనాటి సభకు సర్పంచ్ శ్రీ బి సిద్ధయ్య అధ్యక్షత వహించారు.

పంచాయితీరాజ్ డి ఇ ఇ శ్రీ పై ఎస్ఎస్ రామశర్మ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఎం. వి. సుబ్బారావు ప్రసంగించారు.

పట్టలతో మట్టిని మోసి పొర, పలుగుతో త్రవ్వి శ్రీ కృష్ణారావు శ్రమదానం చేశారు యీ కార్యక్రమంలో కొవ్వూరు ఎం ఆర్ ఓ శ్రీ కె వెంకట్రాజు బి డి ఓ శ్రీ ఎం, సత్యన్నారాయణరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ఎం భాస్కరరావు, శ్రీ ఎం పేర్రాజు మద్దూరు సర్పంచ్ శ్రీ పి వెంకటేశ్వరరావు పాల్గొని శ్రమదానం చేశారు (క)

గణపవరంసమితిలో పరికి అగ్గి తెగులు

గణపవరం ఫిబ్రవరి 2 గణపవరం సమితి పరిధిలోగల గణపవరం, భువనపల్లి, మండలపర్రు, నిడమర్రు, చిలకపల్లి చానమిల్లి, అడవికొలను మొదలగు గ్రామాలలో ఈ దాన్యపరికేళ్ళపై "అగ్గితెగులు" జరిగి ఉన్నదని సమితి వ్యవసాయ అధికారులు తెలిపారు ఈ ప్రాంతంలో ఈ పరి పైరులు పిలకలు తొడిగి, కుదురు దీర్చే దశలో ఉన్నాయి

గత కొన్ని సంవత్సరాలు ప్రాంతంలోని రైతులు తమ పైరులను జాగ్రత్తగా పరీక్షించుకొంటూ తెగులుకన్పించినట్లయితే వెంటనే కార్బన్ డిజమ్ 1 గ్రాములేక హెక్సాకోన్ ఒక మిల్లీ లీటరు లేక డైథేన్ యం 45 - 2కిలోల గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చెయ్యాలని వారు రైతులకు సూచించారు

రైతులు తమ పరిపైరును సక్రమపద్ధతిలో ఎరువు నీపాట్పుకి మించి వేయరాదని, గట్లుపైగడ్డి, కలుపు పెరగకుండా జాగ్రత్తగా వుంచితే ఈ తెగులు రాకుండా జాగ్రత్త పడవచ్చని వారు సూచించారు (క)

పూలపల్లి చెడుగుడు పోటీలలో విజేతలు

పాలకొల్లు, ఫిబ్రవరి 2 ఇక్కడకు సమీప పూలపల్లి శ్రీకృష్ణ బలిజ కుల స్థల సంఘం ఆధ్వర్యాన ఇటీవల రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు జరిగాయి

ఈ పోటీలలో ప్రథమ బహుమతిగా చెన్నంశెట్టి పాండురంగారావు మెమోరియల్ కోడుకోల్లు వారికి రూ 300లు నగదు, షీల్డు, రెండవ బహుమతిగా ఆర్గోసీ ఫైనాన్స్ ఇన్వెస్ట్‌మెంటు, తాడేపల్లిగూడెం బ్రాంచి టీం రూ 200లు నగదు, షీల్డు, మూడవ బహుమతి గునపూడి టీమకు రూ 150లు నగదు, షీల్డు, నాల్గవ బహుమతిగా పై ఎం, సి ఎ జొన్నపాలెంకు రూ 100లు నగదు, షీల్డు, అయిదవ బహుమతిగా రెడ్ బుల్లెట్ కొణితివాడకు లభించాయి.

సభాధ్యక్షులుగా జిల్లా కబడ్డీ అసోసియేట్ కార్యదర్శి యస్ ఏ ఆర్ దాస్ అధ్యక్షతలో పెస్ట్ డిస్పెన్సరీ, కోడుకొల్లు టీమకు చెందిన శ్రీ వీర వెంకటరావుకు రజత కప్పును బహూకరించగా, బెస్ట్ ఆల్‌రౌండర్‌గా జొన్నపాలెం టీమకు చెందిన విక్టర్‌ను ఎంపిక చేశారు తొలుత శ్రీ గంటా నర్సింహమూర్తి స్వాగతం చెప్పగా, సంఘ గౌరవ సలహాదారు శ్రీ గంటా నాయిదాదా వందన సమర్పణ చేశారు. (క)

లంచం తీసుకున్న పోలీసు అధికారి పట్టివేత

పెద్దాపురం, ఫిబ్రవరి 2 ఒక కేసులో గుర్తిడిపేట సర్పంచి శ్రీ యారయ్యవద్ద నుంచి వెయ్యి రూపాయలు లంచం తీసుకుంటున్న నేరానికి కానిస్టేబుల్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం సూర్యనారాయణమూర్తిని అవినీతి నిరోధక డిప్యూటీ సూపరింటెండెంట్ (విశాఖపట్నం) అరెస్టుచేసి, జామీనుపై విడుదల చేశారు (క)

నెల్లూరులో గాంధీ వర్ధంతి

నెల్లూరు ఫిబ్రవరి 2 గత 30న మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఇక్కడి ట్రంకురోడ్డులో వున్న గాంధి విగ్రహానికి-సీనియర్ కార్పొరేటర్ శ్రీ పి సుబ

నర్సరావుపేటలో త్యాగరాజ ఉత్సవాలు

నరసరావుపేట, ఫిబ్రవరి 2 శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలు ప్రకాశనగర్‌లోని శ్రీ తొన్నలగడ్డ సుబ్బారావుచే నూతనంగా నిర్మింపబడిన శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో నిర్వహింపబడ్డాయి. అనేక జిల్లాల నుండి ప్రముఖ విద్వాంసులు విచ్చేసి పక్షంరోజు కార్యక్రమాలు నిర్వహించారు.

మొదటిరోజు ఉదయం నగరంలో సంగీత విద్వాంసులు, సంగీత కళాశాల విద్యార్థినులు, పుర ప్రముఖుల మంగళ వాద్యాలతో వూరేగింపు జరిపారు. పూజా నంతరం శ్రీ కాజనాల వెంకట్రామయ్య, శ్రీ వంకమామిడి వీరభద్రయ్యల వయోలిన్ యుగళ కార్యక్రమం, సాయంత్రం సుహరి పి. ఆనందాయ వీణ శ్రీమతి విహెచ్ విజయలక్ష్మి గాత్ర కచ్చేరి, శ్రీ కె. శేషాద్రి గాత్ర కచేరి జరిగింది. విమల శ్రీమాన్ వి.హెచ్. కృష్ణమాచార్యులచే జరిగిన శ్రీ త్యాగరాజస్వామివారి కళా గానం శ్రోతలకు ఆనందం కలిగించింది.

రెండవరోజున శ్రీ తొన్నలగడ్డ శ్రీరామమూర్తి, శ్రీమతి దేశిరాజు కామేశ్వరమ్మల గాత్రకచేరీలు జరిగాయి. తాయంత్రం స్థానిక సంగీతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణయ్యగారి శిష్యబృందం, శ్రీ వీణాకచేరి శ్రీమతి యం. ఇందిరాదేవి వీణావాదనం, శ్రీ రావు గాత్రకచ్చేరీలు పుష్పాలంకరణ తిలకోత్సవాలు.

చివరిరోజు ఉదయం సంగీత విద్వాంసులచే ప్రముఖ సంగీత దారులు పాల్గొన్నారు. సాయంత్రం సంగీత యి. ఎ. సుబ్రహ్మణ్యం, సి. పి. రాజేశ్వరరావు గాత్రకచ్చేరీలు జరిగాయి. అనంతరం కర్నూలు ప్రముఖ సంగీతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణపారాం బంద్రమాళ గాత్రకచ్చేరి కార్యక్రమాలు మిడిపూసలా తోచిల్లింది.

జరిగిన విద్వాంసుల, పెద్ద కార్యక్రమాలను శ్రీమాన్ యస్. సి. హెచ్ కృష్ణదాదాయులు, శ్రీమాన్ కొమండూరి శేషాద్రి, శ్రీ పాక్కోయంపి బ్రహ్మణ్యశర్మ, శ్రీ రాజనాల వెంకట్రామయ్యలు వయోలిన్ తోను, శ్రీ సి. మునిప్రభాకరనారాయణ, శ్రీ యం. కాయాలు, శ్రీ కె. యల్ కాంతారావులు మృదంగంతో సహకరించారు.

ఉత్సవాలలో పాల్గొన్న కళాకారులకు శ్రీ కేతిరాజు నరసింహారావు, వారి శ్రీమతి వారిసంతానం చక్కని అలంకారంచేసి, వచ్చినవారిని చాలసంతృప్తి పరిచారు.

నిర్వాహకులు వూహించనంతగా కార్యక్రమాలు విశేషంగా జరిగినందున, వచ్చే సంవత్సరం ఎక్కువ ఏర్పాట్లు చేయుటకు నిర్వాహకులు వుత్సాహం ప్రకటించారు. సూత్రధారి శ్రీ రాజనాల వెంకట్రామయ్య ప్రత్యేక అభినందనీయులుగా శ్రీ డి. ఎ. డి. నాగేశ్వరరావు కృతజ్ఞతలతో కళాహృదయుల సంతోషాలతో కార్యక్రమాలు ముగిశాయి. (వి)

గన్నవరం గ్రామంలో గ్రామీణ క్రాంతి పథం

కనిగిరి, ఫిబ్రవరి 2 గన్నవరం గ్రామంలో గ్రామీణ క్రాంతి పథకం పనులను కనిగిరి శాసన సభ్యులు శ్రీ ముప్పిడి వెంకటరెడ్డి ప్రారంభించారు. అదే విధంగా గజేరుని కుంట్రిక, పెరిగిండ్ల గ్రామాలు మొదలగు గ్రామాలలోని ప్రజలు పెద్దఎత్తున ఆనందోత్సాహాలతో పనులను శ్రీ రెడ్డి ప్రారంభించారు. పాల్గొన్న సంఘం నాయకులు అధికారి శ్రీ పి. సీతారామయ్య, సి. డి. పి. మరియు తెలుగుదేశం యువత కార్యకర్తలు పై కార్యక్రమాలందు పాల్గొన్నారు. (వి)

కళాశాల భవనం

కనిగిరి, ఫిబ్రవరి 2 ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి తెలుగు గ్రామీణ ఎత్తకం క్రింద భవన నిర్మాణానికి రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రారంభించారు. సభకు శాసన సభ్యుడు శ్రీ డి. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. కనిగిరి శాసన సభ్యులు శ్రీ యం. కాశిరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు, జిల్లాపరిషత్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక బ్యాంకు వీధిలో మండల తెలుగు యువత కార్యాలయాన్ని శ్రీ డి. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. (వి)

బ్యాంకు అధికారుల ఇళ్లపై సీబీఐ దాడులు

బొంబాయి, ఫిబ్రవరి 2 సీబీఐ అధికారులు ఇక్కడ బ్యాంకు ఉన్నతాధికారుల నివాస గృహాలపైన, ఇతర వ్యక్తుల ఇళ్లపైనా దాడులు జరిపారు. లక్షలాది రూపాయల మోసానికి సంబంధించి ఆరు కేసుల సందర్భంగా ఈ దాడులు జరిగాయి.

కొత్తపేట సమితిలో బయోగ్యాస్ ప్లాంట్లు

కొత్తపేట, ఫిబ్రవరి 2 స్థానిక సహకార సమితి ఆధ్వర్యంలో సమితి పరిధిలోని వివిధ బ్యాంకులు (స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఆంధ్రాబ్యాంకు బ్యాంకులతో ఇండియా, యూనైటెడ్ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు మున్నగునవి) ఆర్థికసహాయంతో, మితి అవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో బయోగ్యాస్‌ప్లాంట్లను 82మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు జిల్లా ఎస్పీడీ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ జె. అంజనేయులు అధ్యక్షత వహించారు. అగ్రో ఎంప్లాయిస్ అండ్ ఇన్వెస్టుమెంట్స్ లిమిటెడ్ జిల్లా మేనేజరు శ్రీ జి. సుబ్బారావు ఆంధ్రాబ్యాంకు రీజనల్ మేనేజరు రాజమండ్రి శ్రీ ధనుంజయరావు ఆంధ్రాబ్యాంకు పులిదిండిశాఖ మేనేజర్ శ్రీ జి. అప్పారావు, బ్యాంకుశాఖ మేనేజర్ శ్రీ జి. యస్. రాజారావు, క్యాంక్ ఆఫ్ ఇండియా వాకలపూడి మేనేజర్ శ్రీ జి. విజయకుమార్ ప్రభృతులు వేదిక నలంకరించి ప్రసంగించారు.

స్థానిక ఇన్‌చార్జి బి. డి. ఓ శ్రీ జి. సత్యనారాయణ స్వాగతోపన్యాసం చేసారు. స్థానిక సహకార సమితి ఎండుక్తి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తొలుత ఇన్‌చార్జి బి. డి. ఓ. శ్రీ జి. సత్యనారాయణ స్వాగతం పలుకగా ఆర్డీవో ఇంజనీరింగ్ వర్క్స్ అధికారి శ్రీ వి. హెచ్. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. (వి)

భీమవరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి

భీమవరం, ఫిబ్రవరి 2 భీమవరం జంక్షన్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఈ సంవత్సరం మార్చి తరువాత చేబూనుతారని దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ శ్రీ ఎం. రాజారావు చెప్పారు.

భీమవరంలో ప్రయాణీకుల సౌకర్యాలు పెంపుచేయడానికి రు. 15లక్షలు మంజూరయింది. గూడ్సు షెడ్ సౌకర్యాలు కూడా మెరుగుచేస్తారు. రైల్వే సిబ్బందికి కమ్యూనిటీహాలు నిర్మాణానికి ఒక లక్షరూపాయలు మంజూరు చేశారు.

భీమవరం—అత్తిలి—పాలకొల్లు—నర్సాపురం—తణుకు వివిధ అభివృద్ధి పథకాలు ఈ సంవత్సరం మార్చినాటికి పూర్తి అవుతాయి.

భీమవరం స్టేషను సూపరింటెండెంట్ శ్రీ ఎం. తోగారావు వివిధ కార్యక్రమాలు వివరించారు. (క)

గోపాలపురంలో ఇందిరా గాంధి విగ్రహం

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 2 ఇటీవల గోపాలపురం పంచాయతీ సమితి యాదవోలు గ్రామంలో సర్పంచ్ శ్రీ కె. వెంకటరాజు స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా శ్రీ పెదపూడి రాఘవాచారి, శ్రీ అనిస్టెటి గంగరాజు ప్రసంగించారు. రిజి కార్మికుల సంఘం తరుపున శ్రీ హనుమంతుని, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవాలు జరిగాయి.

బాలల ఉత్సవాలు ముగింపు

ఇక్కడ బి. సి. డి. సి. పి. కార్యాలయం పక్క ఆవరణలో శిశు దత్తపుత్ర ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ప్రదర్శనకు సమితి అధ్యక్షులు శ్రీ ఎ. యస్. జాన్ ప్రారంభోత్సవంజరిపారు. ప్రాజెక్టు అధికారి శ్రీమతి జి. నాగరత్నం సభికులకు స్వాగతం పలికి, నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరయిన ప్రధాన వైద్య అధికారి డా. సత్యనారాయణ, వయోజనవిద్యా ప్రాజెక్టుఅధికారి శ్రీ ఏ. సత్యనారాయణ, జిల్లాగ్రంథాలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీ టి. వెంకటరత్నం, శ్రీ రజని గంగాధర్ మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి శ్రీ ఎ. యస్. జాన్ అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వందన సమర్పణ చేశారు. (క)

మండల యువజన కాంగ్రెసు అధ్యక్షుడుగా సుధాకర్ ఎన్నిక

ఇక్కడ మండలయువజన కాంగ్రెసు సభ జరిగింది. జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు ఆ సభకు అధ్యక్షత వహించారు. జిల్లా యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. రామకిరీటపతిరెడ్డి సభను ప్రారంభించారు. ఆ సభలో శ్రీ వి. రామ్మోహనరావు, శ్రీ యస్. ఆర్. ఆర్. వెంకటపతిరాజు, శ్రీ యస్. వెంకటరావు, శ్రీ యం. గోపాలరావు, శ్రీ ఏ. శాంతారావు, శ్రీ ఎ. యస్. జాన్, శ్రీ యస్. కె. వి. ఆచారి, శ్రీ యం. సత్యనారాయణ, శ్రీ జి. సురేష్‌కుమార్, శ్రీ కె. రామ్మోహనరావు ప్రభృతులు ప్రసంగించారు. ఆ సందర్భంగా జరిగిన ఎన్నికంలో మండల యువజనకాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా శ్రీ యస్. సుధాకర్ ఎన్నికయ్యారు. (క)

మాజీ సైనికుల నిరాహారదీక్ష

చీరాల, ఫిబ్రవరి 2 ప్రభుత్వ భూములు మాజీ సైనికులకు పేటాయించడంలో ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నందుకు నిరసనగా చీరాల ఎరిసిపాలెం గ్రామాల మాజీ సైనికులు సిరిసన ప్రదర్శన జరిపి అనంతరం జనవరి 26 నుండి ఆమరణ నిరాహారదీక్ష శిబిరాన్ని స్థానిక మండల కార్యాలయమందు ప్రారంభించారు.

రిటైర్ అయిన సైనికులు అనుభవిస్తున్న దుర్భర జీవితాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి వెంటనే తమ కోర్కెలను పరిష్కరించవలసిందిగా వారు కోరారు. చీరాల పరిసర గ్రామాలలో గల దాదాపు 300 మంది సైనికులు ఈ ఉద్యోగంపులో పాల్గొన్నారు.

ఒక విజ్ఞప్తిని పత్రాన్ని మండల కార్యాలయం వారికి సమర్పించారు. ఆమరణ నిరాహారదీక్ష శిబిరంలో శ్రీయుతులు ఎ. వెంకటేశ్వర్లు, ఎం. యోహాన్, యూసూఫ్‌ఖాన్, జి. కృపారావు, కె. లక్ష్మణరెడ్డి, శ్రీమతి జి. సౌదామిని, జి. దయామణి, వి. లక్ష్మి, కె. ధరతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మాజీ సైనికుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. శంకరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చీరాల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ ఎం. రామయ్య అధ్యక్షత వహించారు. (క)

సత్యనారాయణపురంలో వ్యవసాయ పరపతి సంఘ భవనం

భద్రాచలం, ఫిబ్రవరి 2 కొనసాగుతున్న ఉపసభాపతి శ్రీ ఎ. వి. సూర్యనారాయణ చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో 1.39 లక్షల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఎటపాక కొత్తగూడెం ఎం. ఎల్. ఏ. శ్రీ కోనేరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రైతు సంఘ అధ్యక్షుడు శ్రీ దాట్ల నీలాపతిరాజు ప్రసంగిస్తూ ఈ ప్రాంతములో వున్న రాతిపేరు ప్రాజెక్టు, ఎత్తిపోతల పథకాలు, జి. టి. డి. ల ద్వారా జరిపించవల్సిందిగా కోరారు.

శ్రీ కడియం సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

తదుపరి శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు తెలుగు గ్రామీణ ఎత్తకం పనులను ప్రారంభించారు.

అలహీన వర్గాలవారికి పట్టాలు పంపిణీ

పెద్దాపురంలో గుమాస్తాల సంఘం

పెద్దాపురం, ఫిబ్రవరి 2 స్థానిక సూపర్‌బజార్ మరియు షాపుల గుమాస్తాల సర్వసభ్య సమావేశం శ్రీ మావూరి వీర్రాజు అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ మావూరి వీర్రాజు, ఉపాధ్యక్షులు శ్రీ దొడ్డిపట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ కాసూరి కనకం కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. సత్తార్, కోశాధికారి శ్రీ ఎస్. రంగనాథ్. మరికొందరు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. చివరలో శ్రీ కాసూరి కనకం వందన సమర్పణ చేశారు. (క)

ఏలేశ్వరంలో యువకుని హత్య

పెద్దాపురం, ఫిబ్రవరి 2 ఏలేశ్వరంలో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు అల్లిమిల్లి నాగేశ్వరరావు అనే 25 ఏళ్ల యువకుడ్ని హత్యచేశారు.

ఆ తరువాత అశవాన్ని ఓలేటి కొండయ్య రైస్‌మిల్లు అరుగుమీద ఎడి పేసిపోయారు. హత్యకు గురైన యువకుడు రాంపాడుమిల్లులో పనిచేస్తున్నాడు. శ్రీ సంబంధ కారణాలే ఈ హత్యకు కారణాలని భావిస్తున్నారు. ప్రత్తిపాడు సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు. రైస్‌మిల్లు వాచ్‌మన్‌ని మాత్రం అరెస్టు చేశారు. (క)

భీమవరంలో పెద్ద ప్రయివేటు ఆసుపత్రి

భీమవరం, ఫిబ్రవరి 2 మద్రాసులో అప్పోలో ఆసుపత్రి వంటి ప్రయివేటు ఆసుపత్రి ప్రజల విరాళాలతో భీమవరంలో ఏర్పాటవుతుందని పార్లమెంటు సభ్యుడు శ్రీ భూపతిరాజు విజయకుమార్ చెప్పారు. దీనికి అరుకోట్ల వ్యయం అవుతుంది. ఈ విషయంలో చాలమంది దాతలు ముందుకు వచ్చారు. నివుణులు ఆసుపత్రి ప్లానును తయారు చేశారు. ఈ బృహత్ కార్యక్రమంలో ప్రతివారు సహకరించాలని ఆయన కోరారు. (క)

శ్రీ పి. హెచ్. శేషారావు, పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తి ప్రసంగించారు.

ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి నందుల సుశీలాదేవి శిబిరాన్ని నిర్వహించారు. (క)



ఎస్. వి. యు. సెనెట్ సభ్యునిగా ఎన్నికైన కె. శ్రీధర్ రెడ్డి (నెల్లూరు వి. ఆర్. కాలేజ్)

భూసేకరణ ప్రకటన

ఆర్. సి. నెం. హెచ్ 2/168/85 తేది. 24-11-85

1923 వ సం॥ (38)వ నెం. చట్టము మరియు 1976వ సం॥వు (22)వ నెం. ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894 వ సం॥వు నెం. (1) భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1) క్రింద జారీ చేయబడిన ప్రకటన

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలము యొక్క నడిమితండా శివారు హైదర్‌సాయిపేట గ్రామములోని ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగ నిమిత్తం అనగా దళితవర్గముల వారికి ఇండ్లస్థలముల కొరకై అవసరమని ఖమ్మంజిల్లా కలెక్టరుగారు భావించినందున 1933వ సం॥వు (38) వ భూసేకరణ చట్టము ద్వారా మరియు 1976 సం॥వు (22వ నెంబరు) (ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా మార్పుచేయబడిన 1894వ సం॥వు నెం (1) భూసేకరణ చట్టం సెక్షన్ 4 (1) అనుసరించి ఇందుకు సంబంధించిన వారందరికి తెలియగలందుకు ప్రకటించదగినది

మరియు ఖమ్మం జిల్లా కలెక్టరుగారు మండల రెవిన్యూ అధికారి తిరుమలాయపాలెం మండలము గారిని, వారి నియోగిని మరియు ఎవరినైనా ఈ చట్టము యొక్క సెక్షన్ 4 (2) క్రింద అధికారములను ఉపయోగించుటకు యిందుమూలముగా అధికారములు ఇచ్చినారు. ఈ చట్టము యొక్క సెక్షన్ 5 ఎ క్రింద కలెక్టరు విధులు నిర్వర్తించుటకుగాను పదవ చట్టము సెక్షన్ 3 (సి) క్రింద మండల రెవిన్యూ అధికారి, తిరుమలాయపాలెం గారిని ఖమ్మం జిల్లా కలెక్టరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : ఖమ్మం మండలము : తిరుమలాయపాలెం

గ్రామము : నడిమితండా శివారు హైదర్ సాయిపేట

భూమియొక్క వివరము మాగాణి/మెట్ట	సర్వేనెంబరు సబ్‌డివిజన్ నెంబరు	పట్టాదారు/ అనుభవదారు	సుమారు విస్తీర్ణము ఎ కుం
1	2	3	4
మెట్ట పట్టా భాగము	సర్వే నెంబర్లు 219	వున్నం వెంకయ్య పట్టాదారు. వున్నం వెంకయ్య అనుభవదారు	2-20

[సం.] ఆర్. హెచ్. ఖ్వాజా,
ఖమ్మం జిల్లా కలెక్టరు

కలెక్టరువారి కార్యాలయము, విశాఖపట్నము

జిల్లా కలెక్టరు వారి కార్యావర్తనములు
ఆర్. పరి నెం. 170/85 తేది. 27-1-86.

5 - ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన ఎ 4-03 సెంట్లు/హె 1-63.0 ల్లు విస్తీర్ణముకల భూమి ప్రజాహిత కార్యములకు అంటే అలహీనవర్గములవారికి ఇండ్ల స్థలములు మంజూరు నిమిత్తము అవసరమై వుందని, భూసేకరణ చట్టములోని 3. 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవిన్యూ అధికారి, అనకాపల్లి వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తర్వులను జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు ఆ చట్టములోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1)/(2)వ ఉప విభాగము క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరువారు ఆ చట్టములోని 9వ విభాగపు (1) వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసు ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకొనవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి అనకాపల్లి వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకొనవచ్చును

షెడ్యూలు

జిల్లా : విశాఖపట్నం గ్రామము కుంచంగి మండలము : అనకాపల్లి

సర్వే నెంబరు మరియు సబ్‌డివిజన్	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	విస్తీర్ణము ఎ కుం
283/2ఎ	రైతువారి మెట్టు	1 వల్లెల సత్యన్నారాయణ తండ్రి లక్ష్మీనారాయణ	1-00
		2 వల్లెల సత్యారావు తండ్రి సత్యము	
283/2బి	"	1 వల్లెల కృష్ణ తండ్రి సూర్యనారాయణ	1-00
		2 వల్లెల సోమునాయుడు తండ్రి సూర్యనారాయణ	
283/2సి	"	1 వల్లెల అప్పారావు తండ్రి పరమేశ్వరి	1-00
		2 వల్లెల అప్పారావు తండ్రి అప్పలస్వామి	
283/2డి	"	పోలరౌతు శీతారామయ్య తండ్రి నాయుడమ్మ	1-03
		మొత్తం :	4-03

(సం) కె. వి. రావు,
కలెక్టరు, విశాఖపట్టణము

కలెక్టరువారి కార్యాలయం, విశాఖపట్నం

కలెక్టరువారి కార్యావర్తనములు రి క నెం 33/85 ఇ 3
తేది - 6-7-85

నమూనా 2-ఎ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923 వ సం 38వ చట్టంచేత సవరించబడిన 1894 సం వు భూ అధిగ్రహణ చట్టం నెంబరు 4 ననుసరించి

విశాఖపట్నం జిల్లా, కోటపూరట్ల మండలం చెర్లోపాలెం శివారు లక్ష్మీపురం గ్రామములో నున్న తాదిపిన సదుపాయించిన షెడ్యూలుదాఖలా భూములు ప్రజాప్రయోజనమునకై బలహీనవర్గముల వారికి ఇండ్లస్థలముల ఏర్పాటుకై కాలనీయనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దాచిచినందున 1923వ సంవత్సరపు 38వ చట్టమువలన సవరించబడిన 1894వ సం వు భూ అధిగ్రహణ చట్టము నెంబరు 4(1) నిబంధనల ననుసరించి యిందుకు సంబంధించిన యావన్మందికి యిందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

సర్వీసట్నం సబ్‌కలెక్టరు వారికి, వారి సిబ్బందికి, ఎవరివారలకు ఈ భూముల అధిగ్రహణమునకై సెక్షను 4 (2) క్రింద యివ్వబడిన అధికారములను వినియోగించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారిచే అధికారమివ్వబడినది

భూ అధిగ్రహణ చట్టము సెక్షను 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు సర్వీసట్నం సబ్‌కలెక్టరు వారిని సదరు చట్టము సెక్షను 5-ఎ క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు నియమించిరి

షెడ్యూలు

జిల్లా విశాఖపట్నం మండలము కోటపూరట్ల
గ్రామము చెర్లోపాలెం శివారు లక్ష్మీపురం

సర్వే నెంబరు మరియు సబ్‌డివిజన్ నెం	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	విస్తీర్ణము ఎ కుం
270/2	మెరక	నల్లబిల్లి లింగయ్య	0-71
275/1పార్టు	"	నల్లబిల్లి లింగయ్య	0-20
275/2ఎపార్టు	"	నల్లబిల్లి అప్పన్న	1-00
275/3ఎ	"	నల్లబిల్లి లింగయ్య	1-90
		మొత్తం :	3-81

(సం.) కె. వి. రావు,
కలెక్టరు, విశాఖపట్నం

కలెక్టరు వారి కార్యాలయము - విశాఖపట్నము

జిల్లాకలెక్టరువారి కార్యవర్తములు ఆర్. పరి 362/84 ఇ1
తేది : 27-1-86

భూసేకరణ ప్రకటన

నమూనా 2-ఎ

1983 సం॥ 38 వ చట్టము వలన సవరించబడిన 1894 వ సంవత్సరపు భూ అధిగ్రహణ చట్టము 6వ సెక్షను క్రింద రూఢి ప్రకటన.

ప్రజా ప్రయోజనముకై అనగా వెనుకబడిన తరగతులు మరియు అర్థికముగా వెనుకబడిన తరగతులవారికి ఇంటి నివేశనముల నిమిత్తం సుమారు యి 4-83 ల్లు విస్తీర్ణముగల ఈ దిగువ వివరించిన షెడ్యూలు ద్వారా భూములు కావలసియున్నవని 1923 సం. 38వ చట్టము వలన సవరించబడిన 1894 వ సంవత్సరపు భూ అధిగ్రహణ చట్టము 6వ సెక్షను క్రింద (ఆంధ్రప్రదేశ్) ప్రభుత్వము ఇందుమూలముగా రూఢిగ ప్రకటించదమయినది

సదరు చట్టముమొక్క 3వ మరియు 7వ సెక్షనుల క్రింద మండల రెవిన్యూ అధికారి, రావికమతం వారిని సదరు చట్టముక్రింద కలెక్టరువారి విధులను నిర్వర్తించుటకు నియమించదమయినది. మరియూ సదరు భూములను అధిగ్రహణ చేయుటకు ఆదేశించదమయినది సదరు చట్టము యొక్క 17వ సెక్షనులోని (1) (2) సబ్ సెక్షను క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు సదరు చట్టము యొక్క 9 (1) సెక్షను నందు ఉదహరించిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 దినములు తర్వాత తక్షణమే సదరు భూములను స్వాధీనపరచుకొనవచ్చునని ఆదేశించదమైనది.

సదరు భూములు నమూనా పటమును కార్యాలయపు పనివేళలయందు ఎప్పుడైనను పరిశీలన నిమిత్తము మండల రెవిన్యూ అధికారి, రావికమతం వారి కార్యాలయములో నుంచడమయినది.

షెడ్యూలు

జిల్లా విశాఖపట్నం గ్రామం : కొత్తకోట శివారు వాడ్మవరం
మండలం రావికమతం

సర్వే నెంబరు మరియు సబ్‌డివిజన్ నెం	విస్తీర్ణము	భూమియొక్క వర్గీకరణము	భూస్వామి పేరు/ అనుభవదారు పేరు
1	2	3	4
485/2ఎ	0-14	మెట్ట	గల్లా అచ్చియ్య కు॥ రామునాయుడు
485/2డి	0-18	"	గల్లా పోతురాజు కు॥ వెంటయ్య
485/3సి	0-05	"	గల్లా కొండ కు॥ బలరాం
485/3డి	0-16	"	గల్లా పోతురాజు కు॥ పోతురాజు
485/3ఇ	0-07	"	గల్లా పైడితల్లి కు॥ స్వామినాయుడు
485/3ఎఫ్	0-30	"	నిరిసాల రాములు కు॥ వెంకునాయుడు
485/3జి	0-38	"	గల్లా కొండ కు॥ బలరామ్
485/3హెచ్	0-99	"	గల్లా పోతురాజు కు॥ పోతురాజు
485/3ఐ	0-48	"	గల్లా పైడితల్లి కు॥ అయ్యన్న
485/3జె	0-20	"	గల్లా పైడితల్లి కు॥ స్వామినాయుడు
486/1ఎ	0-12	"	గల్లా అచ్చియ్య కు॥ రామునాయుడు
486/1బి	0-12	"	గల్లా అచ్చియ్య కు॥ దేముడు
486/1సి	0-22	"	గల్లా అప్పలస్వామి కు॥ నాగులు
486/1డి	0-12	"	గల్లా గడ్డియ్య కు॥ దేముడు
486/1ఇ	0-15	"	గల్లా గడ్డియ్య కు॥ రాజు
486/1ఎఫ్	0-48	"	గల్లా రామన్న కు॥ దేముడు
486/1జి	0-27	"	గల్లా అచ్చియ్య కు॥ రామునాయుడు గల్లా అప్పలస్వామి కు॥ నాగులు
486/1హెచ్	0-40	"	గల్లా పోతురాజు కు॥ వెంటయ్య
		మొత్తం	4-83

[సం] కె. వి. రావు,
కలెక్టరు, విశాఖపట్నం.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938–1972.

ఒడులేయవి యొనరించిన సరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. పౌషమాస బ. నవమి : సోమవారం
1986వ సం. ఫిబ్రవరి 3: సోమవారం. బ. నవమి : సా. 7-08.
విశాఖ : వ. 9-56. వర్జ్యం: వ. 1-42 మొదలు 3-12 వరకు.
1986 వ సం. ఫిబ్రవరి 4 : మంగళవారం. బ. దశమి : సా. 4-55.
అనూరాధ: వ.8-28. వర్జ్యం: వ. 1-42 మొదలు 3-12 వరకు.

శ్రీ క్రోధననామ సం. పౌషమాస బ. నవమి : 3-2-1986 సోమవారం

ఉత్తరకాండ

-యామినీబాలపద్మనాభస్వామి

8 వ సర్గ

మాల్యవన్తుం విక్షిప్తశక్తిస్తథా కృతస్వనా
హారేణరని బ్రహ్మ మేఘవైవ శత హ్రదా 10

మాల్యవంతుడు ప్రయోగించినశక్తి గణగణలాడే గంటలతో పెనుమంటలతో వచ్చి విష్ణువు వక్షన తాకింది. కాదువచ్చాపై మెరుపులాగా ఉన్నది.

తతస్తామ్ పరోక్ష్యాస్త్ర శక్తిం శక్తి దరప్రియ :
మాల్యవంతం పమర్దిష్య విశేషాయాయుధహేతిణ ; 11

విష్ణువు ఆ శక్తిని అలాగే తీసి గురిచూసి మాల్యవంతుని మీదికి విసిరాడు.

స్కందోర్ప్యుష్టే సా శక్తిః గోవిందకర విస్పృతా
కాంక్షంతీ రాక్షసం ప్రాయాత్ మహోల్కేవాంబరాదలమ్ 12

కుమారస్వామి విడిచిన శక్తిలాగా విష్ణువు చేతి నుంచి వెలువడి వచ్చిన ఆ శక్తి అంబరాదలమును తాకిన మహోల్కలాగా మాల్యవంతుణ్ణి రూపుమాపాలని మహా వేగముతో మీదికి వచ్చింది.

[స. శేషం]

దినఫలం

5-2-1986 సోమవారం. శక సం. 1907 - మాఘం - 14

మేషం పోగొట్టుకొన్న వస్తువులు సమకూర్చుకోగలుగుతారు. వాహన పదుపాయం కొందరకు అమకోకుండా సమకూడుతుంది. కొందర సేవ కొందరకు తప్పదు.

వృషభం స్థితి యందు, ఉద్యోగమందు స్వల్పంగా పెంపు చేకూరుతుంది. క్రితం కనిపించిన చిక్కులు తొలగుతాయి. అయినా హుషారుగా ఉండక తప్పదు.

మిథునం ఒకానొక విషయంలో ఎలా పందరించాలో ఎవరికి అర్థ యింబాలో తెలియక తికమక పడుతారు. కొంత విముగు కూడా వంకవం.

కర్కాటకం ధనలబ్ధి, కళాప్రావీణ్యత కానించుటకు అవకాశం గల సమయం అన్నల మండి ప్రమాద వార్త అందవచ్చు- కొందరకు ఆరోగ్యం ప్రమాదం తప్పకపోవచ్చు.

సింహం రాజకీయంగా మీ ప్రయత్నాలు సాగిపోవు. అనుకొనేదొకటి, వెరపేర్పగలిగేదొకటి, విద్యార్థులకు, కళాప్రావీణ్యత గల వారికి ఉత్తమ దినం.

కన్య అనుకొన్న రీతిగా ఒకానొక వ్యవహారం అనుకూలంగా సాధించుకోగలుగుతారు. ఉత్తముల స్నేహం లభ్యంకాగలదు. అదాయమున్నది.

తుల వ్యాపారం సాపీగా సాగిపోతుంది. అనుకోకుండా మిత్రులో, బంధువులో యింటికి రాగలరు. విశ్రాంతికి అవకాశం లేకుండా యిబ్బంది పడుతారు.

వృశ్చికం ఏపని ముందు చేయాలి ? ఏది వెనుక ? అని సందేహంలో పడి కాలం వృథా చేస్తారు. మూడవ వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. రద్దా సేయన్నది. గ్రహించండి.

ధనుస్సు వ్యాపారం బాగా సాగిపోతుంది. లాభదాయక వ్యవహారాలందు తోడ్పాటు. ఉద్యోగ రీత్యా మేలు పొందటం. మాటకు విలువ పెరగడం దిన లక్షణం.

మకరం ఎంతో దూరమున్నండి మిత్రులో బంధువులో లేక పరిచితులో యింటికి రాగలరు. గుణవంతులతో స్నేహం అదరటంతో లాభదాయకమనే గ్రహించాలి.

కుంభం వ్యవహారం సానుకూలం చేసి కొనుటకు ఉత్తమ దినం. వరుల హస్తగతమైన డబ్బును జాగ్రత్తపరిచేందుకు చేసికోలేదు. గమనించి మెలగండి.

మీనం అవసరానికి డబ్బు అందక పోవటంతో తికమక పడుతారు. అవసరమైన వ్యయం పెంచబడుతుంది. ఇష్టకార్యం వ్యర్థం కావటం గమనిస్తారు. అయినా క్రమించక తప్పదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



వ్యవసాయ కార్మికుల స్థితిగతులు

భారతదేశం వ్యవసాయిక దేశం.

మన ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగానికి తగిన ప్రాముఖ్యత ఉంది. వ్యవసాయ ఉత్పత్తికి మూల కారకులైన శ్రామికుల స్థితిగతులను తెలిసికొనవలసి యుంటేనా అవసరం. కార్మికుల జీవన ప్రమాణం, ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన కొలదీ దాని ప్రభావంవలన వ్యవసాయ రంగంలో ఉత్పత్తి, ఉత్పాదక శక్తిని పెంచవచ్చు. ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడి ఉన్న వ్యవసాయ కార్మికులను ముఖ్యంగా రెండురకములుగా విభజించవచ్చు. (1) ఏ మాత్రం భూమి లేకుండ ఉండి భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి కట్టు బానిసలుగా ఉండేవారు. (2) కొద్దో గొప్పో భూమి ఉన్నప్పటికి. ఆ భూమిపై వచ్చేరాబడి చాలకపోవడం వలన అదనపు రాబడికోసం యితరుల భూమిపై శ్రమించి రాబడి పొందేవారు.

మన దేశంలో ఉన్న మొత్తం శ్రామికులలో 70 శాతం వ్యవసాయ రంగంలో ఉండి, ఆర్థికంగా, సాంఘికంగా అనేక యిబ్బందులను యెదుర్కొంటున్నారు. పంజాబ్ రాష్ట్రంలో తప్ప మిగతా రాష్ట్రాలన్నింటిలోను వ్యవసాయ కార్మికులు "దారిద్ర్య రేఖ" క్రింద జీవిస్తున్నట్లు నివుణుల అంచనాలు తెలియజేస్తున్నాయి. సాంఘికంగా పంను వ్యవస్థలో వీరికి తగిన ప్రాముఖ్యత, గుర్తింపు లేదు. కార్మికులు దాసులుగాను, శారీరకమైన శ్రమను అమ్ముకునే వారిగా మాత్రమే గుర్తింపు ఉంది. వ్యవసాయ కార్మికులకుతగినన్ని కార్మిక సంఘాలు లేక పోవడం వలన ఐక్యతతో కోర్కెల సాధనలో తగు స్థాయిలో బేరమాడే శక్తిలోపించి ఉంది. వ్యవసాయ కార్మికులలో నిరుద్యోగులే గాకుండా- పనిచేస్తున్న నిరుద్యోగులు (కనిపించని నిరుద్యోగులు), పాక్షిక నిరుద్యోగులు (కొంతకాలం మాత్రమే పనిచేస్తు ఉండేవాడున్నాడు. వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ రంగంలో తప్ప యితర ఉపాధి అవకాశాలు లేక పోవడంవలన ప్రచ్ఛన్న నిరుద్యోగ సమస్య కార్మికులలో ఎక్కువ శాతం నిరక్షరాస్యులు మూఢ నమ్మకాలు వారి వలోగతికి అవరోధంగా తయారయ్యాయి. ఇలాంటి పరిస్థితులను చూస్తుంటే వారి భవిష్యత్ ఎలా ఉంటుందో ఊహించడం కష్టం. అయినప్పటికీ మన ప్రభుత్వం అనేక పథకాలను నడ్డాలను, కార్యక్రమాలను అమలు పరచి వారి "బండబారిన బ్రతుకు" "బంగరు బాటలో" పయనించే విధంగా చేయడానికి అనేక విధాలప్రయత్నిస్తోంది.

భారత ప్రభుత్వం వ్యవసాయ కార్మికులలో ఉన్న దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి అనేక కార్యక్రమాలను అమలు పరచింది. 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక ద్వారా "పెట్టిదారిని నిర్మూలించడానికి కంకణం కట్టుకుంది. ఉట్టపిరుద్ధమైన పెట్టిదారిని మన దేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో ఉండేది. మద్రాసులో "పనియా" అని, ఒరిస్సాలో "హలియా" నుకియు "మలియా" అని, ఉత్తర బీహార్‌లో "బరంనియా" అని దక్షిణబీహార్‌లో "కమియా" అని, మధ్యప్రదేశ్‌లో "హర్‌వాహ"అని, ఉత్తరప్రదేశ్‌లో "సేవక్" మరియు "హాలిస్" అని అనేక పేర్లతో అనేక ప్రాంతాల్లో వుండేవాడు. ఈ పెట్టిదారికిని నిర్మూలిస్తేగాని గ్రామీణ శ్రామికులకు విముక్తిలేదని ప్రభుత్వంభావించింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం లభించడం కోసం "కనీస వేతనాల చట్టం 1948" ముందుకు వచ్చింది. మూడు సంవత్సరాల కొరకు సారి సవరించబడే యీ వేతనాలు కార్మికుల జీవన ప్రమాణం మెరుగు పడడానికి, భూస్వాముల దోపిడీ నుండి కార్మికులను రక్షించడానికి తోడ్పడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. భూములేనికార్మికుడుకొంత భూమిని కల్పించినట్లయితే అదనాదాయాన్ని పెంచుటకే. జీవన ప్రమాణాన్ని మెరుగు పరచడానికి. కృషి జరుగుతోంది. 1951 లో ప్రారంభమైన అభివృద్ధి పథకాలే "భూదాన యజ్ఞంగా. మన ప్రభుత్వం గరుడవారి ప్రారంభించిన "భూగరిష్ఠతల గరిష్ఠ పరిమితి చట్టం" మొదలైనవి పూర్తిగా కాకపోయినా కొంతవరకైనా మేలు చేకూర్చుతున్నాయని చెప్పవచ్చు. వ్యవసాయ రంగంలో పంటలపీతులో "అల్పకాలపు పండలను" ప్రవేశపెట్టి, శ్రామికులకు పనిదినాలను పెంచి, ఉపాధి అవకాశాలను మెరుగు పరచి, ప్రచ్ఛన్న, పాక్షికనిరుద్యోగ సమస్యలను తొలగించడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. పారిశ్రామిక శ్రామికులవలె వ్యవసాయ కార్మికులకు కూడ "కార్మిక సంఘాలు" యింకైనా అవసరం. ప్రస్తుత పరిస్థితులలో చట్టబద్ధమైన వ్యాయ సమ్మతమైన వారి కనీస కోర్కెలు తీరాలంటే శక్తివంతమైన సంఘాలు అవసరం. దీనికి ప్రభుత్వం కూడ తగిన ప్రోత్సాహాన్ని యివ్వవలసిన అవసరంవుంది

వ్యవసాయ కార్మికులకు పని పాట్లులేని కాలంలో ఉపాధిని పెంచడము కోసం గ్రామీణ ప్రాంతాల్లో సాంఘిక కార్యక్రమాలను (రోడ్లు వేయుట, చెరువుల సరమ్మత్తు చేయడం మొ॥) ప్రారంభించి ఉపాధిని పెంచవచ్చు. 1977లో మహారాష్ట్ర ప్రభుత్వం "ఉద్యోగ గ్యారంటీ పథకం 1977" ప్రవేశపెట్టి ప్రజల ఉపాధి అవకాశాలను పెంచడానికి నిర్ణయించింది. ఇలాంటి కార్య క్రమాలు దేశ మంతటా యుంటేనా అవసరం.

మన వ్యవసాయ కార్మికులలో సంఘాలు ఏర్పరచడంగాని అస్తిత్వంహక్కు లేకపోయినప్పటికీ, అవ్వలేదా యిబ్బందికి హక్కు లభిస్తుంది. అయిన ప్రస్తుతవలనే గ్రామీణ ప్రాంతాల్లో వెట్టిదారికిని అవకాశం ఏర్పడుతూంది మన దేశంలో 1975-77 నుండి అత్యవసర పరిస్థితి ఉన్నకాలంలోనే మన భారత ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను వరకాపాలనార్థ యిలా ప్రస్తుతనుండి రక్షించడానికి ప్రత్యేక చట్టాలను తయారు చేసింది. దీని వలన వ్యవసాయ కార్మికులకు శాపవిముక్తి కల్గింది. వ్యవసాయ కార్మికులకు ఉద్యోగాభివృద్ధికి, ప్రగతికి, మూల కారకులైన కార్మికులను ఏ ప్రభుత్వంగూడ నిర్లక్ష్యం చేయడం ప్రోత్సాహకరం కాదు. వ్యవసాయ రంగంలో "పచ్చ విప్లవం" మూలకారకుడైన సర్ఫ్రాయిడుడు గూడ "పచ్చ"గా ఉన్నప్పుడే నిత్య కళ్యాణం "పచ్చ" తోరణంగా మన వ్యవసాయ ప్రగతి ప్రతిధ్వనిస్తుంది.

...సురిమినేని అప్పలనాయుడు

బి.ఏ.లో సమస్యలు

ఆదోని ఆర్ట్స్ సైన్స్ కాలేజీలో బి ఏలో మూడు గ్రూపులున్నాయి. అవి :

బి ఏ - హిస్టరీ, ఇకనమిక్స్, పొలిటిక్స్.

బి ఏ (యం.ఇ.ఎస్)-మేథమాటిక్స్, ఇకనమిక్స్, స్టాటిస్టిక్సు.

బి.ఏ (హెచ్.పి.టి.)-హిస్టరీ, పొలిటిక్స్, స్పెషల్ తెలుగు.

హెచ్. ఇ. పి. యం. ఇ. యస్. గ్రూపువారికి మొదటి సంవత్సరం మైక్రో ఇకనమిక్స్ రెండవ సంవ మ్యాక్రో ఇకనమిక్స్ మూడవ సంవ పబ్లిక్ ఫైనాన్స్ కామన్ సబ్జెక్టులు. కాని ఈ రెండు గ్రూపులవారు మూడవ సంవత్సరం డిగ్రీకు వచ్చే ఇకనమిక్స్- స్టాటిస్టిక్సు సబ్జెక్టు - అర్థశాస్త్రం వుంటుంది. ఇది ఇంటర్ యియ స్టాటిస్టిక్సు (సంఖ్యాక శాస్త్రము)నకు పొడిగింపు చేసినది. ఈ సబ్జెక్టులో మేథమాటికల్ ఇక్వేషన్స్, ఫార్ములాలు ఎక్కువగా వుంటాయి. ఈ ఇకనమిక్స్ స్టాటిస్టిక్సు హెచ్. ఇ. పి. గ్రూపువారికి చాలా కష్టంగా వుంటుంది. ఎందుకంటే ఈ గ్రూపువారు మేథమాటిక్స్ గూర్చి గాని స్టాటిస్టిక్సు గూర్చిగాని ఏమి తెలుసుకొని వుండరు. అయితే యం. ఇ. యస్. గ్రూపువారు స్టాటిస్టిక్సు గురించి మొదటి సంవత్సరంలోనే నేర్చుకొని వుంటారు, అందులోను వారు ఈ గ్రూపుకు చెందినవారై వుంటారు. ఎటూ వచ్చి హెచ్. ఇ. పి. గ్రూపువారికి ఎక్కువ ఇబ్బంది. ఈ సమస్య గురించి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి విజ్ఞప్తి చేశాము. కాని ఇంతవరకు ఈ సమస్య పరిష్కారము కాలేదు. యూనివర్సిటీవారు ఈ సమస్యను అర్థం చేసుకొని హెచ్. ఇ. పి. గ్రూపువారికి ఇకనమిక్స్ స్టాటిస్టిక్సు పేపరుకు బదులు వేరొక పేపరు పెట్టాలని కోరుతున్నాము. ఒకవేళ ఈ గ్రూపువారికి కూడ స్టాటిస్టిక్సు గురించి అనుభవం కల్పించాలనుకుంటే ఈ క్రింద పేర్కొన్న మార్పులు చేయవలసి వుంటుంది.

డిగ్రీ మొదటి సంవత్సరంలో అర్థశాస్త్రము(మైక్రో ఇకనమిక్స్) వుంటుంది. ఈ పేపరుకు 100 మార్కులు వుంటాయి. కాని 100 మార్కులకు బదులుగా 75 మార్కులు అర్థశాస్త్రము నకు పెట్టి మిగిలిన 25 మార్కులు ఇకనమిక్స్ స్టాటిస్టిక్సుకు కేటాయించవచ్చు. ఈ మార్పు మైక్రో ఇకనమిక్స్ పేపరులోనే పార్టు "ఎ"కు 75మార్కులు అని, పార్టు "బి"కు 25మార్కులు అని పెట్టవచ్చు. ఈ మొదటి సంవత్సరంలో 25 మార్కుల కోసం స్టాటిస్టిక్స్ గురించి పరిచయం చేసి చిన్న చిన్న డయాగ్రమ్స్, గ్రాఫ్‌లు మొదలైనవి నేర్పించవచ్చు.

డిగ్రీ రెండవ సంవత్సరంలో మ్యాక్రో ఇకనమిక్స్ వుంటుంది. ఈ పేపరుకు కూడ 100 మార్కులు వుంటాయి. 100 మార్కులకు బదులు 75 మార్కులు మ్యాక్రో ఇకనమిక్స్, 25 మార్కులు ఇకనమిక్స్ స్టాటిస్టిక్సుకు బదులాయించవచ్చు. రెండవ సంవత్సరానికి ఇకనమిక్స్ స్టాటిస్టిక్సు కొరకు మొదటి సంవత్సరంలో నేర్పిన దానికంటె మరికొంత ఎక్కువగా పరిచయం చేయవచ్చు.

మూడవ సంవత్సరంలో మొత్తం మొదటి సంవత్సరం మరియు రెండవ సం॥ నేర్పిన దానికంటే మరి ఎక్కువగా అంటే అపుడు ఇకనమిక్స్ స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా సవరేటుగా పెట్టవచ్చు. ఈ విధంగా చేయడంవల్ల హెచ్.ఇ.పి గ్రూపు విద్యార్థులకు చాలా సులభంగా ఇకనమిక్స్ స్టాటిస్టిక్స్ అర్థం అవుతుంది.

ఈ విధంగా విభజించడంవల్ల మరియొక సమస్య ఏర్పడుతుంది. అది ఏమంటే, హెచ్. ఇ. పి. మరియు యం. ఇ. ఎస్. గ్రూపువారికి మైక్రో ఇకనమిక్స్ మ్యాక్రో ఇకనమిక్స్ వరీక్ష పేపరు ఒకే రకంగా వుంటుంది. పైన చెప్పిన విధంగా మార్పు చేస్తే యం. ఇ. ఎస్. గ్రూపు వారికి మంచిది అవుతుంది. ఎలా అనగా ఈ గ్రూపువారు మొదటి సంవత్సరంలోనే స్టాటిస్టిక్సు నేర్చుకుంటం వుంటారు. ఈ సమస్యకు మంచిదైన పరిష్కారం ఏమంటే మైక్రో, మ్యాక్రో ఇకనమిక్స్ పేపర్లు ఈ రెండు గ్రూపులవారికి వేరు వేరుగా పెట్టాలి. హెచ్.ఇ.పి. గ్రూపువారికి మొదటి రెండు సంవత్సరాలలో మైక్రో మ్యాక్రో ఇకనమిక్స్ మరియు ఇకనమిక్స్ స్టాటిస్టిక్సు పైన పేర్కొనబడిన విధంగా మార్కులను కేటాయించవచ్చు. అదే విధంగా యం. ఇ. యస్. గ్రూపువారికి మొదటి, రెండు సంవత్సరాలలో కేవలం మైక్రో, మ్యాక్రో ఇకనమిక్స్ పేపరు పెట్టాలి. మూడవ సంవత్సరం వచ్చే నాటికి ఈ రెండు గ్రూపులవారికి ఇకనమిక్స్ స్టాటిస్టిక్సు ఒకే రకంగా పెట్టవచ్చు

ఈ విధమైన మార్పు చేయడంవల్ల ప్రతి సంవత్సరం విద్యార్థులు పడే ఇబ్బందులు చాలావరకు తగ్గవచ్చు.

- ఆర్. అబ్దుల్ వాహిద్

మనవి

అయ్యా, నవంబర్ 26, 1949 లో సంతరాలు జరిగిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. అనగా ఈ 26, 1986 కు 36 సం॥లు. 1948 డిశంబరు 10 న ఐక్యరాజ్య సమితి "పారిస్" సమావేశంలో "మానవ హక్కుల పరిరక్షణ" కన్వెంషన్ 30 సూత్రాల చార్టర్‌పై 109 దేశాలతో పాటు భారతదేశం కూడా సంతకం చేసింది. దీని వలన "జీవన పరిరక్షణ హామీ హక్కు" మనకు స్థిరంగా పిల దొరుకుతుంది. వానిలో భాగాలైన "ఇష్టం అయిన పనిచేయటం" "ఉద్యోగం ఎంపిక చేసుకోవటానికి" "స్వేచ్ఛానుసారం ఎక్కడైన ఉద్యోగం చేయటం" "నచికి తగిన జీతం" నిరుద్యోగం నుంచి రక్షణ పొందటానికి (ఆర్టికల్ 23 (1) నచికి తగిన సమాన వేతనం (ఆర్టికల్ (2) అర్హోన్యాపకుల్గా రక్షణ పొందే హక్కులు పంచబడినాయి.

కాని ఈ రోజు మనం చూస్తున్న దేమిటి? తింటానికి "రొట్టె", పుండటానికి "గూడు" కట్టుకోవటానికి "గుడ్డ" లేకపోవటం ఏమి పాపము. ఎవరు, ఎలికి లకరి మ్యాలు కట్టుకోలేక మరణిస్తున్నారు ఎంత మంది! నిరుద్యోగులు "ఉద్యోగం చేసే అవకాశం" మీ అన్నదాత రాసిన కలలు తుంపుకొనుటకు ఎన్నో ఆశలతో తమ పేర్లు నమోదు చేసుకోవటంలేదు. అయినా "నిరుద్యోగ సూచీ సంఖ్య" అనాశం అంత ఎత్తుకు పెరగాలని ఉవ్విళ్ళూరు తున్నది. ఏ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్‌లో చూచి ఎంప్లాయ్‌మెంట్ నాట్లలదొంతరలుగున్నలు కువ్వలుగా ఉన్న కట్టలు మనం చూస్తున్నదే కదా! అనేక వేలమంది యువకులు "ఉద్యోగాలజీవితాలు" ఎలుకలబోట్లో వున్నాయంటే మనకు ఆశ్చర్యంగా వుంటుంది గదా! ఆశ్చర్య పడకండి అని ఎన్నో కాగ్జుల్లను "తునకలు తునకలుగా" కూడి నిదర్శిస్తే, ఎందరో తమ ఉద్యోగాలు పోగొట్టుకున్నారో తెలుసుకుంటే విదుద్యోగులు మీద జాలి వేస్తుంది ఎంతటి కతికులైనా, మనరాజకీయ నాయకులు ప్రజలిచాడు చెప్పేమాట, వాగ్దానం ఒక్కటే. అదేమంటే! "నిరుద్యోగం నిర్మూలిస్తామని" గుండెలు బాదుకుని, హొర్కాలు చాచి పురుగుని గొంతులు పిసుకుకొనువిధం వేళంగా మీటింగులిచ్చుట దానిని నమ్మినవంచితులకు మోసపోవటం యిన్నిసార్లు యిన్ని విధాల నిరుద్యోగులు ఎదుర్కొంటున్నమనంతిపల్లికి దేని అంతం అనంతో జ్ఞాపకంతో గడుపుకుంటూన్నామో మన కందరికి తెలియ స్వాతంత్ర్యం వచ్చి 35 సం॥లు అయినా, ప్రభుత్వాలు ప్రతిపాదనలు చూచిన నిరుద్యోగ సమస్య తీర్చలేక పోయినాయి. పెంచాలు పెంచేవేని, కేడిజులో ప్రవేశంగాలు కేసి, పత్రికలలో భోజనాలు వేసుకుంటున్న ఆనందోత్సాహంతో "రిపబ్లిక్ డే" ని ప్రజలు జరుపుకున్నారు అని చెప్పటం ఆత్మద్రోహంకాక మరేమిటి? అందరికి ఏవార్తైతే తింది. గూడు, గుడ్డ ఏర్పరచగల్గిన నాయకత్వం "నిరుద్యోగాన్ని నీవు ఏర్పి చెండాడే విధానం ఏర్పరుచుందో అనాదే. ప్రజలకు నమ్మైన, అసలు దమైన, అహర్నిశలరమైన "రిపబ్లిక్ డే"ని జరుపుకొనగలరు అందరకు జరుపుకునే "రిపబ్లిక్ డే" ని ఇంటివారు కన్నూరి వాడు, ఇంట్లోగబ్బిలాలు కరువు అని చందనాపుంటుంటి కనుక ఈ నాటికైనా నాయకులు దయవుంచి, నిజంగా ఈ దేశానికి, మన ప్రజలకు, మన భారతీయులకు ఎన్నో సేవ చేయవచ్చు. అందరికి ఇల్లు కాదు, గూడు, గుడ్డకి ఎన్నో ఎంపికే నని, దానిద్వారా "మానవ హక్కుల పరిరక్షణ" పై పెట్టిన సంతకానికి విలువ, గౌరవం, నిలబెడిన భారతీయులాయని రాజీవ్‌గాంధీగార్కి, రాజీవ్‌గాంధీగార్కి, జై మనవి

యలమంచిలి రమణరావు, కన్సల్టింగ్ ఇంజినీరు, ఎ.కె అండ్ ఎస్ కంపెనీ, ఉయ్యూరు

సమస్యలు

అయ్యా! నేటిదినాలలో ప్రజలలో కొందరు మూఢ నమ్మకాలను, మంత్ర తంత్రాలను నమ్ముతూన్నారు. గుండే చూడ లేదు. వాటిని ఆశ్రయిస్తే మంత్రాలను చదువుతుంటే చిన్న బ్లేడు మనిషి దగ్గర పోవుటకు అయినవారు ఎందరో కలరు- ఇహపోతే మూఢ నమ్మకాలు మనకు లేదనిచెప్పటానికి ఎందరెతూరో ఉదాహరణలు- గేనూ మొన్నటి వరకు ఇవి అంటే నమ్మేవాడిని కాను- కొన్నికొన్ని సంఘటనలు, అనుభవాలు చెప్పనవి వింటే నమ్మ బుద్ధి వేస్తుంది. అసలు ఇవి ఉన్నాయా లేవా! అన్న ఏ సందేహము అనుకుంటున్నట్లు. ఎద్దులు మన కప్పుడికానుకుంగా తెలియజేయప్రార్థన,

దామెర్ల రామసింహరావు, కొండపల్లి

పరమత సహన మిదేనా?

అయ్యా, రోమన్ కథోలిక్ క్రైస్తవ మతాధిపతులైనా పోప్ జాన్ పాల్ మన దేశంలో పర్యటించుటకు అహ్వానించి నందుకు కొందరు హిందూ మతాధ్యక్షులు, మతాలిమనులైన కొంతమంది హిందువులు ప్రభుత్వం పట్ల తమనిరసనను వ్యక్తం చేయుచున్నారు. పోప్ క్రైస్తవులలోని ఒక పెద్ద శాఖాధిపతి మాత్రమే గాక, వాటికన్ స్టేటునకు అధిపతి కూడా "వాటికన్" ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల చిన్నరాజ్యం. దాని అధిపతి పోప్. మన రాష్ట్రంలోని హిందూమత పీఠాధిపతులు తిరుపతి దేవస్థానంనకు కూడా అట్టి ప్రభుత్వమే కల్పించాలని మన ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు తమ వాంఛను వెలుబుచ్చి వ్యక్తపరచియున్నారు. వారి మాటను మన నాయకులే సరి వ్యతిరేకించి యున్నారుకూడా. ఒక మతాధిపతిగా కాక, ఒక స్వతంత్ర రాజ్యాధిపతిగా పోప్‌గారిని మన దేశమున కాహ్వానించుటలో మన ప్రభుత్వం తప్పు చేయలేదు. పైగా పోప్‌గారు మన ప్రధాని విమర్శనం మన దేశం కాదనడం లేదు. మంచి కయమెందుకు : "మత సహనానికి హామీయేయ మేము" అంటూ గొప్పలు చెప్పుకునే వారు ఇంత మంచి నాయకులు అనుకూలానికి అభ్యంతరాలా, అడ్డంకులు తెచ్చుటం బొత్తిగా కవ్వించుట.

వి. మంచిరావు, మెంటేవారి కోట భీమవరం.

లేఖలు

రేపటి సినిమా

రచయిత: రావి కొండలరావు

ఇచ్ఛాపురపు రామచంద్రం

[గత సంచిక తరువాయి]

27 "ఎవడు మీడు ?" అడిగాడతను.

"ఇవర్సన్... నాగరికతతో విసిగిపోయి విశ్రాంతి కోసం వచ్చాను."

"మార్గరేట్... నేనూ ఇవర్సన్‌లాగే..."

"వెల్‌కమ్ ఫ్రెండ్..." అతను ఆహ్వానించాడు. అ ఐదారుగురూ చిరిగిపోయిన బట్టలలో ఉన్నారు. గెడ్డాలూ జుత్తూ పెరిగి ఉన్నాయి. స్నానం చేసి ఎన్నాళ్ళయిందో!

"ఇప్పటికేనా నాగరికత ఎంత ఎండమావో గ్రహించారు. గుడ్!" అంటూ వాళ్ళు మా మీదపడి మా బట్టలు కొంచెం చింపి అసహ్యంగా దూరి పారిపోతాడు. "ఫ్రెండ్స్!...నాగరికతంటే మనిషికి ప్రధాన శత్రువు. అది మనిషిని నుజవడ నివ్వదు. మొదటికి శాంతి ఉండకుండా ఎప్పటికప్పుడే ఏవేవో సమస్యలు తెస్తూంటుంది. మనిషిని విశ్రాంతి తీసుకోనివ్వకుండా పరుగులు పెట్టిస్తూంది. వేగంతో కూడిన జీవితం కంటె మనిషికి మరేమీ శాపమక్కరలేదు. మీరే ఆలోచించండి. మనం అమెరికన్లం...నాగరికతకు పెద్ద పేదువర్ధనాళ్ళం-నిజంగా బుమెరాన్ కంటె కాని. రెడ్ ఇండియన్స్ కంటె కాని...ట్రైబల్‌మన్ కంటె, కాని ఏ అనాగరికుల కంటె కాని నిజంగా హాయిగా ఉండగలుగుతున్నామా? అత్మవంచన చేసుకోకుండా ఆలోచించండి. ఈ విషయంలో మీకేమయినా సందేహాలుంటే- ఇర్విన్ వాల్ వానిన త్రి సైరన్స్ చదవండి-నాగరికులమని విర్రవీగుతున్న మనం- ఎన్ని విషయాలలో ఎంత వెనుకబడి ఉన్నామో!"

"అలాగే" అన్నాడు జవర్సన్. మళ్ళీ కలుస్తాం,

"మీకు మా వార్న్ బుట్ ప్యాకసు.. మా సంస్కృతి అర్థం కావాలని మీరు మాలో చేరాలని కోరుకుంటున్నాం. గాడ్ బ్లెస్ యు"

"థాంక్యూ" చెప్పి జవర్సన్ వెంట కదిలాను. కొంచెం దూరంలోనే మరొక గుంపు. "హరేరామ హరేరామ...హరేకృష్ణ హరేకృష్ణ" అంటుంటే. హరి ఓం తత్సత్-ఓం-హరిఓం-"

దగ్గరగా వెళ్ళాము. వాళ్ళు సుమారు పదిమంది వరకూ ఉన్నారు, కాషాయ వస్త్రాలు నడుముకి మాత్రం చుట్టుకున్నారు. అందరూ అత్తు తీసేశారు. గెడ్డాలు మాత్రం పెంచారు. నలుసుగైడుగురికి ఒక్కొక్కరు- రంగుసూత్రం... దాని నుంచి గొట్టాం. హుక్కాగొట్టాన్ని ఒక్కొక్కరూ అందుకుని పీలుస్తూ చిదానందంలో తేలియాడుతున్నట్లు కళ్ళు మూసుకుంటున్నారు. మళ్ళీ... కొంచెంసేపటలోనే కళ్ళు తెరచి... "హారామ్ ... హరేక్రిష్ణ్... హరహర మహాదేవ్... శంభో శంకర్..." జవర్సన్ తనని నిన్నూ పరిచయం చేశాడు వారికి. తనతో తెచ్చిన ఆకు (రంగు బాణాలు) వారికి కానుకలా సమర్పించాడు. విశ్వాసంగా వాళ్ళందరూ అమెరికన్లే. సందేహంలేదు. "ఇక్కడ వ్రతిక్రి పాలిటిక్సే. ప్రపంచంలోనూ పదుగూ బోటీయే! మనిషిని ఉన్నతుడిని చేయవలసిన చర్చిలు కూడా వాణ్ణి రాజకీయనిలయాలుగా మారిపోయాయి.

కాథలిక్ చర్చికీ, ప్రొటెస్టెంట్ చర్చికి పడదు. ఏరెండు చర్చిలూ పడదు. చర్చకాదుగా ప్రజలనాకర్షించుకుందుకూ... చీప్ పాప్యులారిటీ సంపాదించుకుందుకూ మన చర్చిలు చెయ్యని పాడుపనిలేదు. వీటిల్లో మేము విసిగిపోయాం. వీటినసహ్యించుకుంటూ... హరేక్రిష్ణ కల్చ్‌లో చేరిపోయాం, భగవంతుడొక్కడే. భగవంతుడు దాక్కోయాలకీ... పావులారిటికీ... ఓట్లకీ అతీతుడు. హరేక్రిష్ణ!..."

"ఔను. నిజమే." అన్నాడు జవర్సన్. వాళ్ళు పాటలు మొదలుపెట్టాడు. అమ్మాయిలు- అమ్మాయిలు కలసిపోతున్నారు. రంగు పీల్చేస్తున్నాడు. హుక్కా జాగేస్తున్నాడు. హరేరామ అంటున్నాడు. రాధే శ్యామ్ అంటున్నాడు. భక్తితో పరవశించి పోతున్నాడు. రంగులో మత్తెక్కిపోతున్నాడు.

నాకు కొంచెం అర్థమయింది- వీరి విప్లవం. చర్చిలు మంచిస్థాయిలో లేవు నిజంగానే. అందుకే- వాటిమీద తిరుగుబాటు చేస్తున్నారు. చెదిన- అమెరికన్ మత వ్యవస్థే వీరిలా తయారవడానికి కారణం. మధ్య ప్రాన్సెండంటల్ మెడిటేషన్ క్లాసులకి చాలా ఎక్కువ సంఖ్యలో హాజరయ్యాడట అమెరికన్లు. అలాగే హిందూ తత్వ శాస్త్రము. మతము- వీటిగురించి తెల్సుకోవటానికి అత్యధిక సంఖ్యలో హాజరయ్యారట. రజనీష్ యోగి- భారతదేశంలోకంటె అమెరికాలోనే ఎక్కువ ప్రసిద్ధుడేమో ఇదంతా- అమెరికన్ చర్చిల అనుదాత్త ప్రవర్తనవల్లనే. వాటి దవుకడాడ వర్ధతులే యువతరంలో తీవ్రమయిన అసంతృప్తినీ ద్వేషాన్నీ రగిలిందాయి చర్చిల నల్లి.

"నిజమే. మేము మీతో ఏకీభవిస్తున్నాం."

"థాంక్యూ. బాగే మీరు మాలో కలసిపోస్తారా?"

"కొంచెం ఆలోచించి..."

ఇద్దరమూ ముందుకి కదిలాం. ఈసారి ఎక్కువదూరం నడిపించాడు. మిచిగాన్ సరస్

చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిసహకారం వుండాలి - అక్కినేని

ది. 22-1-1986 ఉదయం 9-30 గంటల వేళ! అన్నపూర్ణా స్టుడియో- 3 వ ఫ్లోర్ "అదిదంపతులు" షూటింగ్‌తో కళకళ లాడుతోంది నవనట శిరోమణి, చిత్ర పరిశ్రమ పుత్రులు జయసుధ, చంద్ర మోహన్, తులసి, నరేష్‌లకు "దర్శక శేఖరి దాసరి" సూచన లిస్తోంటే- మరో వేపు కెమెరామెన్ వెల్వరాజ్ అందమైన షాట్‌లను మరింత అందంగా తన కెమెరాలోకి ఎక్కిస్తున్నారు

అదే సమయంలో—

మహానటుడు- నటసామ్రాట్, డాక్టర్ అక్కినేని (అప్పటికే పస్టషాట్ ముగించు కొని-డ్రెస్ మార్చుకొని) తెల్లని వంచె ఆ వంచెమీద మల్లెపువ్వులాంటి మరింత అందమైన తెల్లని లాల్చీ వేసుకొని మేకప్ రూములోంచి చిర్నవ్వుతో నడిచి వస్తోంటే-40 ఏళ్ళ తెలుగు తెరచిత్ర చరిత్ర తడి వస్తున్నట్టనిపించింది.

షైటింగ్ ఎరేంజ్‌మెంట్స్‌కి-షాట్స్‌కి మధ్య విరామం దొరకడంతో "నవ సామ్రాట్"తో ఇంటర్వ్యూకి సమయం దొరికింది ఫ్లోర్ బయట వుండాలో ఇద్దరం కూర్చున్నాం

ప్రశ్న . మనిషి కృషి చేస్తే మీలా నంతమాత్రానే పైకివస్తే అందరూ పైకి రావచ్చుంటారు. ఏకీకరిస్తారా - ఒకాటు ఏకీకరించడం కృషి చేసి వస్తారు "టాలెంట్" కావాలి అని వున్నవారే పైకి వస్తారు డైమండ్ బొగ్గులో వుండాలి. దానికి పెడగులు తిరిగే కంసాలి తనం మనలో వుండాలి కంసాలితనం మనలో వున్నంతమాత్రాన అది మెరవదు ఎదును పెట్టుకునే శక్తి కూడా వుండాలి.

ప్రశ్న . స్టూడియో అవసరతగా మీరా కించిన పలికాలేమిటి "

జవాబు పలికాలు అక్కరలేదు. హైదరాబాదులో చిత్ర పరిశ్రమ చాలా సరుకుబ్బాహకంగా వుంది. ప్రస్తుత ప్రభుత్వ విధానంలో పరిశ్రమ పక్ష మంగా చూడబడుతుందని నేననుకోవడం లేదు. ఇక్కడి పరిశ్రమకు ప్రభుత్వం సంపూర్ణంగా సహకారం అందించక పోతే ఎవరూ ఇక్కడికి రాదు వచ్చిన కొద్దిపుంటే వెనక్కి వెళ్ళిపోతారు "కార్మికులు ఇక్కడికి రాకపోతే పోయే దేమీలేదు" అని ప్రభుత్వం ఆలోచించి నంతకాలం ఇండస్ట్రీ ఎలా అభివృద్ధి చెందుతుంది? అభిమానం వుండాలి "వాదేశం-నా ఇల్లు" అనే స్వార్థచింతన వస్తాడు "టాలెంట్" కావాలి అని కావాలి రాదనను అందుకు ప్రభుత్వం తన సహాయ హస్తం అందించాలి ఇది కేవలం ధనరూపంగా మాత్రమే కాదు- మానసిక ధారణికూడా కలిగివుండాలి

ప్రశ్న ప్రస్తుతం రాజధానిలో పిల్మోత్సవాలు జరుగుతున్నాయి మీరు వెళ్ళలేదు కాని తత్సవాలకు విచ్చేసిన విదేశీ స్వదేశీ ప్రముఖులకు అన్నపూర్ణా స్టూడియోలో ఘనమైన విందు ఇచ్చారు కారణం?

జవాబు నేను అనేక దేశాలకు వెళ్ళి గౌరవాలు పొందినవాడ్ని 1972 లో తాష్కెంట్, 1976 లో నిర్మీ విలేమ్ ఫెస్టివల్స్‌లో పాల్గొని అక్కడివారిచేత గౌరవ పురస్కారాలు పొందాను. వాడు ఇక్కడికి వచ్చినపుడు తిరిగి వారికి అవకాశం. సత్కారం అంద జేయడం నా దార్యతగా భావించాను. పైగా మొదటిసారిగా హైదరాబాదులో పిల్మోత్సవం జరుగుతోంది గనుక

[ఇంకా వుంది]

-సాధన

జె. యస్. కె. కంబైన్స్ "అదిదంపతులు"లో డాక్టర్ అక్కినేని

చౌకడిపోల అవినీతి !

అమ్మనబ్రోలు, ఫిబ్రవరి 3 నాగులు వ్రంపాడు. చిన్నంగుంటూరు మండలంలో చౌకధరల దుకాణాలలో విరాటంగా, బహాటంగా సాగిపోతున్న అవినీతిని అరికట్టటానికి ప్రభుత్వం యింతవరకు ఎలాంటి చర్యలను తీసుకోక పోవడాన్ని ప్రజలు ఆశ్చర్యము వ్యక్తం చేస్తున్నారు

చౌకధరల దుకాణాల డీలర్లు తమకు వచ్చిన కోటాను సరైన సమయానికి తీసుకొని రాకుండా వెలఖరున తీసుకొని వచ్చి వెంటనే ఒకటి, రెండు రోజుల్లోనే తమ సరుకు అయిపోయినట్లు తెలియ జేయ్యడాన్ని ప్రజలు ఖండిస్తున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి మండలాధి కారులకు ఫిర్యాదులు అందచేసినా యింతవరకు దుకాణదారులు పక్షాన వంపిణీ చేయకపోవడాన్ని వారు విమర్శిస్తున్నారు

ప్రభుత్వం చౌకధరల దుకాణాల వారికి అ నెల కోటా వంపిణీకి వంపిన వ్వుడు ఎ డీలర్‌కు ఎంతవరకు వంపింది తెలియజేసే నోటీసులు అయా వంద్రాయతీ కార్డు అపీసులలో అంటించినచో ప్రజ లకు తెలియగలదా అవ్వడు పర్గ్గా వంపిణీ చెయ్యగలదు అని ప్రజలు అంటున్నారు.

యిదివరలో నియమించిన వుడ్ కమిటీలు యివ్వడు ఏమిచేస్తున్నాయి అని ప్రశ్నిస్తున్నారు

వేసిన కోటాను సక్రమంగా తీసు కొని రాని డీలర్లను రద్దుచేసి కొత్త డీలర్లను నియమించవలసిందిగా కోరుతూ విద్యాధికులను ఈ వంపిణీ పథకం ప్రవేశ పెట్టినయితే కొంతవరకైనా నిరు ద్యోగ సమస్య తీరుతుందని విద్యాధికులు అంటున్నారు (క)

చేనేత పరిశ్రమ సమస్యల ఉద్యమం

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక ఉద్యమాన్ని నిర్వ హించాలని రాష్ట్ర చేనేత కాంగ్రెస్ నిర్ణయించింది.

ఇందుకు తగిన పథకాన్ని రూపొం దించవలసిందిగా స్థానిక కాంపేట కళ్యాణ మండపంలో శ్రీ ముప్పన రామారావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ డి. విరూపాక్షంను అడ్రెంచింది

నుబూరు రెండున్నర కోట్ల మందికి స్వయం ఉపాధికల్పిస్తున్న చేనేత పరిశ్రమ మనుగడకు జాతీయ జౌళి విధానం గొడ్డలి పెట్టు వంటిదని చేనేత కాంగ్రెస్ పేర్కొంది.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కా రానికి వెంటనే తగినచర్యలను చేపట్టాలని "కాంగ్రెస్" కోరింది

రాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీసిగడకోటయ్యసంయుక్త కార్యదర్శిగా శ్రీతాళ్ళకోటివీరయ్య, శ్రీ డి. విరూపాక్షం శ్రీ బి వెంకట రామయ్య, శ్రీ ఎన్ యలమందయ్య, శ్రీ బి దాలవెంకటేశ్వర్లు శ్రీ డి. శ్రీకృష్ణ, శ్రీ డి మల్లయ్య, శ్రీ డి అప్పారావు ట్రస్టీలుగా సమావేశంలో పాల్గొన్నారు (క)

నాకూ సినిమాలలో నటించాలని వుంది

నేను కొన్ని నాటకాలలో నటించాను. నేను నటించిన పాత్రలు రామాంజనేయు యుద్ధమునందు అంజనేయుని పాత్ర విక్రమార్జున పాత్ర, దుర్యోధన మయసభ నందు దుర్యోధనుని పాత్ర నావయస్సు 20 సం॥లు.

-కె. వి. కృష్ణ.

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జగన్నాథపల్లె(పోస్టు) కర్నూలు(జిల్లా).

నాకు సినిమాలో నటించాలని వుంది నేను "సత్యం శివం సుందరం" డ్రామాలో విలన్‌గా నటించాను. ఇప్పుడు వ్రస్తుతానికి కరాటే నేర్చుకుంటున్నాను.

-ఎన్. రుద్రయ్య.

కేరాఫ్ నారాయణ, 3-4-51, పాత కుర్మవాడి, కరీంనగర్.

విద్యార్థిదశ నుండి విచిత్ర వేషాలతో ప్రారంభమై డిగ్రీ స్థాయిలో నాటికలు, నాటకములు ఏకాంకలు నటించి ప్రశంసా పత్రాలు పొందడమైనది రామన కళా నిలయం నిడదవోలు శ్రీజువ్వాది ఏకలవ్య కమ్యుణ్ణి ఆంధ్ర మిమిక్రీ కళాకారుల సంఘాన్ని స్థాపించి రాష్ట్ర నలుమూలల 500 ప్రదర్శనలపైగా ప్రదర్శించాడు ప్రస్తుతం నాటికలు నాటకాలను మిమిక్రీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నాను

-ఇ. ప్రభాకరరావు.

పబ్లిసిటీ కార్యాలయము, గోపాలపురం, వయా గో॥ జిల్లా-534316

అనేక నాటకాలలో హీరో విలన్ వేషాలు వేసియున్నాను వయస అనేకకళ దానిని కళన్నతల్లికి అరాధిస్తున్నాను. నా లోని కళను పదిమందీ చూసి నెతా దాక్ అనిపించుకోవాలన్నదే నా ఆశయము

-గుడిపాటి ఫణివిజయ కుమార్

వెంకటాపురం, (కృష్ణా). 521344

గుంటూరుజిల్లా రచయితల సభలు

నేటి సాహిత్యంలో సత్యము, అహింస సంస్కృతి పరిరక్షణ కొరవడింది నవ లల్లో శృంగారం, భయానకం ఎక్కు వైంది. వీరత్వం లోపించింది వచ్చాన్ని గ్రంథి, గద్యాన్నిగాని అవేశంతోకాకుండా శ్రీపంతో సామాన్యుడికి అర్థమయ్యే న్ని వ్రాయాలని తెలుగులెంక; అభి కర్త శ్రీ తుమ్మల సీతారామ మూర్తి, "సాంస్కృతి సమాఖ్య ఆధ్వ ర్యంలో దావల్లలో యిటీవల జరిగిన గుంటూరుజిల్లా రచయితల సభలకు ప్రారంభంచేస్తూ అన్నారు

పటకు జిల్లా అధ్యక్షులు శ్రీ రావుల వల్లి సాంబశివరావుఅధ్యక్షతవహించారు. శ్రీ తుమ్మల ప్రసంగిస్తూ ప్రథమ ఆంధ్ర మహాసభ 1913లో ఇక్కడే జరిగిం దని అన్నారు ప్రసిద్ధ కవులు పింగళి మారన, తిక్కన అప్పకవి, ఎలకూచి బాలసరస్వతి. రాయప్రోలు, జాషువా, కొప్పరపు కవులు ఈ జిల్లా వారేనని, నేటి యువకులు పెద్దల సాంగత్యంలో తమ రచనా పాటవాన్ని పెంపొందించు కోవాలని అన్నారు

శ్రీ రావులవల్లి మాట్లాడుతూ అశాం తితో నిండిన ప్రపంచానికి రచయితతమ రచనల ద్వారా శాంతి చేకూర్చాల్సిన బాధ్యతవుందని, దానికి ఇలాంటి సమిష్టి సభలు దోహదంచేస్తాయని అన్నారు

ప్రముఖ రచయిత శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు మాట్లాడుతూ పురాణాలు శృంగార రచనలు మానేసి సామా న్యుడ్ని వాడు కార్పేకన్నీడు గురించే వ్రాయాలని అన్నారు రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులు శ్రీ అడ్డేపల్లి రామమోహన రావు సాంస్కృతి సమాఖ్య ఆవిర్భావం- ఆశయాలు వివరించారు.

స్థానిక కార్యదర్శి శ్రీ యజ్ఞశ్రీ నిషే దిక పవర్తించారు శ్రీ అడ్డేపల్లి శ్రీ తుమ్మలను సన్మానించారు శ్రీమతి కోకా విమల కుమారి స్వాగతవక్త్రం సమర్పిం చారు శ్రీ ఉత్పల వరదరాజా స్వాగతం చెప్పారు

అనంతరం "రచయిత - సామాజిక స్పృహ"అనే చర్చావేదికకు శ్రీతేజస్విత అధ్యక్షతవహిస్తూ ఏ స్పృహలేని రచ నలు కూడా సమాజాన్ని ప్రభావితం చేయ గలవని అన్నారు శ్రీ జీడిగుంట వెంక ట్రావ్ వేరు సామాజిక, రాజకీయ స్పృహ కలిగిన రచనలే వస్తూవున్నా యని, కాని ప్రజల్లో మార్పును తీసుకు రాలేకపోతున్నాయని అన్నారు. ప్రముఖ కవి శ్రీ జి జ్వాలాశాస్త్రి మాట్లాడుతూ భావుకజీవితంవేరు, యదార్థజీవితంవేరు దానవామ జగత్తులో రావసంపుర్షణ లేకుండా రచనలు చేయాలన్నారు

మిసీ "సంగ్రహకవిత" గోష్ఠికి శ్రీ తేజస్విత అధ్యక్షత వహిస్తూ నేడు మిసీ కవితలకు చక్కటి ప్రచారం లభిం చిందని అన్నారు ముఖ్యఅతిథి ప్రిన్సి పాల్ శ్రీ బి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ప్రాచీన కవులు కూడా అనాటి సమాజ జీవనానికి అనుగుణంగానే కవిత్వం వ్రాశారని వేమన సుమతీ శతకకారులు చెప్పింది "మిసీ" కవిత్వమేనని, అన్నారు శ్రీ తాడులూరి దక్షిణామూర్తి సంస్కృతంలో మిసీ కవితలున్నాయని ప్రాచీన చాటువులన్నీ మిసీ కవితలేనని సోదాహరణంగా వివరించారు శ్రీ అడ్డే పల్లి భరత్‌కుమార్, శ్రీ కొల్లూరి కొమ్ని మిసీ కవితలు విన్పించి ప్రసంగించారు

"సాహిత్యంలో తెలుగు సామెతలు" అనే దర్శనీయాంశాన్ని శ్రీ బి. భగత్ సింగారెడ్డి ప్రారంభిస్తూ యువరచయిత లకు సమాజమే ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు

శ్రీ ఎ వి ఆర్ మిత్ర సామెతల్ని వినిపించిన నాటి వ్యక్తులు సమాజంలో పరిస్థితులను అనుభవించి సృష్టించి వుండ వచ్చని, అవి అన్ని కాలాల్లోనూ అంద రికీ ఉపయోగపడేవేనని అవన్నీ నిత్య సత్యాలని అన్నారు శ్రీమతి చుండూరి కళుంతలాదేవి ఎంతోమంది జీవితానుభ వాలు సామెతలుగా రూపు దాల్చాయని అన్నారు నేటి యాంత్రిక జీవితంలో సామెతలకు తగిన స్థానంలేదేమోనని శ్రీ ఎ వి పూర్ణచంద్రరావు, పి సత్య నారాయణ తమ ప్రసంగాల్లో అన్నారు.

"ప్రాచీన సాహిత్యం- వాస్తవికత" అనే గోష్ఠిని శ్రీ కోటంరాజు సత్యనారా యణ శర్మ ప్రారంభిస్తూ హితం చేకూ ర్చేదే సాహిత్యం అన్నారు. శ్రీ కె రామమోహనరాయ్ మాట్లాడుతూ ప్రాచీన కవులు అనాటి రాజుల్ని వాళ్ళ ఉంపుడు కత్తెలను, అ శృంగారాన్నిపోషించడమే తప్ప, వాస్తవికత లేకుండా పోయిందని అన్నారు ప్రముఖ కవి శ్రీ జి. జ్వాలా శాస్త్రి ఏదోకొద్ది మందికవులు తమ కవి త్వాన్ని రాజులను పొగడటానికి ఉపయో గించినప్పటికీ ఆ సాహిత్యంలో వాస్తవి కత లేకపోలేదని. ప్రాచీనసాహిత్యాన్ని లోతుగా పరిశీలిస్తేగాని, వాస్తవికత కాన రాదని అన్నారు. శ్రీమతి యు వరలక్ష్మి మాట్లాడుతూ భారతంలో వ్యాసుడు అనేక మన స్తత్వాల్ని వివరించాడని అదే ఈనాడు కూడా సమాజంలో కానవస్తుం దని భావావేశం ఎంత అవసరమో భావ సంయమనం అంతే అవసరమని. శ్రీ ఎ శివశంకరరావు, శ్రీ ఎన్ మల్లేశ్వ రావు, శ్రీ కె టి. రామానుజాచార్యులు కూడా మాట్లాడారు. కళాప్రపూర్ణ డా॥ ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ కావ్యపఠనం చేశారు

(బాపట్ల విలేఖరి)



బాపట్లలో జరిగిన గుంటూరు జిల్లా రచయితల సభల్లో పాల్గొన్న కొందరు ప్రముఖులు పైన. శ్రీ వీరాజీ, "లల్లాదేవి", శ్రీ కొట్టుపాటి గంగాధరరావు, శ్రీ జీడిగుంట. దిగువన శ్రీ యస్ వి.సత్యనారాయణ, దివి దీక్షితులు, శ్రీ పులికంటి కృష్ణారెడ్డి, పురాణపండ రంగనాథ్, జొన్నలగడ్డ సత్యనారాయణ, సి బసవయ్య, మల్లిక్, పి ఆంజనేయప్రసాద్

బాషా వ్యాసాలు

బాషా వ్యాసాలు (వ్యాస సంపుటి), డెమీ 1/8 పుటలు 112 వెల. రూ 12. గ్రంథకర్త . డా. యస్ గంగప్ప, ప్రతులకు, శ్రీమతి యస్ పార్వతమ్మ శశి ప్రచురణలు, సి-73. శ్రీనివాస్‌నగర్ కాలనీ, గుంటూరు-522 006

ఇది భాషా విషయక గ్రంథము ఎనిమిది వ్యాసముల సంకలనము. ఇవ న్నియ ఇంతకు పూర్వమే పలువి త్రికలలో ప్రచురింపబడినవే. రచయిత బహు గ్రంథకర్తలు, పరిశోధకులు, విశిష్ట అవార్డుల పొందినవారు అయిన డాక్టరు యస్ గంగప్పగారు, ఇందులోని వ్యాసములు : జానపద సాహిత్యంలోని భావ, అన్నమాచార్య, క్షేత్రయ్య సారంగపాణి పదములలో వేమన పద్య ములలో రాయలసీమ మాండలికాలు కోలాటం శ్రీనివాసరావు నాటకాలలోని అన్య దేశ్యాలు, "మాలపల్లి" నవలలోని భాషా విశేషాలు చక్కని వివరయములు ఎన్నిక ఇది గంగప్పగారు రాయలసీమ వాడు గ్రంథ భావలను రాయలసీమ మలోదనములో చూచుచున్నారు ఇట్టి దృష్టి నాకిష్టమయినది. కంటిలో పత్తి పెట్టుక చూచినాడు గంగప్ప గారి వివిధ పరిశ్రమ ప్రశంసనీయములు ఈ వ్యాసములు సామాన్య పాఠకులకు, అంతగా ఉపయోగ పడవుకాని, విశ్వ విద్యాలయ విద్యార్థి పరిశోధకులకు, బొత్సాహితులకు అ సక్తి కరములౌను. మార్గదర్శక ముగను ఉండునమటలో సందేహములేదు.

రాయలసీమ మాండలికములు అని భావించవలదు పదములు ఒకానొకప్పుడు ఆంధ్రదేశములో అంతటనుండినట్టివే ఉదా : ఎగ్గు ఏడ పదములను నన్నయ వాడినాడు. అది, ఈది ఎదపడు అను పదములను చేమకూర వేంకట కవి వాడి నాడు : అట్టిదే "ఇల్లటమను" అనుపదము "ఆగడము" హిందీ పదము కాదు సంస్కృత "యుకట" నుండి వచ్చినది. "శేలాసను" కన్నడ పదము మాత్రమే కాదు. తెలుగు పదము కూడ, నన్నయ అనుపదము సంస్కృత (పదార్థములు) నుండి ఈ పదమును వాడినాడు "సంబళము" "రాగోల"తో సంగదాను నెత్తి మీద వ్యాఖ్యలు ముద్రితాలయినవేకాని, ఈ పసంతరాజీయ వ్యాఖ్య ముద్రితమైనట్లు లేదు ఈ విషయాన్ని గ్రహించి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవాడు దీని ప్రాత్రతిని సంపాదించి, ముద్రిస్తే విద్వాంసులు శ్రీ చెలమచెర్ల రంగా చార్యులుగారిచే సంస్కరింపజేసి, చక్కగా ముద్రింపించి ప్రకటించాడు భారతీయులకేకాక యావత్ప్రపంచంలోని సంస్కృత భాషాభిజ్ఞులకు ఉపయోగించే విధంగా దీనిని దేవనాగరిలిపిలోనే ముద్రించడం విశేషం

శ్రీనివాసాచార్యులవారివ్యాఖ్యలలోని పు "సంబళము" కొట్టి దంపుడు (కర్నూలు జిల్లా)లో "రాగోల" వంటి పదమే లేదు ఈ విషయాన్ని గ్రహించి. "రాగాల" కట్టె అను మాట వ్యవహారి ములో నున్నది

-సర్దేశాయి తిరుమలరావు

అభిజ్ఞానశాకుంతలం

మహాకవి కాళిదాస ప్రణీతము కాటయ వేమ భూపాలుడు రచించిన పసంత రాజీయమనే వ్యాఖ్యమరచిం చాడు. శాకుంతలానికి అంధ్రులైన వైభవన్ శ్రీనివాసాచార్యులు, పృథ్వీం జయనగర భూపతి మన్నగు వారి వ్యాఖ్యలు ముద్రితమైనవేకాని, ఈ పసంతరాజీయ వ్యాఖ్య ముద్రితమైనట్లు లేదు ఈ విషయాన్ని గ్రహించి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవాడు దీని ప్రాత్రతిని సంపాదించి, ముద్రిస్తే విద్వాంసులు శ్రీ చెలమచెర్ల రంగా చార్యులుగారిచే సంస్కరింపజేసి, చక్కగా ముద్రింపించి ప్రకటించాడు భారతీయులకేకాక యావత్ప్రపంచంలోని సంస్కృత భాషాభిజ్ఞులకు ఉపయోగించే విధంగా దీనిని దేవనాగరిలిపిలోనే ముద్రించడం విశేషం

శ్రీనివాసాచార్యులవారివ్యాఖ్యలలోని పు రూపాయలు

కార్వరి ఎన్‌క్లేవన్స్ ప్లాట్ నెం 55 సి.&టి.కాలనీ గాంధీనగర్ హైదరాబాదు-500380

నిర్వాణం ఎర నిర్వాణం, మహా పరనిర్వాణం దివ్య జ్ఞానం, దివ్య జీవనం- అని నామానుక్రమణిక

అన్నిటా పరమహంసకి సన్ని హితుడుగా మానవీయుడు అరవిందుడు రాజకీయచైతన్యవాదిగా ఉన్న "ఘోష" వుదుచ్చేరి వచ్చి ఆధ్యాత్మిక చైతన్య సాధకుడుగా "యోగి"- అయాడు

భారతీయ చైతన్య ప్రవంతిగా ఆయన సావిత్రి భారత సావిత్రికి దివ్య జ్యోతి రూపమును సంతరించింది.

యోగం, రాజయోగం అయి సావిత్రిని సావిత్రిగా చూపించిన తాత్విక విషయం ఇంత అతిరిమూరిని దిద్దుకున్నది

ఈ గ్రంథాలలో అరవిందుడు "అశ్వ ఎతి"గా ప్రత్యక్షరమునందు ప్రత్యక్ష మౌతాడు లౌకికము పార లౌకికముగా యిలలోనే పరిణతి పొందుతుందని అయన సాధన చేసి చూపించాడు లేశోలేశమూపాధ్యక్షేళగా ఉంటుంది దానిని కొంత కాలం సాధన చేసి హృదయ గుహాకిటికుకురావాలి తదుపరి- ప్రధాన వాడి సాధనసోపాన మార్గాన సహస్రదళ చక్రమునకు చేర్చి తాను పొందే అను భూతి ఈశ్వర విభూతిగాగుర్తించే జ్ఞానం పెలుగిచ్చిందంటే జీవుడు (సాధకుడు) కృతార్థుడౌతాడు, అదే నిర్వాణప్రాప్తి దానినే పరనిర్వాణముగా అభివర్ణించ వచ్చు అరవిందునిసాధనఅదే సావిత్రిని అదే గాయత్రిని ఏకరూపజీవనసమన్వయం చేసి దర్శనమిచ్చింది కాని సావిత్రి అక్కడి నుంచి యిక్కడికి మరలి రావడం తాత్విక జ్ఞాన విజ్ఞాన పర్యవసాన పలితముగా పరమహంస అంగీకరించ లేదని తెలిసిన పెద్దలు చెప్పారు.

అరవిందుని సాధన గుణాతీత నిర్ద్వంద్వి వైభవికి పన్నిహితం అని నిదానంగా యీ గ్రంథ సంపుటిని చదివి అర్థం చేసుకోవచ్చు. అయితే తగినంత "ఓర్పు" అలవరచుకుని యీ గ్రంథాలు చదవాలి, అరకొరదుని సాధన పనలం బిస్తుందా? అని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం సాధ్యంకాదని అనిపిస్తుంది

ఉపాధ్యాయం సుప్రసిద్ధం వ్యాఖ్యని సూచనకి భారతానువాదకర్త సూత్ర ధారుడుగా గ్రాహ్యం.

మిత్రులు శ్రీ వి వి ఎల్ నరసింహ రావు శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మగారూ ఈ గ్రంథ భాగాల్లో చెప్పినది ముందు చదివి తర్వాత గ్రంథాలు చదవాలనీ అలా అయితే అసలు విషయం అర్థం అవుతుందనీ నేననుకున్నాను. మిత్రులు శ్రీ కార్వరి తెలుగు భారత కవుల అను వాదాన్ని బోలి సకలజన హృదయంగా మనై ఉన్నాది

-యామిజాల పద్మనాభస్వామి

స్వీకారం

శ్రీ॥ గోపి గరికపాటి మల్లావధాని ప్రథమ వర్ధంతి సందర్భములో శ్రీ జి శివరామకృష్ణ ప్రచురించిన సంస్మరణ సంచిక ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరింది ఎలువురు పండితుల రచనలు వున్న ఈ సంచిక వెల రూ 5-లు. ప్రతులకు వైజయంతి ప్రచురణలు ఇ డబ్ల్యు-ఎస్ 11 క్వార్టర్స్ నెం-27 మునిసిపల్‌కాలనీ, పార్శీగుట్ట హైదరాబాద్-48౬ వ్రాయాలి

* * *

శ్రీ తంగిరాల సుబ్బారావు. శ్రీ అర్వీయస్ సుందరం పంచాలకులుగా చైతన్య కవితా వేదిక ప్రచురించిన చైతన్య కవితా మకుళిత పత్రం-1 ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరింది

* * *

బరంపురం(గంజామ్) ఆంధ్ర భాషాభి వర్ధని సమాజం ప్రచురించిన అమృతో త్సవ సంచిక ఆంధ్రపత్రిక కార్యాల యానికి అందినది.

* * *

ఎమ్మెస్రావ్ సంపాదకత్వాన వెలువ డుతున్న ఆంధ్ర రైతాంగపు వక్ష త్రిక "కార్మిక్" తృతీయ అన్నదిన సంచిక ఆంధ్రపత్రిక కార్యాలయానికి అందినది.

గ్రంథసమీక్ష

సావిత్రి

అరవిందయోగి "సావిత్రి"- తెలుగు సేత 5. 6. 7. 8. 9- భాగాలు 8వ భాగం వెల రు. 15 లు. మిగతా సంపుటాలు ఒక్కొక్కటి వచ్చే వి

వధూవరుల సమాచారము ఉచితంగా ప్రతి బుధవారం ప్రకటిస్తాము.

కళ్యాణవేదిక ఉచిత సమాచారం

సమాచారం పంపేవారు ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

* వధువు/వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అక్షరాలలో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.

* వధువు/వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చేసమాచారము వాస్తవమని, ఎవరినీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి

* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడితాయి ప్రతి ప్రకటనకు ఒక దాన్ని నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించినవారికి నెల రోజులలోపు పంపడం జరుగుతుంది

* ఈ శీర్షికను కుల మత వర్గ బేధాలు లేకుండా అందరూ వుపయో గించుకోవచ్చును

* అందిన సమాచారము ప్రతి బుధవారం అని అందిన వరుసక్రమంలో ప్రకటించబడుతుంది వీటిని త్రిప్పి పంపే ప్రసక్తి లేదు కావున స్వంత అడ్రసుగల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు

* ప్రకటనకు ఏదైన అనర్హమైనదిగా తోచినవుడు వాటిని వెయ్యకుండా అవుచేసే హక్కు పత్రికకు వుంటుంది

* ఇతర/పరములైన ఉత్తరి ప్రత్యుత్తరి ములకు అవకాశం లేదు. పోటోలు పంపకూడదు

* సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తిచేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడదు

* కళ్యాణ వేదిక శీర్షిక ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల పోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము ఏ తేదీన ప్రకటన ఎడినది తెలియజేస్తు పోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక పోటో ప్రచురణార్థం" అని వ్రాసి పంపవలెను

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు .....

చిరునామా .....

..... పిన్‌కోడ్.....

స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటు సంతకం.....

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి నెం హెచ్. 2 76/85 తేది : 24-1-86

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 2-27 ఎకరాల అంతేగాని, కొద్దిఎక్కువ, లేకతక్కువగానివి స్త్రీముగిల భూమి ప్రజాహిత కార్యములకు అంటే షెడ్యూలు తెగవారి ఇంటి స్థలముల నిమిత్తము అవసరమైయున్నదని భూ సేకరణ చట్టంలోని 3. 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవిన్యూ అధికారి మధిరను నియమిస్తూ, ఆ భూమిని సేకరించే నిత్తము ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించవలసినదని ఖమ్మం జిల్లా కలెక్టరుగారు ఆ చట్టంలోని 6 వ విభాగము క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17 వ విభాగపు 1, 2 వ ఉప విభాగం క్రింద ఖమ్మం జిల్లా కలెక్టరుగారు ఆ చట్టములోని 9 వ విభాగపు (1) వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును పరిశీలించుటకు మండల కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పని వేళలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

పట్టి

జిల్లా : ఖమ్మం గ్రామము : రామచంద్రాపురం H/o జారిముడి

భూమి యొక్క వివరము సంజ్ఞ లేక పుంజ	సర్వే నెం సబ్‌డివిజన్ నెం	పట్టాదారు/ అనుభవదారు	సుమారు విస్తీర్ణము ఎ. సెం.
1	2	3	4
మెట్ట/పట్టా	72/2	పట్టాదారు : సంపసాల పుల్లయ్య అనుభవదారు : సంపసాల పుల్లయ్య సంపసాల బుర్రెయ్య	2-27
		మొత్తం :	2-27

[సం] ఆర్. హెచ్. ఖ్వాజా,
ఖమ్మంజిల్లా కలెక్టరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. నెం. హెచ్. 2/96/85 తేది : 5-9-85

1923 వ సం॥ (38) వ నెం చట్టము మరియు 1976వ సం॥పు (22)వ నెం ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా సవరణ చేయబడిన 1894వ సం.పు నెం (1) భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1) క్రింద జారీ చేయబడిన ప్రకటన.

ఖమ్మంజిల్లా, తిరుమలాయపాలెం మండలము యొక్క పైనంపల్లి గ్రామములోని ఈ క్రింది పట్టీలో చూపబడిన భూములు ప్రజోపయోగ నిమిత్తము అగాగా దళితవర్గములు వారికి ఇండ్లస్థలముల కొరకై అవసరమని ఖమ్మంజిల్లా కలెక్టరుగారు భావించినందున 1923వ సం॥పు (38)వ భూసేకరణ చట్టముద్వారా మరియు 1976వ సం॥పు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా మార్పుచేయబడిన 1894వ సం॥పు నెం (1) భూసేకరణ చట్టం సెక్షన్ 4 (1) అనుసరించి ఇందుకు సంబంధించిన వారందరికి తెలియగలందులకు ప్రకటించడమైనది

మరియు ఖమ్మంజిల్లా కలెక్టరుగారు మండల రెవిన్యూ అధికారి తిరుమలాయపాలెం మండలము గారిని, వారి సిబ్బందిని మరియు పనివారిని ఈ చట్టము యొక్క సెక్షను 4(2) క్రింద అధికారములను ఉపయోగించుకొనుటకు యిందుమూలముగా అధికారములు ఇచ్చినారు ఈ చట్టముయొక్క సెక్షన్ 5 ఎ క్రింద కలెక్టరు విధులు నిర్వర్తించుటకుగాను సదరు చట్టము సెక్షన్ 3 (సి) క్రింద మండల రెవిన్యూ అధికారి తిరుమలాయపాలెంగారిని ఖమ్మంజిల్లా కలెక్టరుగారు నియమించినారు

పట్టీ

జిల్లా ఖమ్మం మండలం . తిరుమలాయపాలెం గ్రామము . పైనంపల్లి

సర్వేనెంబరు సబ్‌డివిజన్ నెంబరు	భూమియొక్క వివరము మాగాణి/మెట్ట	పట్టాదారు/ అనుభవదారు	సుమారు విస్తీర్ణము ఎ సెం
1	2	3	4
20 పూర్తిగా		గండ్ర రామచంద్రరావు గండ్ర వీరయ్య పట్టాదారు గండ్ర మాధవరావు వగ వీరయ్య	0-27
		గండ్ర పుల్లయ్య వగ వీరయ్య గండ్ర వీరయ్య వగ రామయ్య అనుభవదార్లు	0-30
23 పూర్తిగా		గండ్ర రామచంద్రరావు వీరయ్య పట్టాదార్లు గండ్ర పుల్లయ్య గండ్ర కమలమ్మ అనుభవదార్లు	0-04 0-04
24 కొంత		గండ్ర వీరయ్య (పట్టాదారు) గండ్ర చినమాధవరావు గండ్ర పుల్లయ్య, గండ్ర వీరయ్య గండ్ర గోపాలరావు అనుభవదార్లు	0-17 1-22
25 కొంత		గండ్ర గోపాలరావు, వీరయ్య గండ్ర రామచంద్రరావు(పట్టాదార్లు) గండ్ర గోపాలరావు(అనుభవదారు)	0-08
		మొత్తం.	3-32

[సం.] ఆర్. హెచ్. ఖ్వాజా,
ఖమ్మం జిల్లా కలెక్టరు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao, at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor S Radhakrishna Phones · Business · 61247, 61248 Editorial 75667.

జిల్లాకలెక్టరు వారి కార్యాలయము - విశాఖపట్నము

జిల్లాకలెక్టరువారి కార్యనిర్వహణములు

ఆ. క. నెం 311/86 ఇ1 తేది : 10-1-86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923వ సం॥ 38 వ చట్టము వలన సవరింపబడిన 1894 వ సంవత్సరపు భూ అధిగ్రహణ చట్టము 4 సెక్షనుసరించి ప్రకటన

2-ఎ సమూనా

విశాఖపట్నం జిల్లా, చోడవరం మండలం, వెంకన్నపాలెం గ్రామములోని స్థలాలకు సంబంధించి షెడ్యూలు దాపలా భూములను ప్రజాప్రయోజనము నైతే ఇండ్లస్థలములకొరకు కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923 వ సం 38వ చట్టమువలన సవరించబడిన 1894 సం. భూ అధిగ్రహణ చట్టము సెక్షను 4 (1) నిబంధనను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి యిందుమూలముగా నోటీసు జారీచేయడమైనది

శ్రీ మండల రెవిన్యూ అధికారి చోడవరంవారికి, వారి సిబ్బందికి, పనివారలకు, ఈ భూముల అధిగ్రహణముకు సెక్షను 4 (2) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారిచే అధికారమివ్వబడినది.

యీ అధిగ్రహణ చట్టము సెక్షను 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు శ్రీ మండల రెవిన్యూ అధికారివారిని సదరు చట్టము సెక్షను 5 ఎ క్రింద కలెక్టరుయొక్క విధులను నిర్వర్తించుటకు నియమించిరి

షెడ్యూలు

జిల్లా : విశాఖపట్నం మండలం: చోడవరం గ్రామము: వెంకన్నపాలెం

సర్వేనెం సబ్‌డివిజన్ నెం.	భూమియొక్క వర్గీకరణము	అనుభవదారు పేరు	విస్తీర్ణము
1	2	3	4
517/5వ	మెట్ట	పిళ్ళరుత్తి అప్పంస్వామి	0-38 0-04
517/6వ	"	దోరి గంగయ్య కొం వెంకటస్వామి ఉరుగరు చిన్నోడు	0-34 0-10
519/1	"	సందాడు మునిలినాయుడు	0-49 0-49
519/2వ	"	సందాడు మునిలినాయుడు	2-20 1-83
		మొత్తం :	2-46

[సం] కె. వి. రావు,
కలెక్టరు, విశాఖపట్నం

కలెక్టరువారి కార్యాలయము, విశాఖపట్నము

జిల్లా కలెక్టరు వారి కార్యావర్తనములు

ఆర్. పరి. నెం. 169/85 ఇ4 తేది. 27-1-86.

5 - ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన ఎ 1-69 సెంట్లు/హె. 068.5 డ్లు విస్తీర్ణముకల భూమి ప్రజాహిత కార్యములకు అంటే బలహీన వర్గములవారికి ఇండ్లస్థలములు సంబంధము నిమిత్తము అవసరమైనదని, భూసేకరణ చట్టములోని 3. 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవిన్యూ అధికారి, అనకాపల్లి వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు ఆ చట్టములోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు ఆ చట్టములోని 17వ విభాగపు (1)/(2)వ ఉప విభాగము క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరువారు ఆ చట్టములోని 9వ విభాగపు (1) వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసు ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకొనవలసిందని కూడా ఆదేశిస్తున్నారు ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి, అనకాపల్లివారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : విశాఖపట్నం మండలము: అనకాపల్లి
గ్రామము : మంచంగి

సర్వేనెంబరు సబ్‌డివిజన్ నెంబరు	భూమియొక్క వర్గీకరణ	అనుభవదారుని పేరు	విస్తీర్ణము	భూమి యొక్క విభజన
1	2	3	4	5
264/12	రైత్వారీ మెట్ట	1 మేడిశెట్టి రాములు తండ్రి గంగన్న	0-15	006-0
		2. రొంగలి శ్రీరామమూర్తి తండ్రి సూరి	0-15	006-0
264/13	"	1. రొంగలి బద్రయ్య తండ్రి ఎర్రన్న	0-15	006-0
		2 రొంగలి రాములు తండ్రి ఎర్రన్న	0-15	006-0
264/14	"	రొంగలి వెంకటరమణ తండ్రి అప్పన్న	0-12	005-0
264/15	"	రొంగలి సత్యనారాయణ తండ్రి క్రిష్ణస్వామి	0 21	008-5
264/16	"	రొంగలి వెంకటరమణ తండ్రి అప్పన్న	0-18	007-5
264/17	"	బొడ్డు పుల్లయ్య తండ్రి రామస్వామి	0-15	006-0
264/22	"	మేడిశెట్టి వెంకటనాయుడు తండ్రి గంగన్న	0-13	005-5
264/23	"	రొంగలి అప్పారావు తండ్రి వెంకటనాయుడు	0-14	005-5
264/24	"	బొబ్బిలి అప్పారావు తండ్రి పాపయ్య	0-16	006-5
		మొత్తం	1-69	068-5

(సం.) కె. వి. రావు,
కలెక్టరు, విశాఖపట్నం

చిత్రసమీక్ష

సింధు భైరవి

పేరులోనే కలదు పెన్నిధి అన్నట్టు రాధా అర్ట్ ప్రొడక్షన్స్‌వారి చిత్రంపేరు "సింధు భైరవి" కె బాలచందర్ కథకు ప్రతిభ, ఇళయరాజా సుమధుర సంగీతం, ఆంధ్రుల లలితాసౌందర్యలలన అత్రేయ, అదుర్రలు చదవ, అద్వితీయ ప్రేక్షకులని అక్కట్టుకునే నటి సుహాసినిల కలయికలతో రూపొందిన పసందయిన రాగరూపమే సింధు భైరవి రాగుండకేం చేస్తుంది - జేసుదాసు సుశీలలు పాడిన ప్రతిపాట చక్కని ఛందాలమాట

క్లుప్తంగా కథచెప్పాలంటే- జె.కె.బి. గొప్ప సంగీత విద్వాంసుడు కార్యభైరవికి సంగీత పరిజ్ఞానం శూన్యం.

ఓరోజు ఆ విద్వాంసుడి కచేరి వినుచున్న ఒక ప్రేక్షకురాలు సింధు, రాగాన్ని జాతీయంచేసి, అందరికీ అర్థమయే పాటలుకూడా పాడాలని కోరుతుంది. తానే ఓ పాట పాడి ప్రేక్షకులెప్పుపొంది, జె.కె.బి రాగాన్ని దారితప్పించి, అసురాగాన్ని అందిస్తుంది

సంధాని తిప్పు సంగీత పరిజ్ఞానం ఉన్నవారిలో జె.కె.బి.అర్థాంగి జె.కె.బి వీరించింది, వారిద్దరినీ దూరంచేయప్రయత్నిస్తుంది దానితో "దరి చేరగ రారిందరే" కీర్తనపాడి కథ తాళిదగ్గర అందరున్న జె.కె.బి "నిన్నుతిలిసీదు రాగదిప్పి లేగదూడని" అనే స్థితికి దిగజారుతాడు

విద్వాంసుడు గ్రహింపక్పోగా తన కంఠస్వరాన్ని పరిచేసుకో గరిగాదా వృతిలేక్పోగా సింధుభైరవి గతి ఏమిటి?

చక్కని దృశ్యాలతో కూడిన చిక్కని రాగదృశ్యం సింధుభైరవి

సుల ఇ. శివకుమార్ మొదలగువారు నటించిన ఈ చిత్ర నిర్మాతలు కె. వి. సత్యనారాయణ నిర్మాత ఎం సర సింహారావు,

విడుదల కృష్ణాలో శ్రీలక్ష్మీపిక్చర్స్

—కా. రం.

అప్పుపడి, ఫిబ్రవరి 3 : ఐక్య అకాలీదళ్ పక్షపాతులు నేడు స్వర్ణ దేవాలయం ప్రాంగణంలో సర్దార్ పటేల్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు సంత్ ప్రభృతులు ఉపవాస విధించినందుకు వీరు నిరసన తెలిపారు.

కలెక్టరువారి కార్యాలయం,విశాఖపట్నం

కలెక్టరువారి కార్యావర్తనములు

ఆ క నెం. 975/86 ఇ 3 తేది : 27-1-86

సమూనా 2-ఎ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923 వ సం 38వ చట్టంవలన సవరింపబడిన 1894 సం పు భూ అధిగ్రహణ చట్టం సెక్షను 4 సెక్షనుసరించి ప్రకటన

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి మండలం, యర్రవరం-25 గ్రామములోనున్న ఈ దిగువ సూచించిన షెడ్యూలు దాపలా భూములను ప్రజాప్రయోజనమునకై అనగాబడుగువర్గములవారికి ఇండ్లస్థలములు సమకూర్చుటకొరకు కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923వ సంవత్సరపు 38వ చట్టమువలన సవరింపబడిన 1894వ సం.పు భూ అధిగ్రహణ చట్టము సెక్షను 4(1) నిబంధనల ననుసరించి యిందుకు సంబంధించిన యావన్మందికి యిందుమూలముగా నోటీసు జారీచేయబడినది

యలమంచిలి మండల రెవిన్యూ అధికారి వారికి, వారి సిబ్బందికి, పనివారలకు ఈ భూముల అధిగ్రహణమునకై సెక్షను 4 (2) క్రింద యివ్వబడిన అధికారములనువినియోగించుటకు ఆంధ్రప్రదేశ్‌గవర్నరుగారిచే అధికారమివ్వబడినది

భూ అధిగ్రహణ చట్టము సెక్షను 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు యలమంచిలి మండల రెవిన్యూ అధికారివారిని సదరు చట్టము సెక్షను 5-ఎ క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు నియమించిరి

ఈ భూములు అత్యవసరముగా ప్రజాప్రయోజనమునకై కావలసి యున్నందున సెక్షన్ 17 (4) ననుసరించి సెక్షను 5ఎ నిబంధనలు సదరు భూములు అధిగ్రహణకు వర్తింపరని ఆంధ్రప్రదేశ్‌గవర్నరు ఆదేశించిరి

షెడ్యూలు

జిల్లా : విశాఖపట్నం గ్రామము యర్రవరం-25 మండలము: యలమంచిలి

సర్వేనెంబరు సబ్‌డివిజన్ నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	విస్తీర్ణము	భూమి యొక్క విభజన
17	జిరాయితీ మెట్టు	1. పిట్టా వెంకట్లు అనే సింహాచలం భర్త వీరాస్వామి 2 కలిగొట్ల రాములమ్మ భర్త సూర్యనాయుడు 3. పిల్లా సన్యాసిరావు తండ్రి అప్పన్న 4 పిట్టా పరదేశి 5. జనపరెడ్డి అప్పారావు తండ్రి మూరయ్య 6. సోరంగి వీరునాయుడు తండ్రి కోటివల్లి 7. సోరంగి అప్పారావు తండ్రి కోగివల్లి 8. సోరంగి అప్పన్న తండ్రి కొండలరావు 9 కర్రి అప్పారావు తండ్రి సూర్యన్న 10. సోరంగి అప్పారావు 11. సోరంగి పైడయ్య 12. సోరంగి మాణిక్యం 13 కిల్లాడ సన్యాసిరావు తండ్రి అప్పన్న 14. సోరంగి కొండలరావు 15 పడాల సూర్యరాజు 26. సోరంగి కొండ 17 సోరంగి సింహాచలం	7-00	లేవు
141ఎ యినాం మెట్టు		1 పిట్టా రమణమ్మ భర్త అప్పలకొండ 2. పిట్టా రామునాయుడు తండ్రి అప్పలనరస 3 కలిగొట్ల అప్పలకొండ తండ్రి సూర్యయ్య 4 కలిగొట్ల రామునాయుడు 5. పిట్టా సన్యాసిరావు తండ్రి తమ్మయ్య 6 పిట్టా నాగరాజు తండ్రి తాల	1-00	"
		మొత్తం :	8-00	

(సం) కె. వి. రావు,
కలెక్టరు, విశాఖపట్టణము

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, గుడివాడ తాలూకా, కంసాలిపాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వీరాంజనేయ మీవారి దేవస్థానము కు "రిఎంక్లిపికేషన్" చేయుటకు కర్రలు కావలసి టెండర్లు కోరబడుచున్నవి తేది 12-2-86 సాయంత్రం 2 గంటలకు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 5 గంటలకు హాజరయిన టెండరుదారులు సరియైన రీతిలో, ఎంతోమంది ఇష్టపడువారి సమక్షము తెరవబడును టెండరు పారంలో విజయవాడ గుడివాడపై డిమాండ్ డ్రాఫ్టు రూపాన కింద దాఖలు చేయవలెను రూ 5/-లు చెల్లించి తేది 5-2-1986 నుండి టెండరు షెడ్యూలు లీసుకొనవలెను

నెం.	పని వివరము	ఎస్టిమేటు విలువ	రూపాయ సొమ్ము
1	శ్రీ విశ్వేశ్వరస్వామివారిదేవస్థానం "రిఎంక్లిఫికేషన్" చేయుట	రూ. 4350	రు. 225

(సం.) పెండ్యాల రామ,
కార్యనిర్వహణాధికారి

తేది : 31-1-86

తూర్పుగోదావరిజిల్లా షెడ్యూల్డు కులముల సహకార సంఘము లిమిటెడ్, కాకినాడ.

ప్రకటన — సీల్డ్ కొటేషన్స్

అ) తూర్పుగోదావరిజిల్లా షెడ్యూల్డు కులముల సహకార సంఘము, కాకినాడకు సుమారు 8 కిలోమీటర్లదూరములోనున్న పొల్లంగిపేట వద్దను మరియు 35 కిలోమీటర్ల దూరములోనున్న కోటపాడు వద్దగల షెడ్యూల్డు కులముల రెసిడెన్షియల్ హైస్కూల్స్‌లో గల 64 పాఠ్యశాల విద్యుద్దీకరణ చేయు నిమిత్తము అవసరపడే ఈ దిగువ సూచించబడిన విద్యుత్ సరుకులు సరఫరాచేయు నిమిత్తము వారి సీలుగల కవరులను (ఒకమనకు ఒక్కదానికి) సీలువేయబడిన కొటేషన్ల ద్వారా తేది 10-2-1986 సాయంత్రం 3 గంటల లోపలో, కార్యనిర్వహణాధికారి, తూర్పుగోదావరిజిల్లా షెడ్యూల్డు కులముల సహకార సంఘం లిమిటెడ్, కాకినాడ వారి కార్యాలయములో వారిచేత విద్యుత్ సరుకుల వ్యాపారులనుండి కోరబడుచున్నవి. సదరు కొటేషన్లు వారి సమక్షమున కార్యనిర్వహణాధికారి వారిచే అదేరోజు సాయంత్రం 5-00 గంటలకు తెరువబడును

1) సెయింట్ సింక్, 2) సింక్, 3) వ్యూజ్ రిడ్యూసర్, 4) స్టాప్‌కాక్, 5) సెయింట్ సింక్ నట్టు, 6) స్విచ్‌నట్టు, 7) బుషింగ్స్, 8) థ్రీ-పిన్ సాకెట్, 9) సోక్ట్ నట్టు 1/8, 10) ఫ్లెక్సిబుల్ పైపు, 11) ఎల్.బెండ్, 12) టీ.బెండ్, 13) రౌండ్‌బాక్స్, 14) సీలింగ్ రోజ్, 15) క్లాంప్స్, 16) క్లాంపింగ్ హోల్డర్స్, 17) ప్లాస్టిక్ డూప్, 18) బల్బ్-60 వాట్, 19) ట్యూబ్‌లైట్ పూర్తిఅమరికతో, 20) అవసరమగు కొంతలేమేకులు, 21) స్విచ్‌లకు స్క్రూలు

ఆ) సదరు పాఠ్యశాల షెడ్యూలు విద్యుద్దీకరణ చేయు నిమిత్తము అనుభవమగల ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వద్దనుండి నీట్టు కొటేషన్స్ కోరబడుచున్నవి పైనుదహరించబడిన తేదీ, సమయము వగైరాలు దీనికి కూడా వర్తించును. వీరు చెల్లించవలసిన రిజర్వుధరమొత్తము కొటేషన్స్ చేరిన పిదప తెలియపరచబడును.

వీటికి సంబంధించిన పరికరముల కొలతలు, మన్నిక, నిబంధనలు వగైరాలు ఈ సొసైటీయొక్క ఇంజనీరింగ్ విభాగమునుండి పొందగలరు.

(సం) ఆర్. సుందర్‌సింగ్.
కార్యనిర్వహణాధికారి

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. నెం హెచ్. 2/94-85 తేది : 5-9-85

1923 వ సం॥ (38)వ నెం. చట్టము మరియు 1976వ సం॥పు (22)వ నెం. ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894 వ సం పు నెం (1) భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1) క్రింద జారీ చేయబడిన ప్రకటన

ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలము యొక్క తెట్టెలపాడు గ్రామములోని ఈ క్రింది పట్టీలో చూపబడిన భూములు ప్రజోపయోగ నిమిత్తం అగాగా దళితవర్గములవారికి ఇండ్లస్థలముల కొరకై అవసరమని ఖమ్మంజిల్లా కలెక్టరుగారు భావించినందున 1923వ సం॥పు (38) వ భూసేకరణ చట్టము ద్వారా మరియు 1976 సం॥పు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా మార్పుచేయబడిన 1894వ సం॥పు నెం. (1) భూసేకరణ చట్టం సెక్షన్ 4 (1) అనుసరించి ఇందుకు సంబంధించిన వారందరికి తెలియగలందుకు ప్రకటించడమైనది

మరియు ఖమ్మం జిల్లా కలెక్టరుగారు మండల రెవిన్యూ అధికారి తిరుమలాయపాలెం గారిని, వారి సిబ్బందిని మరియు పనివారిని ఈ చట్టము యొక్క సెక్షన్ 4 (2) క్రింద అధికారములను ఉపయోగించుకొనుటకు యిందుమూలముగా అధికారములు ఇచ్చినారు ఈ చట్టము యొక్క సెక్షన్ 5 ఎ క్రింద కలెక్టరు విధులు నిర్వర్తించుటకుగాను సదరు చట్టము సెక్షన్ 3 (సి) క్రింద మండల రెవిన్యూ అధికారి, తిరుమలాయపాలెం గారిని ఖమ్మం జిల్లా కలెక్టరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : ఖమ్మం మండలము : తిరుమలాయపాలెం
గ్రామము : తెట్టెలపాడు

భూమి యొక్క వివరము మాగాణి/మెట్ట	సర్వేనెంబరు సబ్‌డివిజన్ నెంబరు	పట్టాదారు/ అనుభవదారు	సుమారు విస్తీర్ణము ఎ కుం
1	2	3	4
దాగము మెరక	141	పట్టాదార్లు : పోట్ల పుల్లయ్య " లక్ష్మీనారాయణ " సత్యనారాయణ అనుభవదార్లు : పోట్ల సత్యనారాయణ " వెంకటయ్య " దానయ్య	3-00 2-00 2-00
"	143	పట్టాదార్లు : పసులూరి నారాయణ " రామయ్య ముత్త పిచ్చి వెంకటరామయ్య అనుభవదార్లు : పసులూరి బుచ్చయ్య పసులూరి రామయ్య పసులూరి నాగయ్య	2-20 2-00 0-20
		మొత్తం :	12-00

[సం.] ఆర్. హెచ్. ఖ్వాజా,
ఖమ్మం జిల్లా కలెక్టరు

'ప్రజల నడుం విరిగింది'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి2: పెట్రోలియం ఉత్పత్తుల ధరలను విపరీతంగా పెంచడం వల్ల వివిధ వర్గాల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ప్రభుత్వం ఒకదాని తరువాత మరొకటి అన్యాయమైన చర్యలను గైకొంటున్నదని పలు కార్మిక సంఘాలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని దుయ్యబట్టాయి. త్వరలో సమావేశం జరుగనున్న సమయంలో సామాన్యులపై ముందుగానే రెవిన్యూ భారం మోపబడిందని పేర్కొన్నాయి.

ధరల పెంపుదల కారణంగా ద్రవ్యోల్బణం పెరుగుతుందనీ, నిరుద్యోగం మరింత తీవ్రమవుతుందని కార్మిక నాయకులు, రాజకీయనాయకులు అభిప్రాయపడ్డారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుదల వల్ల ద్రవ్యోల్బణం స్థితి, నిరుద్యోగ సమస్య మరింత దిగజారుతుందనీ, అందుచేత ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

సామాన్య మానవుడి స్థాయి నుండి ప్రభుత్వ ఆర్థిక విధానాలు క్రమంగా దూరమవుతున్నాయని పార్టీ జాతీయ కౌన్సిల్ కార్యదర్శి శ్రీఎన్. కె. కృష్ణన్ ఒక ప్రకటనలో విమర్శించాడు.

ఆహార ధాన్యాలు, ఫెర్టిలైజర్స్, పెట్రోలియం ఉత్పత్తులపంటి నిత్యావసర సరుకుల ధరలను పెంచడాన్ని సి. ఐ. టి. యు. విమర్శించింది.

ఈ పెంపుదలవల్ల ఇప్పటికే కృంగిపోయిన సామాన్యుని నడుం విరిగిపోతుందని అఖిలభారత డిఫెన్స్ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీఎస్.ఎం. బెనర్జీ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ నిర్ణయంవల్ల పారిశ్రామికోత్పత్తుల ఖర్చు పెరుగుతుందని, పారిశ్రామిక ఉద్యోగులకు డి. ఏ. చెల్లింపు పెరుగుతుందనీ ఎన్.ఐ.సి.సి.ఐ. అధ్యక్షుడు శ్రీ డి. ఎన్. పటోడియా పేర్కొన్నాడు.

ధరల పెంపు వేదల, నిర్ణీతఆదాయ వర్గాలవారి నడుం విరగ్గొడుతుందని బి.జె.పి.అధ్యక్షుడు శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ విమర్శించాడు.

"ఇదివరలో బడ్జెట్‌రోజున మాత్రమే కొత్త పన్నులనుచూసి ప్రజలు భయపడేవారు. కానీ ఇప్పుడు ఏరోజైనా ప్రజల నెత్తిన పన్నులభారం పడవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించాడు.

ధరలపెంపు క్రూరమైనదని ఎ. ఐ. టి.యు.సి. వ్యాఖ్యానించింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల గ్రామీణులు ఇంకా కడగండ్లపాలు కావలసి వస్తుందని, రోహిణీ దాడులకే మేలుచేసే ప్రభుత్వ ప్రవర్తనలో లేక ఆర్థిక విధానాన్ని త్రిప్పి కొట్టడానికి ప్రతిఘటనోద్యమానికి కార్మికులు సిద్ధం కావాలనీ ఎ.ఐ.టి.యు.సి. విజ్ఞప్తి చేసింది.

ధరల పెంపుదలను ఇనలాపార్టీ జాతీయ కార్యవర్గంలోనూ విమర్శించింది.

ఉపేంద్ర విమర్శ

పెట్రోలియం ఉత్పత్తుల ధరలను 900 కోట్ల రూపాయల మేరకు ప్రభుత్వం పెంచేందుకు తెలుగుదేశం పార్టీ సెంటర్‌పార్టీ నాయకుడు శ్రీ పి.ఉపేంద్ర విమర్శించాడు.

బడ్జెట్ సమర్పణకు ముందు వెనుకలో ఏ ఒకరోజు ధరలను పెంచడం ఇప్పటి ప్రభుత్వానికి అలవాటయిందనీ, ఇందువల్ల ప్రజలపై అధికభారం పడి ప్రవర్తనలు సెరిగిపోతుందని అయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

పెట్రోలు, డీజిల్ ధరల పెంపువల్ల ఎరువుల ఖర్చులు పెరుగుతాయనీ, దాని ఫలితంగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతాయనీ, కిరోసిన్ రేటు పెంచడం సామాన్యులకు దెబ్బ అని శ్రీ ఉపేంద్ర అన్నారు.

వంట గ్యాస్ ధరను నిరవధికంగా పెంచడాన్ని అయన విమర్శించాడు. ప్రభుత్వం అనుసరించిన నిర్ధయత ప్రతి ఇల్లాలి హృదయాన్ని గాయపరుస్తుందని అయన అన్నాడు.

ఐ. ఎం. ఎఫ్. ఒత్తిడివల్ల ధరల పెంపు : బహుగుణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : భారత ఆర్థిక విధాన నిర్దేశలమీద ఐ. ఎం. ఎఫ్. ప్రపంచ బ్యాంకు ఒత్తిడి కారణంగానే గోధుమ, బియ్యం, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచిందని లోక్‌దళ్ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఆరోపించారు.

భారత ఆర్థిక వ్యవస్థను విదేశ నిర్దేశలు సరిగా నిర్వహించలేక పోయారనీ, దేశం స్వావలంబన సాధించే కృషిలో ప్రభుత్వం విఫలమైందనీ, భారత ఆర్థిక వ్యవస్థ పతనం కావడం ఐ. ఎం. ఎఫ్., ప్రపంచబ్యాంకు, బహుళ జాతి సంస్థలకు యిష్టంలేదనీ అయన నిన్నిక్కడపత్రికా సమావేశంలో పేర్కొన్నాడు.

ప్రస్తుత ధరల విధానంవల్ల ప్రభుత్వం ప్రక్కకుపోవడం వేద రైతులను. వినియోగదారులను ఇబ్బందులకు గురిచేయడమేనని అన్నాడు.

ధరల పెంపు, సబ్సిడీ విధానంనుండి వైదొలగడంవల్ల దేశం విదేశీపనరులపై హెచ్చుగా ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

సబ్సిడీ వద్దతి మన దేశంలోనేగాక అభివృద్ధి చెందిన దేశాలలో కూడా అమలులో వుందన్నాడు.

గోధుమ ఉత్పత్తి ఖర్చు దాదాపు పెరిగిన దృష్ట్యా గోధుమ సేకరణ ధరను క్వింటాలుకు ఐదురూపాయలే పెంచడం చాలదని శ్రీబహుగుణఅభిప్రాయపడ్డాడు.

ధరల పెంపుదల గురించి సోమవారం నాడు లోక్‌దళ్ సమావేశమై చర్చిస్తుందన్నారు.

దేశభక్తి గీతాల పోటీ

ఒంగోలు ఫిబ్రవరి 2: పట్టణ జేసీస్ అధ్యక్షులు యం. పూర్ణచంద్రరావు ప్రాజక్టు డైరక్టరు వి. శ్రీరాములు సంయుక్తంగా విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఇలా తెలిపారు. పట్టణ జేసీస్ సంస్థ తరపున స్థానిక వి.వి.యన్. రీడింగురూం ఆవరణలలో, హైస్కూలు, జూనియర్‌కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు వేరు, వేరుగా తెలుగులో దేశభక్తిగీతాల పోటీ నిర్వహించినట్లు, కార్యక్రమానికి ప్రభుత్వ ఆనుపత్రి సూపరింటెండెంటు డా. దత్తాత్రేయశాస్త్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు తెలిపారు.

కార్యక్రమానికి పట్టణ జేసీస్ అధ్యక్షులు యం. పూర్ణచంద్రరావుఅధ్యక్షత వహించగా, పోటీలో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథి డా॥ దత్తాత్రేయశాస్త్రి బహుమతి ప్రదానం చేసినట్టు వాడు తెలిపారు. (క)

టెలిగ్రాఫ్ సిబ్బంది కార్యవర్గం

గూడూరు, ఫిబ్రవరి 2: గూడూరు టెలిగ్రాఫ్ కార్యకర్తలలో ఎ ఐ టి టి ఇ లో 4వ శ్రేణి సిబ్బంది కొత్త కార్యవర్గం ఇటీవల ఎన్నికయింది.

పాల్‌జేవియర్ అధ్యక్షుడు, శ్రీ నిజాముద్దీన్ ఉపాధ్యక్షుడు, శ్రీ దశరథకుమార్ కార్యదర్శి, శ్రీ జలాలుద్దీన్ సహాయ కార్యదర్శి, శ్రీ బాబూరావు కోశాధికారి, శ్రీ క్రిస్టఫర్ ఆడిటర్. (క)

కావలిలో జర్నలిస్టు అరెస్టు

కావలి, ఫిబ్రవరి 2 : ఒక దినపత్రికకు చెందిన ప్రతినిధిపరకు తనను కాళ్ళ లోను, చేతులలోను తన్ని పొక్కాచింపి చేశాడని మరొక దినపత్రికకు చెందిన జర్నలిస్టు ఫిర్యాదుచేయటంలో అసిస్టెంట్ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేశారు. అనంతరం ఆ ప్రతినిధివచ్చి తనపై జర్నలిస్టు దాడిచేశారని ఫిర్యాదు చేశారు. ఈ ఇద్దరిని ఒకరి తర్వాత ఒకరిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపారు.

ర్యాపు అనంతరం మొదటి జర్నలిస్టు యిచ్చిన ఫిర్యాదు ఆధారంగా రెండవజర్నలిస్టుపై కేసుపెట్టి, జనవరి 28న ఇక్కడి సబ్‌జైల్లో జుంటిసమీపంలో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలియచేశారు. అనంతరం తామీసుపై అతన్ని విడుదలచేశారు. మొదటి జర్నలిస్టుపై ఫిర్యాదు చేసినందుకు కోర్టు సహాయాన్ని కోరవలసిందిగా రెండవ జర్నలిస్టుకు సలహాయివ్వటం జరిగింది.

బ్యాంకుఉద్యోగుల ప్రదర్శన

ఉద్యోగభద్రతకు రక్షణ కల్పించాలని కోరుతూ ఇక్కడి స్టేట్‌బ్యాంకు, వైశ్యాబ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, సిండికేట్ బ్యాంకు అధికారులు, సిబ్బంది శోభనవిరామ సమయంలో ప్రదర్శనలు నిర్వహించారు. అఖిలభారత బ్యాంకు ఉద్యోగులసంఘం తో ప్రదర్శనలకు పిలుపు నిచ్చిందని కావలి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం సభ్యులు శ్రీ కనకనుబ్బారావు, దానేశ్వరరావు తెలియజేశారు.

భగత్‌తో ఫ్రెంచి విదేశాంగమంత్రి భేటి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ ఫ్రాన్సిస్ డానికో, భారతవిదేశాంగ మంత్రి శ్రీ బలరామ్ భగత్ తూర్పు, పశ్చిమ. దేశాల సంబంధాల గురించి, ముఖ్యమైన సంభాషణలు జరిపారు. ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియా పరిస్థితులగురించి కూడా వారు చర్చించారు.

మూడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీ డానికో నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. ఫెస్టివల్ ఆఫ్ ఫ్రాన్స్‌ను భారత దేశంలో 1988 ప్రాంతంలో నిర్వహించాలనే ఫ్రెంచి ప్రభుత్వ ప్రతిపాదననుగురించి ఆయన వివరించారు.

పాదిలిసమితిలో విద్యకు రు. 10లక్షలు

పాదిలి, ఫిబ్రవరి 2 : ఇక్కడి జిరిగిగ సమితి సర్వసభ్య సమావేశంలో 1986.87 అదాయ, వ్యయాలను అర్థెటుకు సభ్యులు ఆమోదము తెలిపారు. వివిధ సర్దుబాటుల సమితి కేటాయించిన నిధులు 1986-87లో ఖర్చు పెట్టనున్నట్లు సమితి మండల అభివృద్ధి అధికారి శ్రీ యస్. కొండయ్య తెలియజేశారు. ప్రాథమికవిద్య రు. 10645 లక్షలు, సామాజికవిద్యా వృద్ధి రు. 32వేలు, సాంఘిక సంక్షేమం రు 48 వేలు, మహిళా సంక్షేమం రు 12 వేలు, చిన్న నీటి వనరులు రు. 24 వేలుయస్.ఆర్. ఇ. పి. గ్రాంటు రు. 10.50 లక్షలు, ధరవత్తులు అభ్యాసంలక్రింద రు 81.5 వేలు కేటాయించారు. 1986-87 సమితి ప్రారంభ నిలువ మొత్తము రు 2.83 కోట్లు కాగా రాబడులు రు. 1.77కోట్లు. ఖర్చు 1.18 కోట్లు. నిలువ 3.94 లక్షలు.

తదనంతరం గృహనిర్మాణం, సామాజిక అడవులపెంపకం, కార్యాచరణ, ప్రణాళిక, విద్యా కార్యక్రమం. శ్రీశివ సంక్షేమ కార్యక్రమాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు- విద్యుత్ సరఫరాలపై సమీక్ష జరిగింది.

ఒడిగులేరు గ్రామసర్పంచి ఉపాధ్యాయుల పాఠశాలలకు సక్రమంగా హాజరు కావటంలేదని, కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులను విద్యార్థులసంఖ్య తక్కువగా నున్నప్పుడు డిప్యూటేషన్ చేయటం వలన పాఠశాలలు మూతపడే ప్రమాదమున్నదని అన్నారు.

కొట్రంగింట గ్రామ సర్పంచి డి, సి. యోబు మా గ్రామంలోని పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు పని చేస్తున్నాడని, ఆయన నెలవుమీద వెళ్ళినే పాఠశాల మూతపడుతుందని, రెండవఉపాధ్యాయుని నియమించమని ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా పెడచెవిన పెడుతున్నారని ఆరోపించాడు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరుపై జరిగిన సమీక్షలో కడప నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ ఉదుముల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య వార్యక్రమాలు పర్యవేక్షించవలసిన ఎ. యస్. యమ్. వారికి కేటాయించిన గ్రామాలలో ఉండటంలేదని అవేదనను వ్యక్తం చేశాడు.

ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ఉండేట్లు చేయాలని ఎదురాళ్ళ పాడుసర్పంచి కంకణాల సత్యనారాయణ కోరాడు.

కొండేపి శాసన సభ్యులు శ్రీ వి. అచ్యుతమేనన్ మాట్లాడుతూ. చిమట గ్రామంలో విద్యుత్ లైనులు వేసి, ట్రాన్స్‌ఫార్మర్లు దిగించి రెండేళ్ళయినా విద్యుత్ సరఫరా చేయలేదని అన్నాడు.

సమితి విస్తరణాధికారి శ్రీ జనిరెడ్డి, విద్యుత్ ఇంజనీరు శ్రీ మస్తాన్‌వలి మొదలగువారు చర్చలో పాల్గొన్నారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ బాలయ్య అధ్యక్షత వహించారు. (క)

విద్యుత్ కార్యాలయంలో అసౌకర్యాలు

గూడూరు, ఫిబ్రవరి 2 : గూడూరు తూర్పు వీధిలోని విద్యుచ్ఛక్తి కొత్త రెవిన్యూ కార్యాలయంలో వసతి తగినంతగా ఉన్నట్లు లేదు. కనీస ప్రమాణాలను కూడా నిలపడినట్లు లేదు. ఒక కార్యాలయానికి కూడా వాటిని దానిలో రెండు ఏర్పడతాయి.

పట్టణంలో ఒక చివరన ఏర్పాటయింది. విద్యుత్ బిల్లులు కట్టడానికి వినియోగదారులు చాలా దూరం రావలసి వస్తున్నది. కార్యాలయంలో కూడా సిబ్బంది తగినంతగా లేరని తెలుస్తున్నది. (క)

రు. 9 వేల ఆస్తి స్వాధీనం : ఒకని అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 2 : పటమట లంకకు చెందిన కె. సాంబశివరావు అనే వ్యక్తిని సెంట్రల్ క్రయిమ్ స్టేషన్ ఎస్. ఐ. శ్రీ ఎ. రామకృష్ణారావు అరెస్టు చేసి రు. 9 వేలు విలువైన వెండి వస్తువులు, వస్త్రాలు, ట్రాన్సిస్టర్లు వగైరాలను స్వాధీనం చేసుకొన్నాడు. వీటిని ఆ వ్యక్తి మొగల్రాజపురం, కృష్ణలంకల్లో ఇటీవల దొంగిలించాడట.

శ్రీరామ జన్మభూమికి విముక్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమికి 35 సంవత్సరాల తర్వాత నిన్న విముక్తి లభించింది. 1951లో వేయబడిన కోర్టు తాళాలు వేలాదిమంది నృత్యగానముల మధ్య, భగవాన్ రామ్‌కి జై అనే జయజయధ్వానాల మధ్య తొలగించబడ్డాయి.

జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కృష్ణమోహన్ పాండే ఉత్తర్వుపై తాళాలు తొలగించబడ్డాయి. ఏ కోర్టూ తాళాలు వేయవలసిందిగా ఆదేశించలేదని అయన అన్నాడు.

అది శ్రీరాముని జన్మస్థానమని భక్తులు వాదించగా అది బాబరి మసీదు స్థానమని అన్యులు వాదిస్తూ వచ్చారు. చరిత్రగా అది 35 సిబ్బుగా తాళం వేయబడింది. కొన్నాళ్లు ఆ ప్రశ్నే అడుగున పడిపోయింది. ఇటీవలి కాలంలో విశ్వహిందూ పరిషత్ తదితర సంస్థలు ఈ విషయాన్ని చేపట్టి శ్రీరాము జన్మభూమికి విముక్తి కల్గించాలని ఆందోళన చేస్తూ వచ్చాయి.

బొంబాయి, ఫిబ్రవరి 2 : దూరదర్శన్‌లో ప్రసారమవుతున్న హిందీ సీరియల్ "యేజోహై జిందగీ" 67వ కథా భాగం అయిన తర్వాత ఫిబ్రవరి 21 నుండి నిలిపివేస్తాడు.

రాజోలు సమితిలో బయోగ్యాస్ బుణాలు

రాజోలు, ఫిబ్రవరి 2 : రాజోలు పంచాయితీసమితిలో 76 మందికి బయోగ్యాస్ ప్లాంటులు నెలకొల్పుటకు గాను వివిధ బ్యాంకులవారు మంజూరుచేసిన రూ 4లక్షల 66వేల చెక్కులను తూర్పు గోదావరిజిల్లా అభివృద్ధి అధికారి శ్రీ అంజనేయులు అందచేశారు.

నాటి సభలో సమితి బి.డి.ఒ డాక్టర్ యమ్. నాగేశ్వరరావు, జిల్లా ఎ.పి.యల్. సంస్థ మేనేజరు శ్రీ జి. సుబ్బారావు ప్రసంగించారు. ఎ.ఇ.డబ్ల్యు. సంస్థ తరపున శ్రీ జి.వి. సుబ్బారావు బయోగ్యాస్ సాంకేతిక లోపాల నివారణను వివరించారు.

మల్కిపురం పంచాయతి

తూర్పుగోదావరి జిల్లా రాజోలు సమితిలోని మల్కిపురం పంచాయతి ప్రథమస్థానం పొందినందులకు సమితి పంచాయతి విస్తరణాధికారి శ్రీ వి.వి. రామరాజు మల్కిపురం సర్పంచ్ శ్రీ దుద్రరాజు సత్యనారాయణరాజు కార్యనిర్వహణాధికారి శ్రీ పి. రామచంద్రరాజులను అభినందించారు. [క]

పంజాబ్‌లో చెలరేగిన ఉగ్రవాదులు

చండీఘర్, ఫిబ్రవరి 2 : గత 24 గంటలలోను ఉగ్రవాదులుగా అనుమానింపబడుతున్నవారు పంజాబ్ నేషనల్ బ్యాంకు రెండు శాఖలపై దాడులుచేశారు. ఇద్దరు సిబ్బందిని హతమార్చారు. కొత్తగా వివాహం అయిన దంపతులను దోచుకున్నారు. పిండిమర యజమాని కారును నిప్పుపెట్టారు.

గురుదాసపూర్ జిల్లాలో భారత పాక్ సరిహద్దు సమీపంలోని షాపూర్‌జాజన్ వద్ద బ్యాంకు గార్డు హన్స్‌రాజ్‌ను, వ్యూన్ మజిరామ్‌ను ఉగ్రవాదులు తుపాకితో కాల్చి చంపారు. గార్డు రైఫిల్ లాక్కొని పరారీ అయారు.

గురుదాసపూర్ జిల్లా బ్యాంకు శ్రీహరగోవాద శాఖను దోచుకోవడానికి ప్రయత్నించి ఒక బోర్ తుపాకి, 12 తూటాలతో పరారయ్యారు.

ఈ రెండు దాడులలోను ఉగ్రవాదులు సొమ్ము దోచుకోలేదని బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. ఇజాన్‌శాఖను ంచి 37 వేల రూపాయలు అనధికార వార్తలు తెలియజేస్తున్నాయి.

దాబెరోగ్రన్ గ్రామసమీపంలో దారికాచి నవదంపతులను దుండగులుదోచుకున్నారు వారి ఆభరణాలు డబ్బు స్కూటరు లాక్కున్నారు. ఆ దంపతులు స్కూటరుపై ఇండియలగేరు నుంచి తరన్‌తరన్ వెడ్తున్నారట.

హస్వారాలో పిండిమర యజమాని కారును అపహరించి అది స్టార్టు కాకపోతే దుండగులు దానికి నిప్పు పెట్టారు.

మరొక కాల్పుల సంఘటనలో కాంగ్రెసు (ఐ) బ్లాక్ అధ్యక్షుడు, కమిషన్ ఏజంటు శ్రీ విజయకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. మరియిద్దరు మృతిచెందారు.

గురుదాసపూర్ జైలునుంచి సోమవారం సాయంత్రం అయిదుగురు ఉగ్రవాదులు పరారీ అయినందుకు జైలు డిప్యూటీ సూపరింటెండెంట్‌ను, అయిదుగురు వార్డెన్‌లను సస్పెండు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. VBRE/TELE/10

ఈ క్రింది పనులకు సంబంధించి అనుభవం గల మరియు పేరు గల సంస్థల నుండి భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (టెలి), రైల్వే ఎలక్ట్రిఫికేషన్, సికింద్రాబాద్ వారిచే బహిరంగ టెండర్లు 27-2-86 నాడు మ. 3 గం.ల వరకు కోరబడి, అదేరోజు మ. 3.15 గం.లకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరణ	అంచనా విలువ రు	దరావత్తు మొత్తం రు
1)	బాజీపేట రిపీటర్ స్టేషన్ మరియు సికింద్రాబాద్ రిపీటర్ స్టేషన్ల మధ్య అండర్ గ్రౌండ్ టెలీకామ్ కేబుల్స్ వేయుట. ((అండర్ వర్క్))	7,25,745	14510

టెండర్లు ఈ క్రింది వారి కార్యాలయం నుండి రు. 60/+9-30 అనగా మొత్తం 69-30) అమ్మకం పన్ను చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) స్వయంగానూ, మరియు రు. 8/+12.40 (మొత్తం 92-40) అమ్మకం పన్ను చెల్లించి రిజిస్టరుపోస్టు ద్వారా పొందిన నిర్ణీత పారములందే పంపవలెను. ఈ ఖరీదును సీనియర్ క్యాషియర్ వే /RE/ ఎస్. పి. రైల్వే విజయవాడ-520001/ చీఫ్ క్యాషియర్ ద. మ. రైల్వే- సికింద్రాబాదు వారికి లేదా డివిజనల్ వే మాస్టర్ / ఎస్. పి. సికింద్రాబాద్ - 500371 వారికి సగదు చెల్లించి పొందిన రసీదును టెండరు పారములకై పంపే అభ్యర్థనతో పాటు పంపి 27-2-86 సా. 5 గం. వరకు పొందవచ్చును. చెక్కులు పోస్టల్/అర్డర్లు/డిమాండ్‌డ్రాఫ్టులు అంగీకరింపబడవు. టెండరు పేపర్లు బదిలీ చేయబడవు. తపాలా రవాణాలో పోయినను లేదా ఆలస్యమైననూ యీ ఆఫీసు బాధ్యత వహించదు.

1) టెండరు పత్రములు అమ్మబడు తేది 10-2-86 నుండి
2) వ్యక్తిగతంగా టెండరు పత్రములు అమ్మబడు ఆఖరు తేది 24-2-1986
3) పోస్టు ద్వారా టెండర్లు అమ్మబడు ఆఖరు తేది 17-2-1996
4) టెండరు పత్రములు అందుకోబడు తేది మరియు సమయం, 27-2-86 (మ. 3 గం.)
5) టెండర్లు తెరువబడు తేది మరియుసమయం. 27-2-86 (మ.3.15గం.)

డిప్యూటీచీఫ్ సిగ్నల్ & టెలికమ్ ఇంజనీర్ [టెలికాం]
రైల్వే ఎలక్ట్రిఫికేషన్, సికింద్రాబాదు.

PUB 526/85-86

అనుమానంపై ఒకని నిర్బంధం

గూడూరు, ఫిబ్రవరి 2 : మధ్యప్రదేశ్‌కు చెందిన అర్జునసింగ్ టాగోర్ (35 సం) అనేవ్యక్తిని తిప్పవరప్పాడు గ్రామ సమీపంలో పట్టుకున్నారు. అనుమానంపై ప్రశ్నించ దానికి పోలీసులు అతనిని నిర్బంధంలోకి తీసుకున్నారు, నెల్లూరు జిల్లా పడుగుపాడు సమీపంలో జరిగిన హత్యకేసులో సంబంధం ఉందని అనుమానంపై నిర్బంధించడం జరిగిందని తెలుస్తున్నది. (కం)

లారీ ఢీ : బాలుని మృతి

మార్కాపురం, ఫిబ్రవరి 2 : ఇక్కడికి 39 కిలోమీటర్ల దూరంలోని త్రివుగాంతకంలో ఇటీవల బీమా వెంకట రంగయ్య (6) అనే బాలుడు రోడ్డును దాటుతుండగా లారీఢీకొనడంతో అక్కడికక్కడే మరణించినట్లు సి. ఐ. శ్రీఎం. సరసింహులురెడ్డి తెలిపారు. లారీ డ్రయివరును అరెస్టు చేశారు. మార్కాపురం డి. వై. ఎస్. పి. శ్రీ పి. వి. రమణారావు అధ్యక్షతలో దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీ రెడ్డి తెలిపాడు. (క)

కావలి-మద్రాసు బస్సుసర్వీసు

కావలి, ఫిబ్రవరి 2 : కావలి నుంచి మద్రాసుకు కొత్తగా బస్సు సర్వీసు ప్రారంభమైంది. ఆర్. టి. సి, చైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య ప్రారంభోత్సవం జరిపారు.

బస్సు కావలిలో సాయంత్రం 4-15 గంటలకు బయలుదేరి మద్రాసుకు రాత్రి 10-10గంటలకు చేరుతుంది.

మద్రాసులో ఉదయం 8 గంటలకు బయలుదేరి కావలి సాయంత్రం రెండు గంటలకు చేరుతుంది.

శ్రీయుతులు రాశిరెడ్డి, శ్రీ మల్లన్న రీజనల్ మేనేజరు నెల్లూరు, శ్రీ అబ్దుల్ డివిజనల్ మేనేజర్ ఒంగోలు ప్రభృతులు ఉత్సవసభకు హాజరయారు.

కావలి డిపోమేనేజరు శ్రీ బి. వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన సమావేశానికి అధికారులు అనధికారులు హాజరయారు. (కం)

హరిశ్చంద్రపురం నియోజకవర్గంలో గృహ నిర్మాణ పథకం

పెద్దారి, ఫిబ్రవరి 2 : హరిశ్చంద్రపురం నియోజకవర్గంలోని అక్కచవరం గ్రామ పంచాయితీలో చల్లపేట గ్రామములో శాశ్వత గృహ నిర్మాణ పథకం బలహీన వర్గాలకు ప్రభుత్వం త్వరలో చేపడ్తుందని అక్కచవరం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో శాసనసభ్యులు శ్రీ వెంకరావు ఎర్రనాయుడు తెలిపారు.

ఈ పంచాయితీలో బొప్పాయిపురం గ్రామంలో ఒక పక్కా స్కూల్ బిల్డింగ్ ప్రజలు కోరగా, 1 సం॥ లోపున యిక్కడ అది అమలు జరిగేలా చూస్తానని అయన హామీ యిచ్చారు.

సభకు అక్కచవరం సర్పంచ్ శ్రీ కె. జగ్గయ్య అధ్యక్షత వహించారు.

సభలో పెద్దారి మండల రెవెన్యూ అధికారి శ్రీ వి.ఎల్. నర్సింహం కూడా పాల్గొన్నాడు.

టి.డి.పి. మండల కార్యదర్శి శ్రీ గుంట రామారావు వందన సమర్పణ చేశారు. (క)

అధ్యక్షుని ఎన్నికకు 5న నిడదవోలు పురపాలక సమావేశం

నిడదవోలు, ఫిబ్రవరి 2: నిడదవోలు పురపాలక సంఘ నూతనాధ్యక్షుని యెన్నుకొనుటకు కొవ్వూరు ఆర్.డి.ఒ. శ్రీ కె. మహేశ్వరలింగం ఈ నెల 5న సమావేశం ఏర్పాటు చేశారు. లోగడ అధ్యక్షులు శ్రీ చిన్నం వెంకన్న విశ్వాస రాహిత్య తీర్మానంతో పదవీచ్యుతులైన విషయం తెలిసినదే.

సభ్యులు శ్రీ కొర్ల పాటి కృష్ణారావుకు అన్ని వర్గాలవారు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది. యిది రిజర్వ్డ్ స్థానం. యిందు హరిజన అభ్యర్థులు శ్రీ చిన్నం వెంకన్నకాక యిద్దరున్నారు. అందు శ్రీ కృష్ణారావు ఒకరు. (క)

బొబ్బిలిశుభోదయ యువకవి సమ్మేళన

బొబ్బిలి, ఫిబ్రవరి 2 : బొబ్బిలి శుభోదయ యువజన సంఘం అధ్వర్యాన యువకవి సమ్మేళనం జరిగింది. ఎం. రామమూర్తి స్వాగతం పలుకగా, రాజా కళాశాల ఉపన్యాసకులు శ్రీ ఎ. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. రామగోపాలశాస్త్రి, ఎన్. వి. ఆర్, సత్యనారాయణమూర్తి ముఖ్యవక్తలుగా విచ్చేశారు, కుమారి ఎన్. శ్రీభగవతి ప్రార్థన చేశారు.

యువకవులు శ్రీయుతులు భళ్ళమూడి నాగరాజు. ఎల. రామమూర్తి, డి. శ్రీనివాస్, శశికాంత్ తమ స్వీయ కవితలను ఆలపించారు, పిదప శ్రీ రమణ ప్రసంగించారు.

శ్రీ ఎం. వి. ఎల్. అకాల మరణానికి సంతాపం వెలిబుచ్చారు సంస్థ అధ్యక్షులు శ్రీ పి. మురళీకృష్ణమోహన్ వందనసమర్పణ చేశారు. (క)

పంటగ్యాస్‌ధరలకు తె.దే.పా. ప్రతిఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : కేంద్ర ప్రభుత్వం, పెంచిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలను ఉపసంహరించుకొనే వరకూ, తమ పార్టీ పోరాటం జరుపుతుందని తె.దే.పా. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, వెల్లడించారు, పెట్రోలియం ఉత్పత్తులూ, వంట గ్యాసు, కిరోసిన్‌ల ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం పట్ల శ్రీ నాయుడు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ పెంపుదలను కేంద్రం ఉపసంహరించుకొనే వరకూ, ఊరేగింపులు నిర్వహిస్తామని ఆదివారం, పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ ఆందోళన రాష్ట్రవ్యాపితంగా చేస్తారా ? అని ఒకవిలేఖరి అడుగగా, రాష్ట్రవ్యాపితంగానే చేయాలను కొంటున్నామని. అయితే పార్టీ అధ్యక్షుని ఆదేశానుసారమే ఈ ఆందోళన జరుగుతుందని శ్రీ నాయుడు సమాధానం ఇచ్చాడు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు తెలుగుగంగను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపట్ల శ్రీ నాయుడు, తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఇంగిత జ్ఞానం వున్నవాడు, కాంగ్రెస్ పార్టీకి, అదిలేనివారు ఇతర పార్టీలకు, వోటు చేస్తారని శ్రీ వెంగళరావు వ్యాఖ్యానించటం వోటరులను కించ పరచటమే నని, దానిని ప్రతిపక్షాలు ఖండించాలని అయన అన్నారు.

తెలుగుగంగ పథకానికి శ్రీ ఎన్. టి. ఆర్. అధికప్రచారం ఇస్తున్నారనీ అది తెలుగుగంగ కాదు తెలుగుబొంద అనీ, శ్రీ వెంగళరావు వ్యాఖ్యానించటమబట్టి ఆయనకి రాయలసీమపై ఎంత అభిమానంవుందో, అర్థం అవుతోందని శ్రీ చంద్రబాబు అన్నారు.

శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ పరశివాఖ్యానమ,

త్రోళ్ళలో వెలువడుతుంది

ఆంధ్రపత్రిక

త్రోళ్ళలో వెలువడుతుంది

త్రిష్టయనామ సంవత్సర పూర్ణశాస్త్రియ పంచాంగము

'దైవ

రాకెట్ బూస్టర్‌లలో లోపం

హ్యూస్టన్- ఫిబ్రవరి 2 చాలెంజర్ రోదసీనౌక-స్పేస్‌షటిల్-ప్రేలిపోయి లందరి మొత్తం 7 గురు రోదసీ యాత్రికులు అసువులుకోల్పోయిన ప్రమాదానికి కారణం రెండుఖరాకెట్ బూస్టర్‌లలోఒకటి కానీ లేక వెలువరి ఇంధనం టాంకుగానీ నిర్మాణ సంబంధమైన వైఫల్యానికి గురికావటమే కారణం అయివుండాలని, ఇక్కడి థాన్సన్ రోదసీ కేంద్రం లేబరేటరీ ఇంజనీరు, శ్రీ జోన్ అలివరేజ్ పేర్కొన్నాడు

కేప్‌కానెవరాల్‌కు అవలి, అట్లాంటిక్ మహాసముద్రంలో నుంచి, వెలికి తీసిన షటిల్ శిధిలాలను ఎక్స్-రే తీసి, ఏ మయినా వెల్డింగ్ లో పాలు గానీ, సూక్ష్మతి సూక్ష్మమైన లీకులుగానీ వున్నాయేమో పరీక్షించాలని, "నాసా" నిపుణులు యోచిస్తున్నాడు

టాంకు నాణ్యతను తనిఖీ చేయటానికి జవాబుదారీ వహించవలసిన ఇంజనీర్‌లలో ఒకరయిన శ్రీ అలి వాలేజీ, "మాటి మాటికీ ఫ్లోమోషన్ ఫిల్ములు కన్పించాయి ప్రేలుడుకు కొన్ని క్షణాల ముందు, ఇంధనం టాంక్ నుంచి ఆవిరి బయటకు రావటం గమనించాము" అని పేర్కొన్నాడు

కేప్ కానెవెరాల్ నుంచి ప్రయోగించబడిన 74 సెకనుల తరువాత ప్రేలిపోవటానికి ముందు స్పేస్ షటిల్ ఛాలెంజర్ నుంచి, భూతలంపై సమోదు చేయబడిన టెలిమెట్రిక్ కంప్యూటర్ అంకాలను రోదసీ సంస్థ నిపుణులు విశ్లేషణ చేస్తున్నారు.

ప్రేలిపోవుటకు 10 సెకనులముందు షటిల్ "సాలిడ్ రాకెట్ బూస్టర్స్" ఒకదానిలో హఠాత్తుగా విద్యుచ్ఛక్తి విఫలం కావటం షటిల్‌నుంచి అందిన కంప్యూటర్ అంకాలద్వారా గమనించబడిందని, పన్న "న్యూయార్క్ టైమ్స్" పేర్కొన్నది. అటువంటి వైఫల్యం సంభవిస్తే, పైలట్ గమనించివుంటే, స్పేస్‌షటిల్ రాకెట్‌లను, ఇంధనం టాంకును, వాటి వలన ఇబ్బంది లేకుండా బయటకు తొలగించుటకు ప్రయత్నించి వుండి వుండాలనీ, ఆ సందర్భంలో మరొక గత్యంతరం లేదనీ నౌకను అట్లాంటిక్‌లోకి దింపివేయటమేననీ యిది అత్యవసర చర్యలన్నిటిలో అత్యంత ప్రమాదకరమయినదనీ "నాసా" (అనగా జాతీయ ఏరో నాటిక్స్ మరియు స్పేస్ అడ్మినిస్ట్రేషన్) ప్రతినిధి జిమ్ మిశెల్ పేర్కొన్నారు.

చాలెంజర్‌కు సంబంధించిన శంకు ఆకారంలోని, పెద్ద భాగాన్ని ఒక అమెరికా నౌకాదళం నౌక ఒకటి సముద్ర గర్భంనుంచి వెలికి రాబట్టిందని, కేప్ కానెవెరాల్ నుంచి వచ్చిన వార్త పేర్కొన్నది.

అది స్పేస్ షటిల్ వెలువరి ఇంధన టాంకులో భాగం అయివుండాలని "నాసా" నిపుణులు విశ్వసిస్తున్నారు

రాకెట్ బూస్టర్‌పై అసాధారణ వెలుగు

ప్రేలుడు జరగటానికి సెకనుల ముందు సాలిడ్ రాకెట్ బూస్టర్‌పై "అసాధారణ వెలుగురేఖ" చూపించే చిత్రాలను గత రాత్రి అంతరిక్ష సంస్థ దర్యాప్తు అధికారులు విడుదల చేశారు.

ప్రేలుడుకు కారణం తెలుసుకొనే యత్నంలో దర్యాప్తు నిర్వాహకులు పరిశీలిస్తున్న "సాలిడ్ రాకెట్ బూస్టర్"పై అసాధారణ వెలుగురేఖ గురించి పరీక్ష చేస్తున్నారని వ్యాఖ్యానించారు వదంతులు యీ సందర్భంగా ప్రచారం చేయబడుతున్నవని భావిస్తున్నారు.

ప.గో. జిల్లాలో రిపబ్లిక్ డే అవార్డులు

ఏలూరు, ఫిబ్రవరి 2 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఉత్తమవిద్యార్థులకు, రైతులకు అధికారులకు జిల్లాకలెక్టరు శ్రీ అగర్వాల్ బంగారు పతకాలను బహూకరించారు

ఏడవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన పెంటపాడు ప్రభుత్వ జెడ్పీ హైస్కూలు విద్యార్థి రెడ్డి నాగేంద్రప్రసాద్ తర్వాతి స్థానం పొందిన గుండుగొలను హైస్కూలువిద్యార్థి సిరిగిసీడిసురేష్‌బాబు

పదవ తరగతి - బి ఎస్. ఆర్ కుమార్ నెయింట్ జేవియర్ హైస్కూలు, ఎలూరు, ఏ వి రామిగోపాల్ ప్రభుత్వ జూనియర్ కాలేజి పెంతలపూడి

ఎకరానికి 46 బస్తాల ధాన్యం పండించిన ఆకివీడు సమితికి చెందిన విద్యాపురం గ్రామస్థుడు శ్రీ జంపన వెంకటేశ్వరరావుకు ఉత్తమ రైతు పతకం లభించింది

67వేల మెట్రిక్ టన్నుల విత్తనాలు పంపిణీ చేసిన ఉత్తమ వ్యవసాయ అధికారి శ్రీ వి. వల్లంరాజు, రాయలం, విస్తాకోడేరు సమితి, ఉత్తమ గ్రామ విస్తరణాధికారిగా శ్రీ టి నాగభూషణం ఎన్. పెద్దిరాజు ఎంపిక చేయబడి పతకాలు పొందారు

1984 జిడిపి వంటల కాలంలో ఎకరానికి 45 బస్తాల ధాన్యం పండించిన ఆకివీడు సమితికి చెందిన కుప్పనపూడి గ్రామం ఉత్తమంగా ఎన్నికైంది ఉత్తమ రైతుగా శ్రీ కలిదిండి సోమరాజు, వెంపకి. దేవదాసు ఉత్తమ వ్యవసాయ అధికారి ఎన్. కృష్ణమూర్తి, వి. సూర్యనారాయణమూర్తి వ్యవసాయ అధికారులు (వి)

నూజివీడులో

నూజివీడు పట్టణంలోని కొన్ని కేంద్రాలలో శ్రీఆకుల వెంకటేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు గోపాలపురం గ్రామంలోని సూరనపతాక స్తంభంపై స్పెంచ్ శ్రీ తిరుమల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, పతకం శ్రీ సోడిశెట్టి కృష్ణ మోహనరావు ఉపాధ్యక్షత వహించారు ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మీకాంతాచార్యులు ప్రభృతులు ప్రసంగించారు.



నిధుల వసూళ్లకు కాంగ్రెసు నియమావళి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 : కాంగ్రెసు వాదులు నిరాడంబరమైన జీవితం సాగించాలని వారికి ప్రవర్తనా నియమావళి ముసాయిదాలో సూచింపబడింది. పార్టీని పునరుజ్జీవింపజేసే కార్యక్రమంలో భాగంగా పార్టీ అధ్యక్షులు శ్రీ రాజీవ్ గాంధీ ఆదేశంపై ఈ నియమావళి రూపొందించబడింది కాంగ్రెసు వాదులు 20 సూత్రాల కార్యక్రమం షెడ్యూల్డు కులాలు, తెగలు ఇతర దుర్బలవర్గాల సమస్యలు తీర్చేందుకు జరిగే కార్యక్రమాలకు దోహదం చేయాలని నియమావళిలో ఆదేశించబడింది.

పార్టీ నిధుల వసూళ్లకు త్వరలో మార్గదర్శక సూత్రాలను పార్టీ అధ్యక్షుడు రూపొందిస్తాడు

ధనికుల ఆతిథ్యాలను స్వీకరించరాదని కూడా కాంగ్రెసు వాదులను ఆ నియమావళి సూచిస్తున్నది. వారు తమ ఆస్తి పాస్తులను పార్టీ నాయకత్వానికి వెల్లడించాలని, భూముల పరిమితి చట్టాలకు కట్టుబడి ఉండాలని, పార్టీ నిధానాలపట్ల కార్యక్రమాలపట్ల బహిరంగ విమర్శలు చేయరాదని, పార్టీ వేదికలందు మాత్రమే తమ భావాలను వ్యక్తంచేయాలని ఆ నియమావళిలో పేర్కొనబడింది.

తెలుగు సంస్కృతిపై పుస్తకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన చిన్నపుస్తకంలో సుదీర్ఘకాలం నుండి యున్న తెలుగుసాంస్కృతిక వారసత్వం విపులంగా వివరింపబడింది ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆర్థిక సాంఘిక వృద్ధిని క్రోడీకరిస్తూ అందమైన రంగులఫొటోలతో మరియొక చిన్న పుస్తకం ప్రచురింపబడింది అందమైన ఫొటోలద్వారా శ్రీశైలం ఆలయం, సింహాచల అలయశిల్పం, నాగార్జున సాగర్‌లో బుద్ధవిగ్రహం, మున్నగునవి ప్రచురింపబడ్డాయి, త్యాగయ్య, కందుకూరి, గురుజాడ వంటి మహనీయుల గురించిన ప్రస్తావించబడ్డాయి అనేక కళాఖండాలను గురించి వివరించబడింది. గత మూడేళ్ళలో జరిగిన ప్రగతిని గురించిన ప్రస్తుతం "దారిద్ర్యం నిర్మూలించబడేవరకు, అసమానతలు తొలగే వరకు విశ్రమించమని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు చిత్రంతోను, వాగ్దానంతో అరంభింపబడింది. ప్రభుత్వ కార్యకలాపాలు పొటోలతో ప్రస్తావించబడ్డాయి

అశ్వారావుపేటలో రిపబ్లిక్ దినోత్సవం

అశ్వారావుపేట . స్థానిక మండల కార్యాలయంలో ఎం ఆర్. ఒ. సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షులు శ్రీ కంచిమళ్ళ వెంకటరావు, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శ్రీమతి వి మెల్డ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ. శ్రీ సత్యనారాయణ, పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ శ్రీ సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ పై ఫాల్గెన్ జాతీయ జండాలను ఆవిష్కరించారు (క)

విజయ మాధవి సంస్థ విజయదుందుభి

"విశ్వనాథ నాయకుడు" రికార్డింగ్

ఎన్నో ఘన విజయాలను పొందించి విజయవంతమైన చిత్రాలకు పెట్టింది పేరు విజయ మాధవీ సంస్థ, "తాబ్చిరి పులి" - "రంగూన్ రౌడీ" - "కటకటాల రుద్రయ్య" - "రారాజు" చిత్రాలను ఆంధ్ర ప్రేక్షకులకు అందించింది

"విశ్వనాథ నాయకుడు" విజయమాధవికి ప్రెస్టేజి పిక్చర్, దాదాపు 2 కోట్ల రూపాయల వ్యయంతో 70 ఎం ఎం, స్టీరియో ఫోనిక్ సౌండ్ సిస్టమ్‌తో - అతి భారీ బంగారు వర్ణచిత్రంగా రూపొందించబడుతోంది

"దర్శకరత్న" దాసరి, నిర్మాత వడ్డే రమేష్‌ల కాంబినేషన్‌తో వెలువడ్డ గత చిత్రాల వైభవంకంటే మహోన్నతంగా మహోజ్వలంగా, మధురాతి మధురంగా "విశ్వనాథ నాయకుడు" చిత్రాన్ని - స్క్రిప్టుతోపాటు - కాస్ట్యూమ్స్, సెట్స్ లొకేషన్సు, తారాగణం - ఎంపిక చేయడంలో దర్శక-నిర్మాతలు కనబడుస్తున్న శ్రద్ధాసక్తులు చూస్తుంటే చలనచిత్ర చరిత్రలో "విశ్వనాథ నాయకుడు" - విశ్వ విఖ్యాతి నందగలదనిపిస్తోంది.

వ్యష్టి ధర్మానికి- సమష్టి ధర్మానికి మధ్య సంఘటిల్లిన సంఘర్షణగా రాజశక్తికి, వ్యక్తి స్వార్థానికి ఏర్పడిన సమరంగా చిత్రకథ రూపుదాలిస్తే తెలుగు వెలుగుల రారాజైన శ్రీకృష్ణ దేవరాయల పౌరుషాగ్నిని ప్రతిఫలించిన "నాగమ నాయకుడు" తండ్రి స్వార్థాన్నిఅసహ్యించుకొని, విజయనగర సామ్రాజ్య సంరక్షణా భారాన్ని స్వీకరించిన నాగమ నాయకుడుని కొడుకు "విశ్వనాథనాయకుడు"- ప్రధాన పాత్రలుకాగా ఆ తండ్రీ కొడుకుల పాత్రలను "మహానటుడు" శివాజీ గణేశన్, "నటశేఖరుడు" కృష్ణ ధరించడం తెలుగు సినీచరిత్రకే అపూర్వ గౌరవం; పైగా దర్శక కేసరి దాసరికి, మహోన్నత నటుడు శివాజీకి యీ చిత్రం మొట్టమొదటి కాంబినేషన్ కావడం విశేషం

ది 31-1-1986ఉదయం 9గంటల వేళ ప్రసాద్ 70 ఎం ఎం థియేటర్ మామిటి తోరణాలతో పూలహారాలతో ముద్దుటగా, మురిపెంగా ముస్తాబై కొత్త పెళ్ళికూతురులా కొండంత శోభను సంతరించుకుంది మొత్తం చలనచిత్రరంగం తరలివచ్చిందా అన్నట్టు రంగు రంగుల కార్లు థియేటర్ ప్రాంగణంలో బారులు తీరివుంటే చిత్ర పంపిణీ రంగాలకు చెందిన అతిరథ మహారథులంతా "విశ్వనాథ నాయకుడు" చిత్ర రికార్డింగ్ ప్రారంభోత్సవ శుభసంభ్రమంలో పాల్గొనడానికి విచ్చేశారు.

నిర్మాత వడ్డే రమేష్ ఆహూతులను సాదర పూర్వకంగా ఆహ్వానిస్తోంటే, సరిగ్గా 9-30 నిముషాలకు ప్రజానటుడు సూపర్‌స్టార్ కృష్ణ, ప్రఖ్యాత మహిళా దర్శకురాలు విజయనిర్మలతో కలిసి కారులోంచి దిగారు సరిగ్గా శుభముహూర్తపు వేళకు సూపర్‌స్టార్ రావడంతో- పురోహితుల పూజా మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి.

ఆ వెంటనే-

సి. నారాయణరెడ్డిరాసిన "ఒకనర్తకి సర్తించువేళ" అనే గీతాన్ని రాజ్ సీతారామ్, సుశీల పాడగా- జె వి రామయ్యలు సంగీత దర్శకత్వంలో ధ్వనిముద్రితం చేశారు

ఫిబ్రవరి 4 నుంచి 10వ తేదీవరకు, ఆ తర్వాత మార్చి 1నుండి 12 వరకు, ఏప్రిల్ 1 నుంచి 12 వరకు, మే 1 నుండి 12 వరకు, జూన్ 1 నుండి 15 వరకు, జూలై 1 నుండి 15వరకు వివిధ ప్రాంతాల్లో జరిగే షెడ్యూల్స్ వివరాలని పాత్రికేయులకు అందజేశారు శ్రీ దాసరి

ఈ ప్రతిష్టాత్మక ప్రజాదరణకలిగిన చిత్రంలో హీరోకృష్ణతో పాటు మరో హీరో మోహన్‌బాబు శివాజీగణేశన్, రామకృష్ణ, జె. వి సోమయాజులు, రూపాశ్రీ వర్మనాథం, జయప్రద, శారద, రాజనులోచన, జాగాగణం కాగా- కథ కొండముది శ్రీరామచంద్రమూర్తి, మాటలు, కొండవీటి కవి. స్క్రీన్‌ప్లే దర్శకత్వం: దాసరి, ఎగ్జిక్యూటివ్ దర్శకులు: దుర్గానాగేశ్వరరావు, నందా హరిశ్చంద్రరావు. సంగీతం, జె. రామయ్యలు.ఎడిటింగ్ జి జి కృష్ణారావు కెమెరా: వి యస్ ఆర్.స్వామి, నిర్మాత వడ్డేరమేశ్. నిర్వహణ వడ్డేశోభనాద్రి సమర్పణ వడ్డేశోభనాద్రి, ప్రొడక్షన్ కావుగంటి రమణారావు.

సాధ

బడ్జెట్ విధానం నిర్లక్ష్యం: జనతాపార్టీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : ముఖ్యమైన పెట్రోలియం ఉత్పత్తుల ధరలను, ఎరువుల ధరలను పెంచటం మొదలయినవి పార్లమెంటును, బడ్జెట్‌విధానాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయటమేనని జనతాపార్టీ విన్న ప్రభుత్వాన్ని దుయ్యబట్టింది.

పార్టీ జాతీయ కార్యవర్గ ప్రారంభ సమావేశంలో ప్రతిపాదించబడిన తీర్మానంలో సైవిరంగా ప్రభుత్వాన్ని పార్టీ విమర్శించింది, పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య పట్లకూడా పార్టీ ఆ తీర్మానంలో తీవ్రవిచారం వ్యక్తపరిచింది వాణిజ్యంలో పెరుగుతున్న అగాధం భారత కరెన్సీ విలువ తగ్గిపోవటానికి కారణం కాగలదని కూడా పార్టీ అభిప్రాయపడింది.

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేందుకు వ్యవసాయ ఉత్పత్తుల ధరను తగ్గించవలసిందిగా ఒక ప్రక్క గట్టిగా కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం వున్నట్టుండి ఎరువులధరలను పెంచటం, అదే విధంగా, పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచటంవల్ల కార్యవర్గం విచారం వెలిబుచ్చింది.

ఈ చర్య బడ్జెట్ విధానాన్ని మార్చు చేసే ప్రహసనం మాత్రమే కాకుండా, వ్యవసాయ, పారిశ్రామిక వస్తువుల ధరల మధ్య వ్యత్యాసం వుండాలన్న కార్యక్రమాన్ని వెనక్కి నెట్టివేసే ప్రయత్నమని కూడా కార్యవర్గం పేర్కొన్నది.

హినోసాన్ రోగవినాశని మీ వరి దిగుబడిని ఎందుకు అత్యధిక స్థాయికి పెంచుతుంది.



మీ వరి పంటపై అగ్గి తెగులుని సూచించే గోధుమ రంగు మచ్చలు కనపడగానే మరి ఆలస్యం చేయకండి వెంటనే సమర్థవంతంగా ఆ తెగులుని అరికట్టడానికి హినోసాన్ స్ప్రే (పిచికారి) చేయండి

హినోసాన్, స్పర్శ ద్వారా నాశనం చేసే శక్తి వంతమైన రోగవినాశని. కేవలం 2-3 రోజుల్లోనే మీకు మంచి ఫలితం కనబడుతుంది. తెగులుని నిరోధించడానికే కాక, నివారించడానికి కూడా హినోసాన్ వాడవచ్చు

తెగులు కొద్దిగా ఉంటే, ఒక్కసారి స్ప్రే చేస్తే చాలు, పూర్తిగా పోతుంది

తెగులు తీవ్రంగా ఉంటే, 10-15 రోజుల తర్వాత ఇంకొకసారి స్ప్రే చేయవలసి ఉంటుంది చుట్టుపక్కల పొలాల నుంచి తెగులు సోకకుండా ఇది ఓ ముందుజాగ్రత్త

హినోసాన్ ప్రత్యేకించి వరి పంట కోసమే తయారుచేయబడినది. అందువల్ల వరికి పట్టే కంకి ఎండిపోయే తెగులు, పాముపొడ తెగులు, హెల్మెంతోస్పోరియమ్ లాంటి ఇతర బూజుతెగుళ్లని కూడా అరికడుతుంది

అంతేకాదు, దీన్ని మెటాసిడ్ లాంటి ఇతర కీటకనాశనులతో కలిపి చల్లవచ్చు అందు వల్ల విడిగా స్ప్రే చేయడానికయ్యే ఖర్చు కలిసివస్తుంది.

మీకు చెప్పవలసిన అతిముఖ్య విశేషం ఇంకా మిగిలే వుంది అదేమిటంటే, హినోసాన్ మీ వరి దిగుబడిని అత్యధిక స్థాయికి పెంచుతుంది దాన్ని మీరు స్వయంగా చూసి నమ్మవలసిందే.

మామూలు రోగవినాశనులు ఎన్నో పంటల కోసం రూపొందించినవి. అంచేత అవి వరి పంటకు పరిమితంగా మాత్రమే తోడ్పడగలవు



హినోసాన్ వరి పంటకు మాత్రమే ఉద్దేశించిన ఓ ప్రత్యేక రోగవినాశని. అంచేతనే దీనివల్ల మీ వరి పంటకు పరిపూర్ణ ప్రయోజనం చేకూరుతుంది.

BAYER



హినోసాన్

వరి పంట కోసం ప్రత్యేక రోగవినాశని ఇప్పుడు ప్రతిచోటా దొరుకుతోంది

Trikaya 87 85 TEL

సాయంత్రం:

6-15 హమారే అధికార్ బార్ కర్తవ్య
6-55 ప్రోగ్రాం హైలైట్స్
7-00 కృషిదర్శన్
7-30 సుగంధసంగీత్
7-40 జీవన్ కే రంగ్
8-40 సమాచార్
9-00 సుక్కడ్ (హిందీ సీరియల్)
9-30 న్యూస్
9-50 షామ్-ఎ-గజల్
10-20 కరంచంద్
10-45 జాతీయ నృత్య కార్యక్రమం
11-15 అంగ్ల పత్రికా కార్యక్రమం
11-30 న్యూస్ హెడ్‌లైన్స్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, By S Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 3
Editor S. Radhakrishna
Phones
Business 61247, 61248
Editorial 75567

వార్తా కదంబం

అమలాపురం ఎగుమతి దిగుమతి కార్మిక సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

అమలాపురం, ఫిబ్రవరి 3 : స్థానిక ఎగుమతి - దిగుమతి కార్మిక సి. ఐ. టి. యు. సి. అనుబంధ సంఘ సర్వసభ్య సమావేశం పురపాలక సంఘ సభ్యులు శ్రీ సరెళ్ళ రామారావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ నుంకర నారాయణమూర్తి అధ్యక్షులు, శ్రీ దేవాబత్తుల వెంకయ్య ఉపాధ్యక్షులు, శ్రీ కురస సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి, శ్రీ కాళ్ళ సుబ్రహ్మణ్యం సహాయ కార్యదర్శి, శ్రీ రాయుడు రామకృష్ణ కోశాధికారిగాను, వీరు గాక మరి 13 మంది కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నిక అయారు.

మండల గ్రామ సేవకుల కార్యవర్గం

ఇటీవలకు సమీపానగల అందాజీపేట ఉన్నత పాఠశాలలో కోనసీమలోని 15 మండలులకు చెందిన గ్రామ సేవకులు సమావేశమయి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నట్లు కోనసీమ డెల్టా గ్రామ సేవకుల సంఘ కార్యదర్శి శ్రీ నాయుల శ్రీరంగారావు తెలియజేశారు.

శ్రీ పువ్వుల సాంబమూర్తి అధ్యక్షులు, శ్రీ సజ్జల వెంకయ్య ఉపాధ్యక్షులు, శ్రీ నామాల వీరంగారావు కార్యదర్శి, శ్రీ తలుపూరి సత్యనారాయణ సహాయ కార్యదర్శి, శ్రీ రవణం రామారావు కోశాధికారి, మరియు 13 మంది సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. (క)

తూ. గో. జిల్లా బి. జె. పి యువమోర్చా కార్యవర్గం

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : భారతీయ జనతా యువమోర్చా తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షులుగా శ్రీ రామానుజదాస్‌బంగ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి.ఎ.పి.ఆర్. బాదరపికగ్రీవంగా ఎన్నికైనట్లు యువ మోర్చా జిల్లా సమావేశం ప్రకటించింది.

ఇటీవల తునిలో శ్రీ లడుమిల్లి వీర భద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక ప్రకటించారు.

రాష్ట్ర యువ మోర్చా కోశాధికారిగా శ్రీ పైడా కృష్ణమోహన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

మిగిలిన కార్యవర్గాన్ని ఫిబ్రవరి 6న జిల్లా అధ్యక్షులు శ్రీ బంగ్ ప్రకటిస్తారు. (క)

భీమవరంలో పురపాలక సిబ్బందికి దుస్తుల పంపిణీ

భీమవరం, ఫిబ్రవరి 3 : భీమవరం పురపాలక సంఘంలోని ప్రజారోగ్య సిబ్బందికి అధ్యక్షుడు శ్రీ కె. గోవిందరావు రు. 1.25 లక్షల విలువగల దుస్తులు, బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. పురపాలక మండలి ఈమధ్యనే దుస్తుల పంపిణీ చేసినందుకు సిబ్బంది సంఘం లభ్యక్షుడు శ్రీ చిత్తరంజన్ అధ్యక్షుడికి, మండలికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వి.వెంకటేశ్వర్లు, ఎ.సుందరరాజన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

వ్యభిచార గృహాలు నడుపుతున్న 5 గురి అరెస్టు

వ్యభిచార గృహాలను నడుపుతున్న 5 గురిని, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. దామోదరరావు నిర్దేశకత్వంలో పట్టణ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. వీరిని కోర్టుకు హాజరుపరచారు.

ఒక అమ్మాయిని అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తిని, సైకిలు దొంగనుకూడా పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. శ్రీయుతులు వి. దామోదరరావు, రామదాసుల ఆధ్వర్యంలో ఈ అరెస్టులు జరిగాయి. (క)

తూ. గో. జిల్లా వర్తక సమాఖ్య సమావేశం

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : తూర్పు గోదావరి జిల్లా వర్తక సమాఖ్య సర్వసభ్య సమావేశం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్సు భవనంలో జరిగింది. సమావేశానికి శ్రీ కే. ఎస్. భగవాన్ అధ్యక్షత వహించారు.

సమస్యలను పరిష్కరించుకోవడానికి పటిష్టమైన సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. రామచంద్రరాజు వారపాటులకు విజ్ఞప్తిచేశారు.

వీరాళాలు ఎక్కువగా ఇచ్చి సమాఖ్య అభివృద్ధికి కృషి చేయాలని నూతన అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. యు కోరారు. వర్తకుల సమస్యలపై సమగ్రంగా చర్చించి చర్యలు తీసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ సంతోష్‌కుమార్‌బంగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రముఖ వ్యాపారవేత్తలు శ్రీ దెవరకొండ రామారావు, శ్రీ వి. జి. పి. గుప్తా, శ్రీ శ్రీకాకుళపు సత్యానందం, "చాంబర్" అధ్యక్షులు శ్రీ గ్రంధి సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రసంగించారు.

అప్పుకం పన్ను, తూనికలు, కొలతలు మొదలైన విషయాలపై పట్టణ వాణిజ్యమండలి తయారుచేసిన బుక్‌లెట్‌ను ఈ సందర్భంలో సభ్యులకు అందజేశారు.

సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. (క)

చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ కార్యవర్గం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 3 : స్థానికంగా ప్రెస్‌క్లబ్‌ను ఏర్పాటు చేయడమైంది.

అధ్యక్షులుగా యస్. బాబూజీరావు, కార్యదర్శిగా ఉ. వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మల్లెల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఈ సమావేశంలో త్వరలో జరగనున్న జిల్లా విలేఖరుల సమావేశం చిలకలూరిపేటలో ఏర్పాటు చేయడం అభిప్రాయం సేకరించడమైంది. (క)

బుట్టాయగూడెం సమితి కార్యాలయంలో రు. 30వేలు మాయం

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 3 : బుట్టాయగూడెం సమితి ఆఫీసులో ఇటీవల 30 వేల రూపాయలు అదృశ్యమైనట్లు కనుగొన్నారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.వి.వి.కుమార్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పోలయ్య దర్యాప్తు చేస్తున్నారు. (క)

అక్రమ రవాణాని ఆపబోయిన అటవీ అధికారికి గాయాలు

పెద్దాపురం, ఫిబ్రవరి 8 : గంగవరం నుండి తెల్లని అందాన్‌దర్ కాదులో జరుగుతున్న అక్రమ రవాణా అవుతోందని గ్రహించిన అటవీశాఖ సూదికొండ రేంజి అధికారులు విరగమామిడి డివ్యూటీ రేంజ్ ఆఫీసరు మహమ్మద్ అబ్దుల్‌రహూఫ్ ఇద్దరు గార్డుల సహాయంతో జీపులో వెళ్ళి హఠాత్‌గా దాడి జరపగా, కంగాడుపర్తి స్మగ్లర్స్ కొత్తపల్లివైపుగా దాటిపోయారు. అధికారులు జీప్‌లో వారిని వెంటాడుతుండగా కొత్తపల్లి సమీపంలో ఒక తూనుకి ఢీకొని శ్రీ రహూఫ్‌కి బలమైన గాయాలు తగిలాయి. స్మగ్లర్లు చల్లగా దాడుకొన్నారు.

రేంజిబరక్కు అధికారులు గస్తీ తిరుగుతూ అటవీ సంపద అక్రమరవాణా జరగకుండా చాలా వరకు అరికట్టగా, తగిన సిబ్బంది, కమ్యూనికేషన్ సౌకర్యం లేకపోవడంచేతనే స్మగ్లింగ్ అరుపుచేయలేక పోతున్నామని, శ్రీ రహూఫ్ అన్నాడు. (క)

పూర్తి పన్ను వసూలు

పెద్దాపురం, ఫిబ్రవరి 3 : రంగంపేట తాలూకా జగ్గంపేట గ్రామపంచాయితీకి నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలైనట్లు సర్పంచ్ శ్రీ టి.ఎస్.ఎన్. రెడ్డి, పంచాయితీ ఆఫీసరు శ్రీ ఎన్. రామచంద్రరావు తెలియజేసి, సిబ్బందికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. (క)

రామన్నగూడెంలో పాఠశాల భవనం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 3: నియోజకవర్గంలోని రామన్నగూడెం గ్రామంలో ఆర్. ఎల్. ఇ. జి. పథకం క్రింద రు. 80 వేలతో ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణానికి శాసనసభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి ప్రారంభోత్సవం చేసారు.

సభకు ఏలూరు పార్లమెంటరీ నియోజక వర్గం సభ్యుడు శ్రీ బోళ్ళబుర్రి రామయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ బుర్రిరామయ్య మాట్లాడుతూ, మెట్ట గ్రామాల ప్రజలు అవసరాలు తీర్చేందుకు పోలవరం ప్రాజెక్టుకోసం కృషిచేస్తున్నామని అన్నారు.

ఈ సభలో తణుకు శాసనసభ్యులు శ్రీ ఎం. వి. కృష్ణారావు, పల్లజర్ల సమితి అధ్యక్షులు శ్రీ చావా రామకృష్ణ, టి.డి.పి. శ్రీ ప్రసాద్, గ్రామ సర్పంచ్ శ్రీ చింతా వెంకట్రావు ప్రసంగించారు. (క)

ధవళేశ్వరంలో జూదరుల అరెస్ట్

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : వ్యభిచార గృహాలను నిర్వహిస్తున్నారనే ఆరోపణపై ధవళేశ్వరానికి చెందిన ఇద్దరు మహిళకు స్థానిక రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. నరసింహమూర్తి వంద రూపాయలు చొప్పున జరిమానా విధించారు.

ధవళేశ్వరం తున్నురిపేటలో పోలీసులు మొన్న రాత్రి ఆకస్మికదాడి నిర్వహించి జూదం ఆడుతున్న 9 మంది వ్యక్తులను అరెస్టుచేసి, వారి వద్దనుండి రు. 110 నగదు స్వాధీనం చేసుకున్నారు.

రాజమండ్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రావూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ధవళేశ్వరం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. బసవరాజు నిందితులను అరెస్టుచేసి, ఛార్జిషీటు దాఖలు చేశారు. (క)

నృత్యకళను గూర్చి వ్యాసరచన పోటీలు

మండపేట, ఫిబ్రవరి 3 : స్థానిక మయూరి నృత్య కళానికేతన్ వారి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి విద్యార్థినీ, విద్యార్థులకు "ప్రాచీన నృత్య కళాసంపదను ప్రజలకు చేరువ చేయాలంటే" అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు పోటీల్లో విద్యార్థినీ, విద్యార్థులంతా పాల్గొనవచ్చునని వేర్వేరుగా బహుమతులు ఇవ్వబడతాయని, ఉత్తమవ్యాసం పంపిన విద్యార్థినికి, విద్యార్థికి విడివిడిగా బంగారుపతకంతోపాటు ప్రశంసాపత్రం ఇవ్వబడునని దరఖాస్తుఫారాలకు కార్యదర్శి "మయూరి నృత్య కళానికేతన్", ఆంధ్రాద్యాకువీధి, మండపేట, తూర్పుగోదావరి జిల్లా వారికి సొంత అడ్రసు వ్రాసిన పోస్టుకవరువంపి పొందవచ్చునని, వ్యాసాలు చేరుటకు ఆఖరుతేది ఈనెల 26 అని వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ పొల్లోజు శ్రీగిరిజానాథ కృష్ణకుమార్ తెలియజేస్తున్నారు. (వి)

గణపవరం మండలంలో గ్రామీణ క్రాంతిపథం

గణపవరం, ఫిబ్రవరి 3 : గణపవరం మండలంలో గ్రామీణ క్రాంతిపథకం క్రింద 13 గ్రామాలలో 10.16,000 విలువగల పనులు మంజూరు అయ్యాయని మండల రెవిన్యూ అధికారి శ్రీ వి. వి. రామారావు తెలిపారు.

అత్తిలి శాసన సభ్యుడు శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణ రాజు గణపవరం, వరదరాజపురం, గోవవరం, ఆకివీడు, పెనుగొండ, అప్పన్నపేట, ముప్పర్తిపాడు గ్రామాల్లో పర్యటించి 4.50,000 విలువ గల 20 పనులకు శంకుస్థాపన చేశారు.

వి. డి. ఓ. శ్రీ పి. వెంకటరావు, గణపవరం మండలి కె.డి. కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. సుబ్బరాజు, కార్యదర్శి శ్రీ ఎన్. రామచంద్రరావు పాల్గొన్నారు. (క)

నిడమర్రు మండలంలో

గణపవరం, ఫిబ్రవరి 3 : నిడమర్రు మండలంలో గ్రామీణ క్రాంతి పథకం క్రింద రు. 10,35,000 విలువగల 33 పనులు 7 గ్రామాలకు మంజూరు అయ్యాయని మండలి రెవెన్యూ అధికారి శ్రీ పి.వి.జి.వి. క్రిష్ణారావు తెలిపారు.

తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు శ్రీ ఎర్రానారాయణస్వామి చినతంత్రకొలను, పెదనింద్రకొలను, నిడమర్రు, అడవికొలను పెరికేపల్లిలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.

నిడమర్రు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రరావు కూడా పాల్గొన్నారు. (క)

రాజమండ్రిలో లారీ ఢీ: వ్యక్తి మృతి

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : దివాన్ చెరువువద్ద జరిగిన ఒకరోడ్డు ప్రమాదంలో వేంకటకుచెందిన గండి అప్పలరాజు అనే వ్యక్తి మృతిచెందాడు.

మీసాల గురుమూర్తి అనే మరో వ్యక్తితోకలసి అప్పలరాజు స్కూటర్‌పై కిర్లంపూడి వెళ్ళుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్నదని, ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అప్పలరాజును స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినప్పటికి ఫలితం లేకపోయింది. రెండో వ్యక్తికి స్వల్పంగా గాయాలుతగిలాయని పోలీసులు చెప్పారు.

ఈ ప్రమాదంతర్వాత లారీతో సహితంగా డ్రైవర్ ఉడాయించాడని పోలీసులు చెప్పారు.

రాజమండ్రి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రావూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ధవళేశ్వరం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. బసవరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (క)

సత్తెనపల్లి కళాశాలలో బాలికల విశ్రాంతిగది

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 : స్థానిక జానియర్ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డా॥రామ్ వారి తల్లిదండ్రులే నిర్మించిన శ్రీమతి రత్నాకరం హనుమాయమ్మ బాలికల విశ్రాంతి మందిరానికి ఆయుర్వేదవైద్యులు డా॥ శ్రీనివాసచార్యులు ప్రారంభోత్సవం చేశారు.

దీని నిర్మాణానికి రు. 12వేలు అయిందని తెలియజేశారు. ఈ సభకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు. కళాశాలప్రిన్సిపాల్ శ్రీ సుబ్రమణ్యం స్వాగతం పలికారు. డాక్టరు రాము, శ్రీ పూడుంటాక వెంకటపతి ప్రసంగించారు. శ్రీ సి. మహేశ్వర రెడ్డి బహుమతిప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. (క)

10 న రాజమండ్రిలో త్యాగరాజ ఉత్సవాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 3 : గత 35 సంవత్సరాలు పట్టణంలో త్యాగరాజ నారాయణదాస సేవాసమితి సంగీత రసజ్ఞుల అభిమానానికి పాత్రమైందని, సమితి వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 10 నుండి 19వరకు దేశంలో ప్రఖ్యాతి వహించిన కర్ణాటక సంగీత వేత్తల కచేరీలను ఏర్పాటు చేసినట్లు సమితి వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి తెలియజేశారు.

సుప్రసిద్ధ హరికథకులు హరికథలు నారాయణదాస సంస్మరణంగా జరుగుతాయి. ఈ కార్యక్రమాల స్థానిక హిందూ సమాజం అవరణలో నిర్వహిస్తారు.

పద్మశ్రీ డాక్టర్ ఎం. బాలమురళీకృష్ణ పద్మశ్రీ ఎం. ఎస్. గోపాలకృష్ణన్, పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రి, తమిళనాడు ప్రభుత్వ ఆస్థాన విద్వాంసులు శ్రీ యు. శ్రీనివాస్, శ్రీ టి.ఎన్. శేషగోపాలన్, శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, మధురై ఎం. బాలసుబ్రహ్మణ్యం, శ్రీ యస్. కృష్ణమోహన్, శ్రీ దంటమూడి రామమోహన్ రావు, శ్రీ వి. కమలాకరరావు, శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి, శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీ తిరువతి పొన్నారావు వంటి సంగీతవేత్తలు, శ్రీ ముదుకుట్ల నడాశివశాస్త్రి వంటి హరికథకులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

ఫిబ్రవరి 15వతేదీన ప్రసిద్ధ వైలిన్ విద్వాంసులు శ్రీ తిరువతి పొన్నారావుకు డాక్టర్ దాంమురళి అధ్యక్షతన సన్మానం జరుగుతుందని శ్రీ పాపయ్యశాస్త్రి తెలియజేసారు. (క)

బాపిరాజు మృతికి కాకినాడ పురపాలక మండలి సంతాపం

కాకినాడ, ఫిబ్రవరి 3 : పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ జ్యోతుల నీతారామమూర్తి అధ్యక్షతన నిన్న పురపాలక మండలి సమావేశమై మండలి సభ్యుడు శ్రీ దాసిరాజు ఆకస్మిక మృతికి సంతాప తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం సమావేశం వాయిదావేయబడింది.

ఈ సంతాపతీర్మానాన్ని శ్రీ జ్యోతుల ప్రతిపాదిస్తూ, శ్రీ దాసిరాజు వ్యక్తిగత లక్షణాలను కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు కౌన్సిలర్లు తమకు తోచిన సహాయం అందించవలసిందిగా ఆయన కోరారు. ఈ సూచనకు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు.

మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు వారణాసి సూర్యనారాయణ, నండా శంకరరావు, కోమలి వెంకటరావు, ధర్మారావు, రాజు ప్రసంగించారు. శ్రీ దాసిరాజు, శ్రీ పట్టా వెంకటరమణ, శ్రీ క్రొవ్విడి లింగరాజుల మృతికి మూడు సంతాప తీర్మానాలను ఆమోదించిన అనంతరం రెండు నిముషాల సేపు మౌనంపాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సమావేశం తర్వాత అధ్యక్షుని ఛాంబర్‌లో కౌన్సిలర్లు సమావేశమై శ్రీ దాసిరాజు కుటుంబానికి 10 వేల రూపాయలను ఇవ్వాలని నిశ్చయించారు. కుటుంబ సభ్యులలో ఒకరికి తగిన ఉపాధి కల్పించేందుకు కూడా అధ్యక్షుడు అంగీకరించారు.

రిపబ్లిక్ డే

రిపబ్లిక్‌డే సందర్భంగా ఇక్కడి శ్రీ కళా వెంకటరావు భవన్‌లో జిల్లా కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ పి. హెచ్. సోమేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ యు తులసి. రామకుమార్, ఎ. సీతారామయ్య, వై. వి. రాయుడు, బి. సూర్యనారాయణ ఎస్. రాధ, ఎం. గాంధీ, శ్రీమతి జి. కమలాదేవి, వై. సావిత్రిదేవి తదితరులు పాల్గొన్నారు. (క)

ఆధునిక జీవితంలో కంప్యూటర్ల పాత్ర

చీరాల, ఫిబ్రవరి 3 : ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్ విప్లవాన్ని మనదేశం కూడా సమర్థించవలసిన అవసరం ఎంతైన ఉన్నదని, ఆధునిక జీవనంలో కంప్యూటర్ల పాత్ర అను అంశంపై స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జె. వి. ఆర్. శర్మ అన్నారు.

ఈ తరుణంలో మనం లేనిపోని సాకులతో కంప్యూటర్లను నిర్లక్ష్యం చేస్తే ఎంతో ప్రగతిని కోల్పోయినవారమౌతామని, కంప్యూటర్‌ని సక్రమంగా ఉపయోగించడం మానవ మేధస్సు మరింత పదునెక్కుతుంది అని చెబుతూ కంప్యూటర్ల ప్రారంభదశను, వాటికి సంబంధించిన అనేక వివరాలను వివరించారు. క్లబ్ అధ్యక్షులు డా॥ పి.పాల్సన్ అధ్యక్షత వహించారు. (క)

కేరళ స్టేట్ లాటరీస్

No. Pub. 235 / Results / 86 / DSL Dt : 30-1-1986

తేది 30-1-1986న అక్కడి శ్రీ చరక దేవస్థానం కళ్యాణ మండపం, చేట్టి, నార్త్ పారూర్, ఎర్నాకులం జిల్లాలో జరిగిన కేరళ స్టేట్ లాటరీస్ 235వ డ్రా ఫలితాలు.

మొదటి బహుమతి - రూ. **7,00,000 /-** K - 533004

కన్సోలేషన్ బహుమతి - 1.000.

F-533004 G-533004 H-533004 J-533004

రెండవ బహుమతి - రు. 50,000/- K-400408.

	F	G	H	J	K
మూడవ బహుమతి రు10,000/-	351479	171024	385971	421428	584275
4వ బహుమతి రు.1000/-	191030	108242	547629	364980	174384
	153251	487149	341994	528525	239660
	125787	152859	499126	177749	197819
	212469	103796	473034	214414	393790
	370462	510676	497799	482828	519334
5వ బహుమతి రు. 500/-	443899	421318	575012	228615	331949
	510079	277823	571094	353191	367551
	348196	240249	151719	552713	141962
	124110	431571	513937	361212	241740
	196681	506877	300069	452718	190469
	417491	214599	111949	196104	173071
	437464	202215	473358	427911	362159
	384888	389393	484757	177650	485270
	268754	418014	428909	255981	150819
	201630	120641	108994	486144	471159

ఆరవ బహుమతి రు. 100/- వంతున మొదటి బహుమతి చివరగల మూడు సంఖ్యలు 004తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

ఏడవ బహుమతి రు. 50/- వంతున 2 వ బహుమతి చివరగల మూడు సంఖ్యలు 408తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

ఎనిమిదవ బహుమతి రు.10/-వంతున చివరి రెండుసంఖ్యలు 27తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

తొమ్మిదవ బహుమతి రు. 5/- వంతున చివరి రెండుసంఖ్యలు 23 మరియు 60 లతో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

బహుమతి విజేతలు గెలుపొందిన టిక్కెట్ల వెనుకవైపున తమ వంతకం చేసి లేదా వేలిముద్ర వేసి పూర్తి పేరు, అడ్రసు వ్రాయవలెను. గెలుపొందిన టిక్కెట్లను డైరెక్టరేట్ ఆఫ్ స్టేట్‌లాటరీస్, త్రివేంద్రంవారికి దాఖలుపరచవలెను. మొదటిబహుమతి విజేత తన పాస్‌పోర్టుసైజు ఫొటోలు రెండింటిని దాఖలుపర్చవలెను. రు. 1000 రు. 500 రు. 100 రు. 50 రు. 10 రు. 5 గెలుపొందిన ఢిల్లీ పరిసర ప్రాంతముల వారికి బహుమతి మొత్తము లాటరీ ఆఫీసరు (కేరళ), న్యూఢిల్లీ వారు చెల్లించెదరు. రు. 10 రు. 5లు బహుమతి గెలుపొందిన బెంగుళూరు పరిసర ప్రాంతాలవారికి లాటరీ ఆఫీసరు (కేరళ) బెంగుళూరు వారు చెల్లించెదరు. రు. 10 రు. 5 ల బహుమతి గెలుపొందిన టిక్కెట్లను పేర్కొంటి రక్షణ బార్జీలుగా 0-50 పైసలు మినహాయించుకొని బహుమతి మొత్తం చెల్లించడానికి ఏజెంట్లుకుకూడా అనుమతించబడి ఉన్నారు. పలితాలు ప్రకటనలో ఎంతో శ్రద్ధగైనకొనబడినది. అయినప్పటికి విజేతలు కేరళ ప్రభుత్వ గజెట్‌లో తమ నెంబర్లు సరిపోల్చుకొనవలెను.

గరిష్టసంఖ్యలో టిక్కెట్లు అమ్మినందుకు ఏజెంట్ల బహుమతికి అర్హులైన ఏజెంట్లు.

(1) ఎం. మహ్మద్‌ఖాన్ అండ్ బ్రదర్స్, లక్కీ సెంటర్, ఈస్ట్‌ఫోర్టు, త్రివేంద్రం. రూ.2000 (2) పి. విద్యాధరన్, మంజల బేకరి, జెట్టిరోడ్, అలెప్పి- రూ. 1000 (3) వి.ఆర్. మాధవి, 14. దండాగా హెడ్‌పీడి, మద్రాస్-14. రూ. 1000 (4) ఎస్.ఎస్. పబ్లియన్, హవుస్ ఆఫ్ లాటరీస్, జి. పి. రోడ్, పాల్గాట్- రూ. 500 (5) శ్రీ మహాలక్ష్మి హోటల్ నెం. 8, మెజెస్టిక్ థియేటర్ ఎదుట, బెంగుళూరు-9 రూ. 500. (6) జి. ఎల్. అగర్వాల్, న్యూ హోటల్ ప్యాలెస్, త్రిచూర్-1. రూ. 250. (7) పి. ఎం. ఆదప్ప అండ్ కో., స్టేట్ లాటరీ డిస్ట్రిబ్యూటర్స్, హంపన్‌కట్ట, మంగుళూరు- రూ.250. (8) జి.ఎస్. శర్మ, శర్మ లాటరీ సెంటర్, సేలంమాబజారు, కాన్పూర్, యు.పి. - రూ. 200 (9) డి. ఎస్. వెంకటనారాయణశెట్టి, క్లాత్ మర్చంట్, దొడ్డపేట, కోలార్ - రూ.200.

236వ డ్రా తేది : 14-2-1986

మొదటి బహుమతి రూ. 7,00,000

టిక్కెట్లు : L, M, O, P మరియు S సీరీస్‌లు.

టిక్కెట్ వెల రూ. 2/-

Gram : 'KERLOT' Phone : 65230/65193/63448

కె. మాధవన్ పిళ్ళయ్,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్‌లాటరీస్.

వికాస్ భవన్, త్రివేంద్రం-695033

కావలెను

మా సూపర్‌స్టార్, రాయల్‌డస్టీ అమ్మకమునకు ఆంధ్రప్రదేశ్ అంతటా స్టాకిస్టులు కావలెను. 50 పైసల స్టాంపులో దరఖాస్తు చేయండి. Royal Tea, P. B. No. 4629. Bangalore-560046.

అమ్మకము

కాకినాడ పట్టణం నడిబొడ్డున అత్యంత కీలకమైన వ్యాపార కేంద్రంలో మంచి వ్యాపారం జరుగుచున్న రిటైల్ మెడికల్ షాపు స్టాక్‌తో సహా బిల్డింగ్ నేలదుగలదు.

సంప్రదించండి :
ఫోన్:3137or 3059(కాకినాడ)

జమ్మలమడుగు గ్రామ పంచాయితి టెండరు నోటీసు

ఆర్.సి నెం.46/86తేది29-1-1986

జమ్మలమడుగు గ్రామ పంచాయితి రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పథకమునకుగాను పెన్నా నదిలో రెండు ఇన్‌టేక్వెల్స్ బావుల నిర్మాణమునకు అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి.

1) టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది: 12-2-86 వ తేది సాయంత్రము 4 గంటల వరకు.

2) టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది: 11-2-86.

నిబంధనలు: 1) టెండరుకు సంబంధించిన తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

[సం.] జి. వీరారెడ్డి,
కార్యనిర్వహణాధికారి.

వేలం ప్రకటన

M/S [illegible] పాలిటెక్నిక్, పాలిటెక్నిక్ వీధి, కాకినాడ వారిచర్య వున్న సేల్ వ్యాపారాలతో పుదజారించిన (తేది. 24-11-79 నుండి 10-11-82వ్యాగల) కాకినాడ గ్రామపాలస్తులు 1. శ్రీ లోగాలక్ష్మారావు S/o పొట్టయ్య, 2. శ్రీమతి మన్నసీత W/o ఆదినారాయణ, 3. శ్రీమతి పాలెపు సత్యవతి W/o కర్మారావు వగైరాల కాలూరు లాకట్టు వస్తువులు తి. 16-2-86 సం॥ వ. 11-00 గం. లగాయతు సేల్ తిలోకచంద్‌జైన్, మూసెం వారిసందు దోతునెం.37.4.11 కాకినాడ-7 వారి యింటివద్ద వేలం వేయబడును.

భూర్‌మల్ తారాచంద్,
ప్రభుత్వం నియమించిన వేలదారు,
మెయిన్‌బజారు, ఏలూరు-534001.

టెండరు ప్రకటన

విజయవాడ, టాక్స్ బిల్డింగ్ (Tax Building)లోని పైభాగంలో సిమెంట్ జేసెడ్ వాటర్ ప్రూఫింగ్ ట్రీట్‌మెంటు పని నిమిత్తం, పి. అండ్ టి. సివిల్ విభాగము, సి. పి. డబ్ల్యు: డి. ఎం. ఇ. ఎస్, రైల్వేస్ మరియు ప్రత్యేక ఏజన్సీల నుండి దారతరాష్ట్రవతి తరపున సీలు చేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెంట్రల్ సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ వారు ఆహ్వానిస్తున్నారు.

గుర్తింపబడిన కంట్రాక్టర్లుగా తగురుజువులను, ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను మరియు వాటర్ ప్రూఫింగ్ ట్రీట్‌మెంటును తమకుగల అనుభవమును సూచిస్తూ ఆయా ఇన్‌చార్జి ఇంజనీర్లచే ఒసగబడిన సర్టిఫికేట్‌లను దాఖలు పర్చిన వారికి టెండర్లు జారీ చేయబడును.

అంచనా విలువ రు. 60700/- దరావతు రు. 1518/-. టెండరు డాకుమెంటు విలువ రు.26/-. టెండరు అగ్రిమెంటు విక్రయమునకు ఆఖరు తేది 13-2-1986 సా. 3-00 గం. టెండర్లను 18-2-1986 సా. 3-00 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 3-30గంటలకు తెరువబడును. పని పూర్తి చేయవలసిన కాలము 2(రెండు) మాసములు.

దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసు

నెం. 4/86 తేది: 22-1-86

ఈ క్రింది పనులు చేయుటకుగాను ఈ క్రింది వంతకందారులనే తేది 7-3-86 ఉ. 11 గం. వరకు విడిగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. పౌషమాస బ. దశమి : మంగళవారం

1986 వ సం. ఫిబ్రవరి 4 : మంగళవారం బ. దశమి : సా. 4-55. అమావాధ: వ.8-28. వర్జ్యం: వ. 1-42 మొదలు 3-12 వరకు.

1986వ సం. ఫిబ్రవరి 5: బుధవారం. బ. ఏకాదశి : వ. 2-37. జ్యేష్ఠ : ఉ. 6-53. మూల : తె. 5-16 వర్జ్యం: వ. 2-21 మొదలు 3-51 వరకు. వర్జ్యం: రా. 3-44 మొదలు 5-16 వరకు.

శ్రీ క్రోధననామ సం. పౌషమాస బ. దశమి : 4-2-1986 మంగళవారం

పెట్రోలు ఉత్పత్తుల ధరలు పెంపుదల

కేంద్ర ప్రభుత్వం హటాత్తుగా చమురు లేదా పెట్రోలు ఉత్పత్తుల ధరలని పెంచారు. పెంపుదలలు వార్షిక బడ్జెటు సందర్భంలో కాకుండా ముందుగానే జరిగాయి చమురు ఎక్కువగా దిగుమతి అయ్యే సరుకే. భారతదేశంలో లేదా పక్కన ఎక్కడో కొన్నిచోట్ల ఈ ముడిసరుకు దొరుకుతుందేమో కాని మొత్తంమీద ఇది విదేశాలనుంచి రావలసినదే. విదేశాలంటే ఎక్కువగా పశ్చిమ ఆసియాలో ఉండే దేశాలు. ఇవి కాకుండా వేరే కొన్ని ఉన్నాయి కాని వీటికి ఉన్న చమురు నిలవలు తక్కినవాటికి లేవనే అనాలి. ఈ దేశాలు సుమారుగా పన్నెండు, పదమూడు సంవత్సరాలకింద చమురు ధరలని బాగా పెంచివేశాయి. పెంపుదలలు ప్రపంచం అంతటా సంక్షోభం కలిగించాయి. ఇంధనం వాడకానికి సంబంధించిన ఆలోచనలలో పెద్ద మార్పులే రావటం మొదలుపెట్టాయి. కారణాలు ఏవయితేనేమి భూగోళంమీద పెట్రోలు వాడకంయొక్క అభివృద్ధి కూడా క్షీణించటం ప్రారంభించింది. భారతదేశం వర్తమాన దశాలలో ఒకటికనుక ఇక్కడ వాడకం అభివృద్ధి అవసరమే, వాడకంలో పొదుపు అవసరమే. అధికారంలో ఉన్నవారు వాడకంమీద ఆంక్షలని సుంకాలు పెంచి సాధిస్తున్నారన్న మాట. ఇది ప్రపంచంలో ఎక్కడయినా జరిగేదే.

ధరల కొత్త హెచ్చింపులు ఘనంగానే ఉన్నాయని అంగీకరించాలి. మధ్యతరగతివారు వాడే వంటగాస్ సిలిండరు వెల ఒక్కసారిగా రు. 10 అధికం అయింది. డీసెల్, పెట్రోలు వెలలు నయితం బాగా ఎక్కువ అయ్యాయి. జనసామాన్యం ఉపయోగించే కిరొసిన్ ఆయిల్ ధర లీటరుకి 33 పయిసలు అధికం అయింది. ప్రపంచంలోని పరిశ్రమలు అన్నిటిలోనూ రవాణా పరిశ్రమ పెద్దదని నిపుణులు చెబుతూ ఉంటారు. రవాణాకివాడే ఇంధనాల ఖరీదులు పెరిగితే ఏ ధరలు అధికం కావు? వంట గాస్ ధర ఎక్కువ అయితే హోటళ్ళలో ధరలు పెరగకుండా ఉంటాయా? భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థని నిపుణులు "ఎక్కువ ఖరీదు ఆర్థిక వ్యవస్థ" అంటారు. వినిమయ వారులమీద అనవసరంగా భారం మోపటం ఈ రకం వ్యవస్థ యొక్క ప్రధాన లక్షణం అనుకోవాలి! ఇరవయ్యవ శతాబ్దం నుంచి ఇరవయి ఒకటవ శతాబ్దంలోకి ప్రయాణం చెయ్యటం మరింత కర్చుతో కూడిన పనికూడా అనుకోక తప్పటంలేదు.

పోప్ జాన్‌పాల్ పర్యటన

రోమన్ కాథలిక్ క్రైస్తవుల మతాచార్యుడు పోప్ జాన్ పాల్ భారతదేశానికి ఒక మతాధిపతిగానేకాకుండా "వాటికన్ నగరం" రాజ్యానికి అధిపతిగా కూడా వచ్చారు. పూర్వాశ్రమంలో శ్రీ కారోల్‌వోయిటిలా మంచి క్రీడాకారుడుగా పేరు పొందారు. మంచుమీద "స్కయిలు" తగిలించుకుని జారే ఆటలంటే ఆయనకి చాలా ఇష్టంగా ఉండేది. పోప్ పదవి స్వీకరించిన తరువాత కూడా ఆయన ఒలింపిక్ ఆటలని బాగా ప్రోత్సాహం చేశారు. 1982లో పోప్ జాన్‌పాల్‌కి అంతర్జాతీయ ఒలింపిక్ సంఘంవారి బంగారు పతకం లభించింది. ఏడు సంవత్సరాలకింద శ్రీమతి ఇందిరా గాంధీ ఇచ్చిన ఆహ్వానం ఈ నాటికి ఫలించి పోప్ జాన్‌పాల్ భారతదేశాన్ని పర్యటిస్తున్నారు.

కొందరు హైందవ మతాభిమానులు పోప్ జాన్‌పాల్ భారతదేశ పర్యటనపట్ల తమ నిరసన తెలుపుతున్నారు. మతం మార్చిడులు తప్ప అని వీరి వాదం. కులవ్యవస్థవలనా, ఇతర వస్థల సహాయం లభించకపోవటంవలనా ఎన్నో రకాల బాధితులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే మార్చిడులు వద్దు, అనే వారు మారేవారి అభిమానాలని చూరగొనటానికి ప్రయత్నించవచ్చు. పోప్ జాన్‌పాల్‌కి అన్నిరకాల మతాలవారి స్వాగతమూ లభిస్తోంది, కలకత్తాలోని కాళీ గుడి ప్రధాన అర్చకుడు శ్రీ ముఖోపాధ్యాయ స్వయంగా పోప్‌కి పూలమాల వేసి సత్కరించపోతున్నారుట _ పోప్ జాన్‌పాల్ ఆలయానికి పక్కనే మదర్ తెరెసా నడిపే "నిర్మల హృదయ భవనం" చూడటానికి వెళ్ళినప్పుడు మదర్ తెరెసా చేసే సేవ పోప్ జాన్‌పాల్ పర్యటనపట్ల నిరసన తెలిపేవారిని ఆలోచింపచేసేట్లుగా ఉండగలదని ఆశించాలి. గాంధీగారు అన్నట్లు క్రైస్తవ మతం ఆసియా నుంచి రోమ్ సామ్రాజ్యంద్వారా యూరోపు అంతా వ్యాపించిన మతం. (ఏసుక్రీస్తు, అరమెయిన్ మాట్లాడే సిరియా దేశస్థుడని చరిత్రకారులు చెబుతారు.) యూరోపు అంతా బాగా వ్యాపించినప్పటికీ రోమ్‌లో చర్చికి వ్యతిరేకంగా యూరోపులో జాతీయోద్యమాలు బాగా వచ్చాయి కాథలిక్కులకీ, ప్రొటెస్టెంటులకీ మధ్య చెలరేగిన వైషమ్యాలు బాగా చల్లారిపోయి జాన్‌పాల్ వంటి పోప్‌లు యూరోపు దేశాలలో గౌరవించబడటం ఒక విశేషం. ఏసుక్రీస్తు శిష్యులలో ఒకరయిన థామస్ భారతదేశానికి వచ్చి ఇక్కడ ఎందరినో మార్చినట్లు చెప్పబడుతూ ఉంటుంది. నేడు హైందవ మతంగా పరిగణించబడే దానికి క్రైస్తవ మతం రాకముందు యూరోపులు కొనసాగుతూ ఉండిన మతాలకి పోలికలు ఉన్నాయని చరిత్రకారులు అంటారు. మతం మార్చిడి ఈ రోజులలో అంత జోరుగా జరగటంలేదు కాబట్టి వ్యత్యాసాలు వీరకమయిన వైషమ్యాలకి దారితీయక పోగా పోప్ జాన్‌పాల్ పర్యటన సుహృద్భావాలని పెంచుతుందనటంలో సందేహంలేదు.

రాయలసీమకోసం నీటి పథకాలు-2

[గత సంచిక తరువాయి]

మూగాజి, అదనపు డి పైర్లకు ప్రస్తుతం నీటిసౌలభ్యం కల్పించే పనులద్వారా కర్నూలు జిల్లాలో వివిధ ప్రాజెక్టులక్రింద 3.97,100 ఎకరాల కడపజిల్లాలో 2,53,400 ఎకరాల, అనంతపురంలో 1.73.496 ఎకరాల విస్తీర్ణం సాగవుతూనే వుంది.

తెలుగుగంగ ప్రాజెక్టు వివిధ పనులకు నేటివరకు రూ. 8514 లక్షలు ఖర్చుకాగా సోమశిల రెండవ దశ పనులకై రూ. 703 లక్షలు ఖర్చుచేయబడింది. కృష్ణమ్మ దూరే ప్రాంతాల వివిధపనులపై నెల్లూరులో రూ 3652 లక్షలు, చిత్తూరులో 633 లక్షలు, కడపలో 1867 లక్షలు, కర్నూలులో 2508 లక్షల రూపాయలు ఖర్చుచేయడం కూడా జరిగింది.

రాయలసీమలోని 233 మండలాలలో 150 మండలాలు మాడిపోతున్నాయి. కరువుతో కమిలిపోతున్నాయి రైతన్నలను ఆదుకొనేందుకు, ఆర్థికపూరిత కల్గించేందుకు ప్రభుత్వపు ఐకాయిల పనుళ్ళను వాయిదా వేసింది. వ్యవసాయ కూలీలకు భృతి కల్పించేందుకు, పనులు కల్పించేందుకు, మంచినీరు సరఫరా చేసేందుకు రూ. 5.50 కోట్లు ప్రభుత్వం మంజూరుచేసింది. పశువులకు మేత సమకూర్చింది. రాష్ట్రానికి సంబంధించిన పశుమేత సమస్యా పరిష్కారానికి రూ. 385 లక్షలతో ఒక అత్యవసర ప్రణాళికకు ప్రాణప్రతిష్ట జరిగింది పదివేలరూపాయల వరకు సహకార సంస్థలకు వాణిజ్య బ్యాంకులకు ఐకాయిలున్న రైతాంగానికి పెద్ద వరంగా వడ్డీలను మాఫీ చేసింది ప్రభుత్వం. దుర్భిక్ష నివారణకు, కేంద్రాన్ని అర్థించింది రూ. 608 కోట్లుకాగా రు. 32 29 కోట్లు మంజూరుచేసింది వర్షాభావం వల్ల పశువుగా దుర్భిక్షం తిష్టవేసినందువల్ల, వాగులు, వంకలు ఎండిపోయినందువల్ల, భూములు బీటలు వారి విరుపయోగమైనందు వల్ల మూగాజి వందలు కర్నూలుజిల్లాలో 2198, కడపలో 12,221, చిత్తూరులో 16,485 హెక్టార్లమేరకు దెబ్బతిన్నాయి. కనీసం మెట్టపైరుల చాటున బ్రతుకుదామంటే, విపరీతమైన నష్టం కలిగింది. కర్నూలు జిల్లాలో ఒక లక్ష 59వేల హెక్టార్లు అనంతపురంలో అందాజు 6 లక్షలు. కడపలో లక్ష 20 వేల హెక్టార్లు చిత్తూరులో 84 వేల హెక్టార్లు నాశనమైపోయాయి. వేలసంఖ్యలో ఎకరాలు సాగుకు నోచుకోలేదు ఈ దామాషా మేరకు దాదాపు అన్ని జిల్లాలలో యాభయిశాతం పొలం సాగులేక విడువయోగమైంది. తరచు సంభవించే ఈ దుర్భిక్షంవల్ల సన్నకారు, చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, కర్నూలు జిల్లాలో లక్ష 36వేలు, అనంతపురం జిల్లాలో 3 లక్షలు, కడపలో ఒక లక్షన్నర లక్ష, చిత్తూరులో 2 లక్షల 85 వేలమంది ఉపాధిలేక ఆకాశం వంక చూచిచూచి విసిగి వీధినపడ్డారు

ఈ పరిస్థితిని గమనించి, అధిగమించేందుకు, రైతులను, రైతు కూలీలను, దీనజనులను ఆదుకొనేందుకు రాష్ట్రప్రభుత్వం చెరువుల మరమ్మత్తుకు, దావుల త్రవ్వకానికి, సామూహిక అడవుల అభివృద్ధికి, భూసార రక్షణకు, గ్రామీణ మంచినీటి సరవరాకు, వంగడాల మార్పిడికి, ఎరువులకు, పశువుల మేతకు, పనులు కల్పించి ఎంతో దొక్కలకు అన్నం అందించేందుకు, ఆదుకొనేందుకు 84-85కు ప్రత్యేకంగా కర్నూలు జిల్లాకు రు. 261 కోట్లు చిత్తూరుకు 314 కోట్లు, అనంతపురానికి 400 కోట్లు. కడపకు 279 కోట్లు మంజూరుచేసి, ఆయా కలెక్టర్లకు పంపిందిత అధికార్లకు, పనులు చేపట్టమని, గ్రామగ్రామాన మంచినీరు అందేలా చూడమని పశువులకు మేత, నీరు, బక్కచిక్కిన రైతన్నల బ్రతుకులు తీర్చిదిద్దమని ఆదేశాలు జారీచేసింది.

85-86 పరిస్థితి అంటే-ఒప్పందప్రాజెక్టులు తీర్చిదిద్ది దావులు త్రవ్వి, పొలాలు చదునుచేసి, చెరువులు మరమ్మత్తు చేసి, వ్యవసాయానికి సిద్ధమైతే, పనులు మళ్ళీ పోవం చేశాయి.

అందుకే రాష్ట్ర ప్రభుత్వం సింహావలోకనం చేసి, సమీక్షించి, రాయలసీమ మండలాల వారీగా, జిల్లాల వారీగా కరువు అదుపు చేరీజు చేసి నాలుగుజిల్లాలకు, కేటాయింపులు చేసింది. ఆయా జిల్లా అధికార్లు గ్రామాలు తిరిగి, ఎక్కడ ఏమవుపరమో అవి కల్పించమని, దాదితులను దాగుచేయమని కర్నూలుజిల్లాకు రు. 235 లక్షలు, అనంతపురానికి రూ. 420 లక్షలు, కడపకు రు. 530 లక్షలు, చిత్తూరుకు రు, 339 లక్షలు వంచిపెట్టింది. పనులు కల్పించింది.

మళ్ళీపారి రాయలసీమ పెమరంతె వేయాలంటే ప్రాజెక్టులు, నారు, నీరు వరిమళాలను వెడల్లాలి- "తెలుగు గంగ"కు కాని అవ్వాలి- కేంద్రం కనికరించాలి- పూనుకున్న ప్రాజెక్టు పనులు పూర్తికావాలి- పొంచివున్న దుర్భిక్షం పారిపోవాలి-

(అయిపోయింది)

-డి. ఎస్. కృష్ణమూర్తి

విమర్శపై విమర్శ

అయ్యా, ఇటీవల ఆంధ్రపత్రిక లేఖల శీర్షికలో వెలువడిన నా లేఖలపై 26-1-86 నాటి పత్రిక లేఖలశీర్షికలో డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు వ్రాసిన విమర్శను పురస్కరించుకుని దీనిని వ్రాస్తున్నాను.

పుడుషాయితం తగదని సుశ్రుత శ్లోకాన్ని ప్రమాణంగా చూపిస్తూ నేను వ్రాసిన దానికి వాక్యాయనుడు పుడుషాయితాన్ని వివరించాడుగాన అది అనారోగ్యకరంకాదని వ్రాశారు.

వాక్యాయనుడు రతిలో వైవిధ్యాన్ని తెలుపడానికిగాను పుడుషాయితాన్ని తెలిపాడు. ఎప్పుడో ఓసారి పరదాకు దీనిని పాటించవచ్చేగాని అది దినచర్య కాకూడదు. వాక్యాయనుడూ వైద్య శాస్త్ర నిపుణుడేగాన అతడు సుశ్రుతుడితో విభేదిందడు. ఈ విషయంలో అనుమానమెందుకు?

హస్తప్రయోగం అనుకున్నప్పుడంతా ఆరంభిస్తే మిక్కిలి శుక్రక్షయ మవుతుందిగాన ఆరోగ్యానికి మంచిదికాదని నేను వ్రాస్తే "హస్తప్రయోగం వల్ల ఎటువంటి కీడూ జరగదని వైద్య నిపుణులు చెబుతూయుంటే ఏ సుశ్రుతుడో చరకుడో ఏదో శ్లోకం చెప్పాడని హస్తప్రయోగం హాని కారియని భావించి అ భావాన్ని ప్రజల మధ్యకు పంపడం మంచిదికాదు. ఇది దురదృష్టకరం" అని వ్రాశారు.

హస్తప్రయోగం మంచి తిండి పుష్టి, కండపుష్టిగలవారికి కాదావిత్కంగా చేసినప్పుడు ఆశించిన్కరం కావచ్చు. కానీ మన పేదదేశంలో సగటు మనిషికి అది నిత్యకృత్యమైనప్పుడు మిక్కిలి శుక్రక్షయ మేర్పడుట వలన అదినాశ కారణమే. హస్త ప్రయోగ బాధితుల నుండి వచ్చిన ఉత్తరాలే ఇందుకు ఋజువు. (వారికి పత్రికాముఖంగానే చికిత్సకూడా తెలువడినదని)

విదేశీయ వైద్య నిపుణులు సయితం ఆధునిక వైద్యంలో ఓడిపోయి, ప్రకృతి సిద్ధమైందని, ఆయుర్వేదాన్ని ఆశ్రయించ మని చెబుతారని దీనిని పాటించవచ్చేగాని అది దినచర్య కాకూడదు. వాక్యాయనుడూ వైద్య శాస్త్ర నిపుణుడేగాన అతడు సుశ్రుతుడితో విభేదిందడు. ఈ విషయంలో అనుమానమెందుకు?

హస్తప్రయోగం అనుకున్నప్పుడంతా ఆరంభిస్తే మిక్కిలి శుక్రక్షయ మవుతుందిగాన ఆరోగ్యానికి మంచిదికాదని నేను వ్రాస్తే "హస్తప్రయోగం వల్ల ఎటువంటి కీడూ జరగదని వైద్య నిపుణులు చెబుతూయుంటే ఏ సుశ్రుతుడో చరకుడో ఏదో శ్లోకం చెప్పాడని హస్తప్రయోగం హాని కారియని భావించి ఆ